RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 330 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, మార్చి , 6 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




# మర్యాద కూడా తెలియని వ్యక్తి కాంట్రాక్టర్..?

## ప్రభుత్వ అధికారుల సమాచారం అడిగితే హేన్నంగా బూతులా..?

- లక్షల రూపాయల ప్రజాధనాన్ని మింగేస్తం ఏం చేసుకుంటారంటూ తిరుగుబాట ? - బీటీ రోడ్డు పోయమంటే సంస్కారహీనంగా మాట్లాడతావా!
- ఐటిడి ఈ నిధులను సక్రమంగా వినియోగించమంటే అసభ్య ప్రవర్తన..? - అయ్యా ప్రభుత్వ అధికారులు ఇటువంటి వారికి మీరు ప్రభుత్వ పథకాలను అంటగడతారా!?
- కలెక్టర్‌ను సైతం గౌరవించని బీటీ రోడ్డు కాంట్రాక్టర్..! - మంత్రి అనుచరులు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వైనం!
- సంస్కార హీనులకు కాంట్రాక్టర్ పనులు ఎవరు ఇచ్చారంటూ మండిపాటు! - అన్నపురెడ్డిపల్లి మండలం సీతాయ్య గూడెం గ్రామంలో కాంట్రాక్ట్ హల్ చల్..?!

# నాతీరు నచ్చకపోతే ఫిర్యాదు చేయండి

## పని చేస్తుంది ఎవరు..? యాక్టింగ్ చేస్తుంది ఎవరనేది తెలుసు..!

### అనుబంధ సంఘాలతో ముగిసిన టీకాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ భేటీ

హైదరాబాద్, మార్చి ,05, తెలంగాణ పత్రిక : తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇలాగే స్ట్రిక్ట్ గా ఉంటానని, నాతీరు నచ్చకపోతే అధిష్టానానికి ఫిర్యాదు చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ అనుబంధ సంఘాలతో మీనాక్షీ నటరాజన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా సంఘాల పనితీరుపై నేతలు నివేదికలు మీనాక్షికి సమర్పించారు. బేటీ అనంతరం ఆమె మాట్లాడుతూ.. మీరు నివేదికలు ఎలా ఇచ్చినా, అసలు ఇవ్వకపోయినా తనకు పనితీరు తెలుస్తుందని తెలిపారు. ఎవరు పని చేస్తున్నారో, ఎవరు యాక్టింగ్ చేస్తున్నారో కూడా తనకు సమాచారం అందుతుందని అన్నారు. పార్టీ అభివృద్ధికి పని చేయాలని, పార్టీ అంతర్గత వ్యవహారాలను బయట చర్చించకూడదని హితవు పలికారు.ఎవరైనా హద్దుమీరి అలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మీనాక్షీ హెచ్చరించా రు. ఒకవేళ నా పనితీరు నచ్చకపోయినా రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి ఫిర్యాదు చేయవచ్చని, దానిపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని వెల్లడించారు. ఏ చర్చ అయినా అతర్గతంగా ఉండాలని, బయట మాట్లాడి ఇతరులకు అవకాశం ఇవ్వకూడదని మీనాక్షీ నటరాజన్ నేతలకు సూచించారు. కాగా మీనాక్షీ ఏఐసీసీ ఇన్చార్జిగా నియమితులైనప్పటి నుంచి పార్టీ నేతలతో పలు సమీక్షలు నిర్వహిస్తున్నారు. నేతలు నిజాయితీగా పార్టీ కోసం పని చేయాలని, లేదంటే ఊరుకునేది లేదని తెలియ జేస్తున్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి తగిన పదవులు లభిస్తాయని అన్నారు.



# సావర్కర్‌పై ఆరోపణల కేసు..

## రాహుల్ గాంధీకి రూ.200 కోట్లు జరిమానా విధించిన లక్నో కోర్టు



- నోటీసులు జారీ చేసినా కోర్టుకు హాజరు కాకపోవడంతో రాహుల్‌కు జరిమానా
- వచ్చే ఏప్రిల్ 14వ తేదీన కచ్చితంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సావర్కర్‌పై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు..

**న్యూఢిల్లీ,మార్చి 05:** సావర్కర్‌పై ఆరోపణల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లక్నో కోర్టు రూ.200 కోట్లు జరిమానా విధించింది. నోటీసులు జారీ చేసినా కోర్టుకు హాజరు కాకపోవడంతో రాహుల్‌కు జరిమానా విధించింది. వచ్చే ఏప్రిల్ 14వ తేదీన కచ్చితంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సావర్కర్‌పై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వారికి సావర్కర్ లేఖ రాశారని, తన చర్యలకు క్షమాపణ చెప్పారని, మహాత్మా గాంధీ, ఇతర స్వాంతంత్ర్య యోధుల పోరాటాన్ని నీరుగార్చా రని రాహుల్ గాంధీ అన్నారు. దీంతో చరిత్రను రాహుల్ గాంధీ) వక్రీకరించారని, సావర్కర్ వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుని అగౌరవపరిచారని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే ప్రముఖ న్యాయవాది నృపేంద్ర పాండే కోర్టులో కేసు వేశారు. విచారణ అన ంతరం లక్నో కోర్టు రాహుల్‌కు సమన్లు పంపింది. 2025 జనవరి10న కోర్టు ముందు హాజరు కావాలని లక్నో అడిష నల్‌చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆదేశించారు. అయితే రాహుల్ హాజరు కాలేదు. దీంతో సీరియస్ అయిన కోర్టు.. రాహుల్ గాంధీకి రూ.200 జరిమానా విధిస్తూబు ధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టుకు హాజరు కావాలని మరోసారి నోటీసులు సైతం జారీ చేసింది.



### మరోసారి తెరపైకి వచ్చిన

## బోఫోర్స్ కుంభకోణం..!

**న్యూఢిల్లీ,మార్చి 05:** బోఫోర్స్ కుంభకోణం మరోసారి తెరపైకి వచ్చింది. 1980–90ల్లో దేశ రాజకీయాలో దుమారం సృష్టించిన ఈ స్కాంపై సీబీఐమరోసారి సమగ్ర దర్యాప్తునకు రెడీ అయ్యింది. అందులో భాగంగానే యూఎస్ ప్రైవేటు ఇన్వెస్టిగేటర్ నుంచి కీలక సమాచారం సేకరించేందుకు సీబీఐ అమెరికా సాయం కోరింది. ఫెయిర్‌ఫాక్స్ గ్రూప్ అధినేత, ప్రైవేటు ఇన్వెస్టిగేటర్ మైఖేల్ హెర్ష్మన్ 2017లో భారత్‌లో పర్యటించారు. అప్పుడే భోఫోర్స్ కుంభకోణం గురించి ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడా రు. ఆ కేసును పక్కదారి పట్టించేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిం చిందని ఆరోపించారు. అందుకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని పంచుకునేందుకు రెడీగా ఉన్నానని వ్యాఖ్యానించారు. అయితే,ఈ కేసులోనే మైఖేల్ నుంచి సాక్ష్యాలు తీసుకునేందుకు అనుమతి నివ్వాలం టూ అమెరికాకు సీబీఐ న్యాయపరంగా అభ్యర్థన పంపింది. అయితే, అప్పట్లో మైఖేల్ చేసిన ఆరోపణలను సీబీఐ సుమోటోగా స్వీకరించి దర్యాప్తు చేపట్టింది. అతడి నుంచి సమాచారం తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ అమెరికా అధికారులను చాలాసార్లు కోరింది. అయితే, అటువైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో లెటర్ రొటేటరీ పంపేందుకు సీబీఐ భారత హెూంశాఖను సంప్రదించింది.

# కేంద్రంపై దక్షిణాది కన్నెర్ర.. 56 పార్టీల కీలక భేటీ

**న్యూఢిల్లీ,మార్చి 05:** డీలిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వర్సెస్ సౌత్ స్టేట్స్ మధ్య మరోసారి రచ్చ మొదలైంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపడితే తాము తీవ్రంగా నష్టపోతామని సౌత్ స్టేట్స్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే డీలిమిటేషన్ వల్ల ఎవరికీ ఏ ఇబ్బంది ఉ ండదని బీజేపీ వాదిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఇవాళ తమిళనాడులో నిర్వహించిన ఆల్ పార్టీ మీంటింగ్ ఆసక్తిగా మారింది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని అందువల్ల ఈ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్‌లో లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది. డీలిమిటేషన్‌పై తమిళనాడు సచివాలయంలో డీఎంకే నేతృత్వంలో ఈ సమావేశం నిర్వహించారు.

# రేవంత్ కావాలనే నన్ను సస్పెండ్ చేయించారు : తీన్మార్ మల్లన్న



హైదరాబాద్,మార్చి,05,తెలంగాణ పత్రిక: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడున్నారనే కారణంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ కొద్ది రోజుల క్రితం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై మల్లన్న బుధవారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. 'కులగణన సర్వే పత్రాలను తగలబెడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా?' అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ తల ఎత్తుకునేలా సర్వే జరగాలని ముఖ్యమంత్రికి సూచించిన విషయాన్ని ఆయన వెల్లడించారు. అందుకే రేవంత్ రెడ్డి తనను సస్పెండ్ చేయాలని చాలాకాలంగా అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు గట్టి మద్ధతు లభించిందని.. భవిష్యత్తులో మరింత బలంగా పోరాడుతామని అన్నారు. తనను సస్పెండ్ చేస్తే బిసిలు ప్రశ్నించరనే భ్రమ నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు. అంతేకాక.. సమగ్ర కుటుంబ సర్వేను కెసిఆర్ పకడ్బందీగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కులగణన సర్వేలో అగ్రవర్ణాలను ఎక్కువగా.. బిసిలను తక్కువ చూపించారని ఆరోపించారు. కులగణన సర్వే చేస్తానని హామీ ఇచ్చారు కాబట్టే తాను కాంగ్రెస్ చేరానని తెలిపారు.

### ఆదిలాబాద్ ఇన్‌చార్జి నుంచి

# తప్పుకుంటా : సీతక్క



హైదరాబాద్, మార్చి ,05, తెలంగాణ పత్రిక : హైదరాబాద్‌లోనిగాంధీ భవన్ వేదికగా జరిగిన ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలుచేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నియోజకవర్గ ఇన్‌చా ర్జిల పనితీరు బాగోలేదని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే ఆదిలా బాద్ బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను.. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి.. పరిస్థితి వివరించి బాధ్యతల నుంచి తప్పుకుంటా అని మంత్రి సీతక్క సంచలన ప్రక టన చేశారు. ప్రకటించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో పార్టీ, ప్రభుత్వం మధ్య సమన్వయానికి కమిటీ వేద్దామని మీనాక్షి నటరాజన్ ప్రపోజల్ పెట్టారు. మరోవైపు అంతకుముందు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సీతక్క సీరియస్ అయ్యారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమతో మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచారు.

# తెలంగాణకు "కాళేశ్వరం" వరప్రదాయిని

- కాళేశ్వరం కుంగితే.. ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలంటూ సవాల్
- రంగనాయకసాగర్ కు నీటిని విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



## శంకర్ నాయక్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలి.. బిఆర్ఎస్ యూత్ మధుకర్ రెడ్డి,రవి



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 5: గిరిజన ముద్దుబిడ్డ,మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు సిరికొండ మధుకర్ రెడ్డి,గుగులోతు రవి నాయక్ బిఆర్ఎస్ అగ్రనేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లను డిమాండ్ చేశారు.వారు ఇక్కడ బుధవారం మీడియాతో వేరువేరుగా మాట్లాడుతూ.. కెసిఆర్ మెచ్చిన నేతగా శంకర్ నాయక్ రెండుమార్లు శాసనసభ్యులుగా ఎన్నికై మానుకోట జిల్లా సాధించి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆసుపత్రి అభివృద్ధితోపాటు మెడికల్ కాలేజ్ తీసుకువచ్చిన ఘనత శంకర్ నాయక్ దేనని మరింత అభివృద్ధి,బిఆర్ఎస్ బలోపేతం కోసం ఆయనకు ఎమ్మెల్సీ ఇవ్వాలని కోరారు.

## ఘనంగా భారతీయ కిసాన్ సంగ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



మల్లాపూర్: మార్చ్ 05, (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంగ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది దీనిలో భాగంగా రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎలక్ట్రిషన్ గా రైతులకు సేవలందిస్తున్నందుకు సోమేశ్‌ను చిరు సత్కరించడం జరిగింది అదేవిధంగా 70 సంవత్సరాల వయసులో యువతకు ఆదర్శంగా వ్యవసాయ పనులు చేస్తున్న వెలుమల గంగారెడ్డిని సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసారం భమారెడ్డి మండల అధ్యక్షులు కళ్లెం మైపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పోచంపల్లి చిన్న రమేష్ రెడ్డి మండల రెవెన్యూ ప్రముఖ చిట్యాల లక్ష్మణ్ మామిడి రాజారెడ్డి గాండ్ల గంగా రాజం నల్ల మల్లయ్య వంజరి భూమయ్య వెలమల గంగారెడ్డి సంగతుల సోమేశ్ తదితర రైతులు పాల్గొన్నారు జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు.

## చిట్టాపూర్ సొసైటీ పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



మల్లాపూర్ మార్చి 6 2025 (తెలంగాణ పత్రిక)చిట్టాపూర్ సొసైటీ పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మల్లాపూర్ మండలం చిట్టాపూర్ సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి అన్నారు. చిట్టపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్టపూర్ సొసైటీలో అవినీతి జరిగిందంటూ కొందరు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాలకవర్గ హయాంలో ఎలాంటి అవినీతి జరగలేదని తెలిపారు. గత పాలకవర్గ హయాంలో రూ.కోటి 11 లక్షల 70 వేల అవినీతి ఆరోపణలు వచ్చాయని, అప్పుడున్న అధికారులు విచారణ జరిపి వారి పై సర్ ఛార్జ్ ఆర్డర్ కూడా జారీ చేశారని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాలకవర్గంలో ఎలాంటి అవినీతి జరగలేదని అన్నారు. అనవసరంగా రైతులను తప్పుదోవ పట్టించడానికి కొందరు వ్యక్తులు కావాలని బురద జల్లుతున్నారని అన్నారు. 2020 నుండి ఇప్పటి వరకు అధికారులు ఏ విచారణ జరిపినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఒక వ్యవస్థ పై అనవసర ఆరోపణలు చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు పల్లం శంకర్, సుంకేట అంజి రెడ్డి, ఎలాల నారాయణరెడ్డి, గడ్డం మారుతి, బొందుగుల రాజరెడ్డి, సంపతి పెద్ద అంజన్న, గమిని రాధ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి, మార్చి 5(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.



## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న
# నాగపెల్లి లక్ష్మి నరసింహస్వామి







వెల్గటూర్ మార్చి 05(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం కిషనరావు పేట గ్రామ శివారులో ఉన్నటువంటి శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహస్వామి కల్యాణ మహోత్సవం, జాతరకు పూర్తి స్థాయిలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు అన్ని ఏర్పాట్లు విద్యుత్, త్రాగు నీరు, రోడ్లు,లైటింగ్,ప్రతి ఒక్కటి దగ్గర ఉండి అన్ని ఏర్పాట్లను చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ నైనాలా అజయ్ అదేవిదంగా కల్యాణ బ్రహ్మోత్సవములు మరియు జాతర తేది 10.03.2025 నుండి 14.03.2025 వరకు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నైనాల అజయ్, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి..
# "ఆది"కి మంత్రి పదవి ఇవ్వాలి
### మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవవ్వ: జిల్లా లో విస్తృత స్థాయి సమావేశం

రాజన్నసిరిసిల్ల బ్యూరో.మార్చ్ 5. (తెలంగాణా పత్రిక). మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్లో నిధులు మంజూరు చేయాలని వేములవాడ శాసనసభ్యుల మున్నూరు కాపుప సంఘం నేత ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం వికృత సాయి సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. మంగళవారం మానేరు తీరంలో ని జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగరాన సర్వేను స్వాగతించారు. అవగాహతవకలు ఆరోపణల నేపథ్యంలో రెండోసారి సర్వే చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందిస్తూ తొలిసారిగా తీర్మానం చేశారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 119 నియోజకవర్గాలలో ఒక్క వేములవాడ నియోజక వర్గం నుంచి మున్నూరు కాపు శాసనసభ్యులు ఉన్నారని తక్షణం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేసినట్లు నాయకులు తెలిపారు. అన్ని బిసి కులాల




సమన్వయంతో రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు సంఘ నాయకులు సమావేశంలో ప్రస్తావించారు. సమావేశానికి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కల్లూరి చందన, గడ్డం దేవయ్య, చిలుక రమేష్,కల్లూరి రాజు, అగ్గి రాములు, ఎల్లారెడ్డిపేట నాయకులు బండారి బాల్రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల నుండి అధ్యక్ష కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు.

## గెలుస్తారు అనుకుంటే వెనుకబడిపోయారు ...!

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 5బీ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. అంజిరెడ్డి తొలి స్థానంలో, నరేందర్ రెడ్డి రెండో స్థానంలో, ప్రసన్న హరికృష్ణ మూడో స్థానంలో నిలిచారు. అభ్యర్థి కి రావలిసిన కోటా ఓట్లు ఎవరికీ రాకపోవడంతో.. ఎలిమినేషన్ ప్రాసెస్‌లో అభ్యర్థి ఎన్నికను ఖరారు చేయనున్నారు అధికారులు. అంటే.. మూడో స్థానంలో ఉన్న అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తారు. ఎలిమినేషన్ పద్ధతి ప్రకారం రెండో ప్రాధాన్య ఓట్లను క్యారీ ఫార్వర్డ్ చేస్తూ లెక్కించనున్నారు. ఈ విధంగా అభ్యర్థి విజయాన్ని అధికారులు ప్రకటిస్తారు.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ముగ్గురు అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారు. తొలుత ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గానీ, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గానీ గెలుస్తారని అంతా భావించారు. కానీ అనూహ్యంగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి లీడ్‌లోకి వచ్చేశారు. మొదటి ప్రాధాన్య ఓట్లు అధికశాతం అంజిరెడ్డికి పడటంతో.. ఆయన టాప్‌లోకి దూసుకొచ్చారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అంజిరెడ్డికి ఎక్కువ ఓట్లు పడినట్లు తెలుస్తోంది. ఫలితంగా గెలుస్తారనుకున్న వ్యక్తులు వెనుకబడిపోయారు.. ఊహించని వ్యక్తి ముందుకు దూసుకొచ్చారు. ఏది ఏమైనా.. తొలి ప్రాధాన్య ఓట్లతో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు చేశారు.మొదటి ప్రాధాన్య ఓట్లలో కోటా ఓట్లు ఎవరికీ రాకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎలిమినేషన్ పద్ధతి ప్రకారం రెండో ప్రాధాన్య ఓట్లను క్యారీ ఫార్వర్డ్ చేస్తూ లెక్కించనున్నారు. ఇవాళ రాత్రి వరకు కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.

# న్యాయ కళాశాల సదస్సును జయప్రదం చేయండి

### -ఆదివాసి గ్రామాలు పర్యటిస్తున్న-గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు పూనెం ప్రతాప్.. -యువత అధిక సంఖ్యలో రావాలని పిలుపు...



వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 5:భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేసే దిశగా న్యాయ నిపుణుల సదస్సును విజయవంతం చేయాలని వాజేడు మండల వ్యాప్తంగా విస్తృత పర్యటన చేసిన ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పూనెం ప్రతాప్.అనంతరం ఆయన గుమ్మడి దొడ్డి,కొంగల,కోయ వీరపురం,పెనుకోలు కాలనీ,చెరుకూరు,తదితర ఆదివాసీ గ్రామాల యువతతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా కర్యనిహక అధ్యక్షుడు పూనెం ప్రతాప్ మాట్లాడుతూ.భద్రాచలం కేంద్రంగా ఆదిమ తెగల కోసం న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,మార్చి 9న వెంకటాపురం మండల కేంద్రం కాపెడ్ గ్రౌండ్ లో ఆదివాసి న్యాయ నిపుణులు,ఆదివాసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సదస్సును జయప్రదం చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు విద్యారంగంలో కూడా ముందుకు రాణించాలని,ఐదవ షెడ్యూల్ ప్రాంత చట్టాలు,జీవోలు ప్రతి ఆదివాసీ యువత తెలుసుకోవాలని మన చట్టాల కోసం ప్రభుత్వాలతో పోరాడి మన రిజర్వేషన్లు పొందే దిశగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ బిడ్డలను విద్యకు దూరం చేస్తూ,మన చట్టాలను జీవోలను మనకు తెలియనివ్వకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని,ఆదివాసులు విద్యారంగంలో ముందుకు రానివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వాపోయారు.ఎక్కడ మన చట్టాలు జీవోలు తెలుసుకుంటే ఆదివాసీ సమాజం ప్రభుత్వాలపై తిరగబడే అవకాశం ఉందని ఈ పాలకులు నయవంచన చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, ఆదిమ జాతుల సంక్షేమాన్ని అభివృద్ధిని కాంక్షించిన,ఆలోచించి భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బోడేబోయిన సురేష్, కొంగల యువత మొడెం వెంకటేష్ చంటి,యాలం వినోద్,శ్యామల బన్నీ,సాగర్,రాజు,తాటి భుజంగరావు,రాజారాం,రాకేష్,గుమ్మడి దొడ్డి యువత పద్దం సుధాకర్,రాజాబాబు,కృష్ణయ్య, కోయవీరాపురం, చెరుకూరు, పెనుగోలు కాలనీ యువత పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 5.యాదాద్రి భువనగిరిజిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో నిన్న ఉదయం 9 గంటలకి యాక్సిడెంట్లు లో పరమపదించిన బోగారం వెంకటయ్య గారు పార్థివ దేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్న వారి కుటుంబానికి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు %జ చీ% రెడ్డి ఈ కార్యక్రమంలో భోగారం దాసు సుధాకర్ మాజీ సర్పంచ్ జీనుకల దానయ్య జక్కుల రోశయ్య బుర్ర మల్లేశం ఎండి దస్తగిరి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి పలువురు గ్రామస్తులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

## ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 05భువనగిరి మండలం హన్మాపురం గ్రామానికి చెందిన కొన్నె కమలమ్మ అకాల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చైర్మన్, సామాజికవేత్త, బీఆర్ యస్ పార్టీ జిల్లా నాయకులు డా? ర్యాకల శ్రీనివాస్ తనవంతు సహాయంగా రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని బీఆర్ యస్ నాయకులు నాగపూరి కృష్ణ మృతిచెందిన కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ పార్టీ నాయకులు, మృతుల రాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన





గుండాల, తెలంగాణ పత్రిక:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ ఎస్ టి) ఎన్జీవో ఆధ్వర్యంలో బ్యాంకులపై సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఎస్ టి కౌన్సిలర్ పురుగుల మల్లేష్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న ప్రతి ఖాతాదారుడు పీఎం జె జె బి వై,పీఎం ఎస్ బి వై,సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన మొదలైనవి బ్యాంకుల ద్వారా లబ్ధి పొందాలన్నారు.అలాగే ఆన్లైన్ మెసేజ్ లు వస్తుంటాయని అధిక వడ్డీకి ఆశపడితే సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియపరచరాదని ఓటీపీలు ఏ బ్యాంకు అధికారి కూడా ఫోన్లో అడగరు కాబట్టి ఎవరికీ చెప్పకూడదు ఒకవేళ సైబర్ నేరాల బారిన పడితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలియ పరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివోఏ హైమావతి,మహిళా సంఘం అధ్యక్షురాలు ఆగమ్మ, కళాజాత సభ్యులు విజయ్,మహిళా సంఘం సభ్యురాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 05, (తెలంగాణ పత్రిక):సిద్ధిపేట ఇంచార్జీగా బాధ్యతలు తీసుకున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను బుధవారం వారి నివాసంలో టీపీసీసీ టీపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దరిపల్లి చంద్రం మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తించి తగిన న్యాయం చేస్తుందని చెప్పారని, పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ముందుకు పోవాలని పలు సూచనలు చేశారని చంద్రం అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా తన శక్తి మేరకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



# సంపాదకీయం

## దక్షిణాది మెడపై సీట్ల కోత కత్తి

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త ఆందోళనలకు దారితీస్తున్నది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వాల పుణ్యమే. దేశ భవిష్యత్తుకూ రాజకీయ గమనానికి సంబంధించిన కీలకాంశాలపై కూడా పారదర్శకంగా సమగ్రంగా చర్చ లేకుండా ఏకపక్ష నిర్ణయాలు రుద్దడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ప్రతి అడుగులోనూ స్వప్రయోజనాల కోసం ప్రజాస్వామిక పద్ధతులకు తిలోదకాలిచ్చి అంతా గుప్పిట్లోకి తీసుకోవడం సర్కారు విధానంగా వుంది. రాష్ట్రాల హక్కులపై దాడి చేయడం, అంతకంతకూ అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి దారితీయడం దీని లక్షణంగా వుంది. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరుగుతున్నట్టు నమ్మించడానికి చాలా ప్రయత్నాలు జరుగుతుంటాయి. నియోజకవర్గాల పునర్విభజన కూడా ఈ వలయంలో చిక్కి సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ ఈ ముఖ్యమంత్రులు విమర్శ చేస్తున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మార్చి 5న దీనిపై ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. దానిపై హెూం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెటడ్డి ఆ హామీని విశ్వసించడానికి నిరాకరిస్తూ అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని గట్టిగా కోరారు. ఇది దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రగా ఆరోపించారు కూడా. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానిం చారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో సహా తను అనుకున్నవే చేసుకుపోయే మోడీ-షా ద్వయం తీరు తెలిసిందే గనక ప్రతిపక్షాలు తేలిగ్గా ఊరుకోవడానికి సిద్ధంగా లేవు. సార్వత్రిక వయోజన ఓటింగు ప్రాతిపదికన నడిచే ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగానికి పునాదిగా వుంది. అందుకు అనుగుణంగానే రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు తీయడం, మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయడం జరగాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాలలోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఇతర ప్రభావాలున్నా 1976 వరకూ అలా జరిగింది. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రాలలో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. కనుకనే సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. ఈలోగా రాష్ట్రాల వారీగా అందులోనూ ఉత్తర దక్షిణ భారతీయ జనాభాలో హెచ్చుతగ్గుల తేడాలు సమస్యకు దారితీశాయి. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ముందంజ వేశాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరింద ని అంచనా వేశారు. అదే బీహార్, యు.పి లను తీసుకుంటే 2015లో కూడా వాటి జనాభా పెరుగుదల రేటు 4.0గా వుంది. ఇతర మానవాభివృద్ధి సూచికల్లోనూ దక్షిణాది రాష్ట్రాలు కొంత మెరుగ్గా వున్నాయి. 2011-2021 మధ్య వీటి మధ్య జనాభా తేడాలలో సమత్వం రాలేదని మాజీ ఎన్నికల ప్రధానాధికారి ఓ.పి.రావత్ ఒక సందర్భంలో చెప్పారు. ఫలితంగా హిందీ రాష్ట్రాలు మరింత ముఖ్యంగా పెద్దవైన ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల జనాభా మాత్రం తగ్గకపోగా పెరుగుతూనే వచ్చింది. జనాభా నియంత్రణ చర్యలలో నిర్లక్ష్యం, మత సంబంధాలతో సహా అనేక రాజకీయ కారణాలు దీని వెనక వున్నాయనేది స్పష్టం. ఉన్న చట్టం ప్రకారం ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ఎజెండాలోకి రానుంది. అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ ప్రక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. అంటే ఇక్కడ ఒకటి పెరిగితే అక్కడ నాలుగు పెరుగుతాయి. ఏమైనా ఎంత జనాభా వుంటే ఒక లోక్‌సభ స్థానం, సాంకేతికంగా సమాన ప్రాతినిధ్య సూత్రమేమిటి అన్నదాన్ని బట్టి ఈ అంశాన్ని నిర్ధారించవలసి వుంటుంది. ఎ.పి, తెలంగాణ విభజన తర్వాత తమిళనాడుకే దక్షిణాదిన అత్యధికంగా 39 స్థానాలున్నాయి. దేశ వ్యాపితంగా చూస్తే అది అయిదో స్థానంలో వుంది. ఏకపక్షంగా పునర్విభజన జరిపితే 7,8 స్థానాలు తగ్గిపోతాయి. 11 వరకూ తగ్గొచ్చని మరో లెక్క కూడా వుంది. జనాభాకు తగినట్టు సీట్లు పెంచాలంటే బీహార్, యు.పి వంటి చోట్ల సంఖ్య రెట్టింపవుతుంది. ఈ పెంపు జనాభా తగ్గింపునకు కృషి చేయనందుకు బహుమానమా అని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. సీట్లు తగ్గవని మాత్రమే అమిత్ షా హామీ ఇస్తున్నారు గానీ అవతలివైపున పెరుగుదల ఏ స్థాయిలో వుండేది చెప్పడం లేదు. ఒకే నిష్పత్తి సూత్రం పాటిం చి సీట్ల సంఖ్య పెంచినా దక్షిణాదికి పెరుగుదల స్వల్పమే అవుతుంది. ఒక లెక్క ప్రకారం ఉత్తరాది రాష్ట్రాలకు 32 స్థానాలు పెరిగితే దక్షిణాదిన 24 తగ్గుతాయి. ే

# సివిల్ డిపార్ట్ మెంట్ లో ఏఐటియుసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్

మందమర్రి టౌన్ మార్చి05 (తెలంగాణ పత్రిక) : మందమర్రి ఏరియా సివిల్ డిపార్ట్ మెంట్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వ హించడం జరిగినది ఈ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, మరియు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్ లు పాల్గొని సివిల్ డిపార్ట్ మెంట్ కార్మికుల సమస్యలు అదేవిధంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు అదేవిధంగా మందమర్రి ఏరియాలోని కాలనీ ఇంటర్నల్ రోడ్లు యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించుకోవడం జరిగినది, ఇంకా కాలనీలో క్వాటర్ల మధ్యలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ ను తక్షణమే పరిక్షరి స్తామని యాజమాన్యం అన్నాదని అన్నారు. మందమర్రి ఏరియాలోని సంక్షేమం కోసం యాజమాన్యంతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిష్కరి స్తామని అన్నారు సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల ప్రమోషన్ విషయంలో మార్చి తర్వాత ఇస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల ఐపవర్ వేతనాలు ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు గౌరవ సీ&ఎండీ బలరాం దృష్టికి తీసుకుపోవడం జరిగినది సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరిస్తామని అన్నారు అదేవిధంగా కాంటాక్ట్ కార్మికుడు ఒకరోజు ఆప్ సెంటు చేస్తే వారికి ఇచ్చే వేతనములు కట్ చేసే పద్ధతిని మానుకోవాలని అడగగా అది కూడా పరిష్కరిస్తామని అన్నారు. సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ వాగ్దానాల్లో ప్రధాన డిమాండ్స్ స్వంత ఇల్లు సహకారం, మరియు పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ తదితర అంశాలు ఈనెల సీ &ఎండీ ఆధ్వర్యంలో స్ట్రక్చర్ సమావేశం జరుగునని పై ప్రధాన సమస్యలపై ఒక అవగాహనకు రానుందని ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య. కొరిమి రాజకుమారులు మరియు కమిటీ మెంబర్లు ఈ స్ట్రక్చర్ సమావేశంలో పాల్గొన నున్నారు అని అన్నారు. కొన్ని సంఘాలు పనిగట్టుకొని కార్మికులను గందరగోళంకి గురిచేస్తూ ఏఐటీయూసీ యూనియన్పై అసత్యం ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని కార్మిక సోదరులు వారి మాటలు నమ్మొద్దని అన్నారు ఎర్రజెండా యూనియన్ ఏఐటీయూసీ ద్వారానే పరిష్కారం అవుతాయని కార్మికులకు పిలుపునివ్వడం జరిగినది. అదేవిధంగా శాసనసభ ఎన్నికల్లో సింగరేణి కార్మికులకు సొంతింటి కల సహకారం కోసం మరియు పెర్క్ పై ఇన్కంటాక్స్ యాజమాన్యం చెల్లించ డానికి కృషి చేస్తామని ఎన్నికల సమయం లో హామీ ఇవ్వడం జరిగినది కోల్డ్ బెల్ట్ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రధాన సమస్యలపై స్పందించి పరిష్కారం చేయాలని అన్నారు. ఈ సమావేశం బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఏఐటీయూసీ యూనియన్ కు ఆకర్షితులై సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల వాల్ మెయిన్స్. పంప్ ఆపరేటర్లు జనరల్ మజ్దూర్లు యూనియన్ లో చేరడం జరిగినది. వారికి ఏఐటియుసి కండవాలు కప్పి ఆహ్వానిం చడం జరిగినది. వారికి యూనియన్ లో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు బ్రాంచ్ సహకార దర్శి సోమిశెట్టి రాజేశం. ట్రేడ్స్మెన్ నాయకుడు టేకుమట్ల తిరుపతి. ఏరియా నాయకుడు ఆంటోని దినేష్. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటే శ్వర్లు. పిట్ కార్యదర్శిలు కలవల శ్రీనివాస్. మర్రి కుమారు. సిహెచ్ పి శర్మ. ఓదేలు, పారిపెల్లి సంజీవ్, సివిల్ డిపార్ట్మెంట్ నాయకులు వెంకటే శ్వర్లు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ కు ఆకర్షితులై చేరిన వారు,



బండి, సదానందం పిఓపి
ఎండి,సమీయొద్దీన్ పిఓపి,
జి,పున్నం పిఓపి
జి, శ్రీనివాస్ పి ఓ పి .
వి, రాజయ్య పిఓపి .
ఎం,నరేష్ వివో పి
బి, వెంకటేష్ జిఎం,
బి శ్రీకాంత్ జిఎం .
బి,రవీందర్ .ఫిట్టర్.
బి, గణపతి పిఓపి .
సాంబశివుడు జిఎం .
డి,శంకర్ జిఎం లు
యూనియన్ లో చేరడం జరిగినది.

# నెలలు గడుస్తున్న రైతు భరోసా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం-రైతు భరోసాను వెంటనే ఇవ్వాలి...

### -బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జీ జే ఆర్ రాష్ట్ర యూత్ నాయకులు కీసరి కిరణ్ రెడ్డి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 5. మీడియాతో మాట్లాడుతూపెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు రెండు విడతల్లో ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా,ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జిజెఆర్ రాష్ట్ర యూత్ నాయకులు కీసరి కిరణ్ రెడ్డి,వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఎకరానికి రూ.12 వేలు మాత్రమే రెండు విడతల్లో ఇస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ప్రకటించిందని అన్నారు. ఈ మేరకు రైతు భరోసాను గత జనవరి 26 తేదీన మొదటి విడత డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామ ని చెప్పిందన్నారు. జనవరి 26వ తేదీ దాటి మార్చి మూడో తేదీ వచ్చినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. పెట్టుబడి సహాయం కింద అందించే ఈ డబ్బులు అందక ఎంతో మంది నిరుపేద



రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

# మండలంలో ప్రారంభమైన ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు




నార్సింగి మార్చ్ 05 తెలంగాణ పత్రిక :తెలంగాణ వ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలు ఈ నెల 5 బుధవారం నుంచి మొదలుకుని ఒకేషనల్ కోర్సు కాకుండా జనరల్ కళాశాలలో 20 వ తేదీన ముగుస్తున్నాయి.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం తొలి పరీక్షలు లో 74 రెగ్యులర్ విద్యార్థులు 6 గురు సప్లిమెంటరీ, మొత్తం మీద 80 మంది విద్యార్థులకు 77 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.ఇద్దరు సప్లిమెంటరీ, ఒకరు రెగ్యులర్ విద్యార్థి పరీక్షకు గైర్హాజరు అయ్యారని కళాశాల అధ్యాపకులు తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 మంది విద్యార్థులు ఉ న్నారని,గురువారం నుంచి వారికి వార్షిక పరీక్షలు జరుగు తాయని,పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉదయం 8:30 వరకు కళాశాలకు చేరుకోవాలని, విద్యార్థులు, తల్లి దండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# సినిమా షూటింగులకు జగిత్యాల కేంద్రం కావడం అభినందనీయం

### జగిత్యాల డిఎస్పి రఘుచందర్

జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి :05:జగిత్యాల జిల్లా కేంద్రంగా సినిమా షూటింగులు జరగడం శుభపరిణామమని జగిత్యాల డిఎస్పి రఘుచందర్ అన్నారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూర్ లచ్చుక్కపేటకు చెందిన ధన్ రాజ్ లెక్కల దరకత్వంలో గరుడవేగ అంజి ఫోటోగ్రఫీలో అమరావతి మూవీ మేకర్స్ అధినేత అశోక్ నిర్మాణ సారధ్యంలో నిర్మిస్తున్న “హే చికితా” సినిమా సన్నివేశాలను బుధవారం డీఎస్పీ రఘుచందర్, టౌన్ సీఐ వేణుగోపాల్ లు తిలకించారు. జగిత్యాలలోని విరుపాక్షి గార్డెన్ లో పోలీస్ స్టేషన్ కు సంబంధించిన సన్నివేశాలను తెరకెక్కించారు. యూనిట్లో సినీ నటులు ఈటీవీ ప్రభాకర్ సీఐగా నటిస్తుండగా హీరో అభిరామ్, అతని స్నేహితులతో కలిసి పాల్గొన్న లొకేషన్ దర్శకులు ధన్ రాజ్, గరుడవేగా అంజి స్వీయ పర్యవేక్షణలో షూటింగ్ జరుగుతున్న తీరును తిలకించి చిత్ర యూన్టిని వారు అభినందించారు. గత కొన్ని రోజులుగా నాగునుర్, లచ్చుక్కపేట, ఆలూరు



తదితర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరుగగా సినిమా హీరోయిన్ దివిజా ప్రభాకర్, మిగితా తారాగనం పాల్గొన్నారని ధన్ రాజ్ తెలిపారు. సినిమా లొకేషన్ లో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, సార ఆయన్స్ రెడ్డిలు పాల్గొని ధన్ రాజ్, గరుడ వేగా అంజి, నటులు అభిరామ్, ప్రభాకర్, చిత్ర యూనిటుకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా అధ్యక్షులు ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 05: రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, యాదగిరిగుట్ట లోటస్ టెంపుల్ శ్రీ వాసవి నిత్యాన్న సత్రం కార్యదర్శి ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి.రాజపేట మండల ఆర్యవైశ్యులు,పట్టణ రఘునాథ పురం ఆర్యవైశ్యులు,జర్నలిస్టులు, తోటి స్నేహితులు, బంధువులు, ఆప్తులు వర్తక వ్యాపారస్తులు,నాయకులు ప్రజాప్రతినిధులు ,కుటుంబ సభ్యులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.కేక్ కట్ చేయగా పుష్పగు చ్ఛం,శాలువాలు, ప్రత్యేక బహుమతులతో సత్కరించారు. సత్కరించారు. జన్మదిన శు భాకాం క్షలు తెలిపారు.రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిర ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనా మార్చన పూజలు జరిగాయి.

# ఎవరి జనాభా ఎంతో... వారి వాటా అంత...

### - పద్మశాలీల జనాభాకు తగినంత రాజకీయ అవకాశాలు బీ ఎస్ పీ కల్పిస్తుంది.

### - భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, చర్ల మండల ఇన్చార్జి సామల ప్రవీణ్

చర్ల మార్చి 5 (తెలంగాణ పత్రిక) చర్ల మండల బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం చర్ల మండల బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, చర్ల మండల ఇన్చార్జ్ సామల ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలలో 2వ అతిపెద్ద జనాభా కలిగిన పద్మశాలి సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందాయని, బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే పద్మశాలి సామాజిక వర్గానికి జనాభాకు తగినంత రాజకీయ అవకాశాలు కల్పిస్తుందని, అందుకు భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న పద్మశాలి సామాజిక వర్గ ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గంలో పద్మశాలి సామాజిక వర్గ జనాభాలో ఓట్లల్లో అధికంగా ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ కూడా వారికి రాజకీయ పదవుల్లో పద్మశాలీలను నాయకులుగా తీసుకోవడం లేదని, వారి రాజకీయ ఎదుగుదలకు ఎటువంటి ప్రోత్సాహం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ



రాజకీయ విధానమైన “”ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత.” అనే నినాదంతో ఏర్పడ్డ రాజకీయ పార్టీ అవడంతో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నాకు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, మండల ఇంచార్జ్ బాధ్యతలు ఇచ్చిందని, అలాగే బహుజన సమాజ్ పార్టీలో ఇతర బీసీ కులాలకు అంతే ప్రాధాన్యత ఇవ్వబోతున్నామని, దానిని అందిపుచ్చుకోవడానికి బీసీ సామాజిక వర్గం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, కోశాధికారి పంబి కుమారి పాల్గొన్నారు.

# ఘనంగా డీసీసీ సెల్ చైర్మన్ మహమూద్ ఖాన్ జన్మదిన వేడుకలు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) జిల్లా మైనారిటీ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు ఎండి గౌస్ మొయినుద్దీన్ అద్వర్యంలో డీసీసీ సెల్ చైర్మన్ మహమూద్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చెసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగావారు మాట్లాడుతు గత పదేళు ్లగా కాంగ్రెస్ పార్టీ కోసం, ముఖ్యంగా మైనారిటీల అభ్యున్నతి కోసం జిల్లా వ్యాప్తంగా మహమూద్ ఖాన్ చేసిన సేవలు అందరికి ఆదర్శమని రాబోయే రోజుల్లో ఆయన రాజకీయాల్లో ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గౌస్ మొయినుద్దీన్ తో పాటుగా, ఉపాధ్యక్షులు ఎండీ అక్బర్, జిల్లా జనరల్ సెక్రటరీ ఖమర్, టౌన్ యూత్ అధ్యక్షులు షేక్ నయీమ్, చుంచుపల్లి మండల అధ్యక్షులు పఠాన్ గోరెబాబు, ఏఎస్జె ప్రెసిడెండ్ షేక్ కరీమ్, జనరల్ సెక్రటరీ షేక్ యాకుబ్ ఖాద్రి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పశుగ్రాసం పొలానికి ట్యాంకర్లతో నీరు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 05 రాజపేట మండల కేంద్రానికి చెందిన రైతు రేగు కనకయ్య సేద్యం చేసిన పదిగుంటల పశుగ్రాసం పంట భూగర్భ జలాలు అడిగంటి పోయిన కారణంగా ఎండిపోతుండగా ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్నారు.దీంతో రైతు రేగు కనకయ్య తన ఆవేదన వ్యక్తంచేశారు. కాలువల ద్వారా రాజపేట మండలానికి నీరు రాకపో వడంతో,వరి ఇతర పంటలతో పాటు పశుగ్రాసం కూడా ఎండిపోతుం దని దీంతో పశువుల మేత కూడా అందించని దుస్థితిలో రాజపేట మండల రైతులు ఉన్నారని అన్నారు.కాల్వల ద్వారా సాగు జలాలు అందిస్తామని పాలకులు ఓట్లు దండుకొని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని న్యాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.రాజపేట మండల రైతులు తీవ్ర ఇబ్బందులకు నష్టాలకు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం కాల్వల ద్వారా సాగు జలాలు అందించాలని డిమాండ్ చేశారు.

## వాత్సల్యలో ఇంజనీరింగ్

# విద్యార్థుల ఫ్రెషర్స్ డే సంబరాలు






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 05 వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం లో ఫ్రెషర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఫౌండర్ స్వర్గీయ స్వర్గీయ దరిపల్లి అనంత రాములు గారిచిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులర్పి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని ఈ దశలోనే విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు వారిలో దాగి ఉన్న ఇన్నోవేషన్ల ను విజయవంతం చేసే దిశగా ఉంటామని అన్నారు. వాత్సల్య కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మీ లక్ష్యాలను సాధించినప్పుడే జీవితం సార్థకం అవుతుందని ప్రతి విద్యార్థి వారి యొక్క లక్ష్యాలను ఎంచుకొని దానిని నెరవేర్చుకోవాలని తద్వారా ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. క్యాంపస్ ప్లేస్మెంట్లలో విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా మాపై బాధ్యత ఉందని, దాన్ని ఖచ్చితంగా నెరవేరుస్తామని అన్నారు. ప్రతీ సంవత్సరం జాబ్ మేళాలు నిర్వహించి విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ప్రిన్సిపల్ బివి రెడ్డి మాట్లాడుతూ 100 శాతం మార్కులు సాధించే దిశగా విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దరమే మా లక్ష్యం అన్నారు. తదనంతరం విద్యార్థులు ట్రెడిషనల్ దుస్తులతో ర్యాంప్ వాక్ నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రిన్సిపల్ బి వి రెడ్డి, అకాడమిక్ ఇన్చార్జ్ గొల్లపల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్ రెడ్డి, వెంకటేష్, రామాంజనేయులు, శృతి, నర్మద, కరుణాకర్, ప్రగతి, రేఖ, పరమేశ్వరి, శ్రీధర్ బాబు, సునీల్, భవాని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ గోపాలకృష్ణ, చంద్రశేఖర్, కావ్య,శంకర్, కల్పన, స్వాపిక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు.

## వేసవిలో తాగు, సాగు నీరు ఎద్దడి

# రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### సిపిఐ జిల్లా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రమేష్

వనపర్తి జిల్లా మార్చి 5 : తెలంగాణ పత్రిక ప్రతినిధి: వనపర్తి జిల్లాలో వేసవిలో తాగు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భీమా కాల్వ కింద రైతులు పంటలను వేసుకున్నారని కాల్వకు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేతేపల్లి డి 24 భీమా కాల్వకు నీళ్లు రాక పానగల్, వీపనగండ్ల మండలాల్లో పంటలకు, మామిడి తోటలకు నీరు అందటం లేదని, ఏప్రిల్ నెలాఖరు వరకు సాగునీరు పంటలకు అందించాలన్నారు. పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి, బొల్లిగట్టు కెఎల్ఐ కాల్వ ద్వారా నీరు వచ్చి కేతేపల్లి, బర్రెంకలయ్య జాలు వద్ద వృథాగా కిందకు పోతుందన్నారు. దాన్ని భీమా కాలువ డి. 24 కు అనుసంధానం చేస్తే పాన్ గల్ వీపనగండ్ల మండల పలు గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. అందుకోసం అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాపలు గ్రామాల్లో ఇప్పటికే తాగునీటి ఎద్దడి కూడా మొదలైందని, కేతేపల్లి భగత్ సింగ్ నగర్, గోకర పాయ మిట్ట తదితర ప్రాంతాలకు మిషన్ భగీరథతాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలు గ్రామాల్లో తాగునీటి సమస్య మొదలైనట్లు చెబుతున్నారని, ముందు జాగ్రత్త చర్యగా బోర్లు, వాటర్ స్కీములు, కాలిపోయిన మోటార్లను బాగు చేయించాలన్నారు. గ్రామాల్లో వేసవి ఉపాధి ఆమె పనులు ప్రారంభించి సుమారు వారం రోజులు అవుతోందన్నారు. ఎండలు తీవ్రంగ ఉన్నందున,ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు తాగునీరు, నీడ, మెడికల్ కిట్లు, ఒ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పలు ఆర్టీసీ డిపోల నుంచికాలం చెల్లిన ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారని, వేసవి ఎండలకు చెడిపోతున్నాయని కొత్త బస్సులు వెయ్యాలన్నారు. ఈ సందర్భంగా రమేష్



మాట్లాడుతూ అరకొరగా సంక్షేమ పథకాల అమలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఇప్పటివరకు అరకొరగానే అమలైందనిసిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ అన్నారు. పూర్తిస్థాయిలో మాఫీ చేయాలన్నారు. సింగిల్ విండోల్లో అప్పు లెక్కలు తప్పులు తడకగా ఉన్నాయని, చాలామందికి మాఫీ కాలేదన్నారు. మాఫీ కోసం అధికారులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రైతు భరోసా మూడు ఎకరాల వరకు వేసామని ప్రభుత్వం చెబుతున్నా, ఎకరం ఎకరం న్నర భూమి ఉన్న చాలామంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు పడలేదన్నారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత కరెంటు చాలామందికి అందలేదన్నారు. రూ. 500 లకు సిలిండర్ సబ్సిడీ చాలామంది వినియోగదారుల ఖాతాల్లో పడటం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ కూలీలకురూ. 12000 మంజూరి కాలేదన్నారు. మహిళలకు రూ. 2500, ఆసరా పింఛన్ల పెంపు కోసం అర్హులైన వారు ఎదురుచూస్తున్నారన్నారు. వితంతు వృద్ధాప్య పింఛన్లకు మూడేళ్ల కింద దరఖాస్తులు చేసుకున్న కొత్త పింఛన్లు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. సిపిఐ నాయకులు పెద్ద హనుమంతు, లక్ష్మీనారాయణ, కాకం చిన్న రాముడు తదితరులు పాల్గొన్నారు

# మునిగలవీడు పంటలకు సాగు నీరందిస్తాం..

### - ఎస్సారెస్పీ డిఇ రాందాస్- క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 5: వరి పంట తో పాటు ఆరుతడి పంటలకు ఎస్సారెస్పీ జలాలను అందిస్తామని డిఇ రాందాస్ ఎఇ సుష్మరైతులకు హామీ ఇచ్చారు. మండలంలోని మునిగలవీడులో ఎండుతున్న వరి పొలాలను, ఎస్సారెస్పీ కాలువలను వారు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు,రైతులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాపారావు రైతులు అధికారులకు వివరిస్తూ.. గ్రామంలో యధావిధిగా శ్రీరామ్ సాగర్ సాగునీరు అందుతుందని యాసంగి సుమారు 1400 ఎకరాల లో వరి సాగు చేశారు. కేవలం 2 నుంచి 300 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందని మిగతా వరి పంట నీరు లేక ఎండుతోందని వాపోయారు. కాలువలలో పిచ్చి మొక్కలు చెత్త పూడిక ఉండటం,ఎస్సారెస్పీ10 ఆర్ 1 కాల్వకు నీరు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం మూలంగా నీరు ప్రెజర్ లేక సరిగా రావడం లేదని తెలిపారు. దీంతో అధికారులు మాట్లాడుతూ..



ఈ నెల 10 వరకు కాల్వకు పూర్తిస్థాయిలో నీరు వదిలి పంటలను కాపాడుతామని చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దుస్స యాకయ్య, రైతులు బొజ్జాల కృష్ణ,ఉగ్గ వెంకన్న,అచ్చు శ్రీనివాస్, ఉగ్గ దేవేందర్ పాల్గొన్నారు.

# పొదెం వీరయ్యకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

### యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజశేఖర్

కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక ): కొత్తగూడెం ( ) భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్, భద్రాచలం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యెడారి ప్రదీప్ అధిష్టానాన్ని కోరారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు పార్టీకి వీర విధేయుడైన వీరయ్య ములుగు ఎమ్మెల్యేగా గెలిచి, సీతక్క కోసం సిట్టింగ్ స్థానాన్ని వదిలి భద్రాచలం నుంచి పోటీచేసి కేవలం 14రోజుల్లోనే అందరి మద్దతు కూడకట్టుకుని ఎమ్మెల్యేగా గెలిచిన పొదెం వీరయ్య మొదటి నుంచి కాంగ్రెస్ వాది. ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదన్నారు కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు ఎదురైనా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీని వీడకుండా కరుడగట్టిన కాంగ్రెస్ వాదిగా ప్రజల కోసం, కార్యకర్తల కోసం పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన గిరిజన ఆదివాసీ ముద్దుబిడ్డ పొదెం వీరయ్య కు ఎమ్మెల్యే కోటాలోఎమ్మెల్సీ పదవి ఇచ్చి గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని యువజన కాంగ్రెస్ తరపున ఏఐసీసీ, పీసీసీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. మాజీ డీసీసీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వరరావు తీరుతో



పార్టీ చిన్నాభిన్నం అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులను ఏకతాటిపై నిలిపిన పొదెం వీరయ్య మిత్రపక్షమైన సిపిఐ వల్లే ఓటమి పాలైన విషయం అందరికి తెలుసునని, ఎవరెన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి ఇకనైన ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి క్యాబినెట్ లో గిరిజన శాఖ మంత్రిగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బర్గాడి సన్నీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ చుంద్రాల సుధీర్ , యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ భద్రాచల అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు ఎడారి ప్రదీప్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాలుడిపై చిత్రహింసలకు పాల్పడిన పినతల్లి

# చలించిపోయిన ఎస్పి రావుల గిరిధర్




పెబ్బేరు మార్చి05 ( తెలంగాణ పత్రిక):పెబ్బేరు మండల పరిధి సూగూరు గ్రామానికి చెందిన గొల్ల నరసింహ వనితల కుమారుడు(9) వనిత అనారోగ్యంతో రెండేళ్ల కిందట మరణించగా పెద్దల బలవంతంపై నరసింహకు సమీప బంధువైన లక్ష్మిని రెండవ పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళైన కొత్తలో లక్ష్మి బాలున్ని బాగానే చూసుకునేది. కాలం గడిచేకొద్దీ కక్ష సాదింపుకు పాల్పడడం ప్రారంభించింది. చీటికీ మాటికి ఎవరూ లేని సమయంలో శారీరకంగా చిత్ర హింసలకు గుర్తుచేస్తూ నరకం చూపడం మొదలు పెట్టింది. ఏదో ఒక సాకుతో చిన్న విషయానికి చాటు మాటుగా తిట్టడం కొట్టడం అతని సవతి తల్లి శారీరకంగా హింస పెడుతూ అతనికి నిప్పులో కాల్చిన సలాకితో అతని తొడలు కాల్చినది ఆ విషయం ఆ బాలుడు తండ్రికి చెప్పినా ఆమె అరాచకానికి అడ్డుకట్ట వేయలేకపోయాడు. మంగళవారం బాలుడిని అకారణంగా ఆమె చితకబాధగా ఆ విషయాన్ని ఆ అబ్బాయి తన మేనమామ రామచంద్రయ్యకు ఫోన్ ద్వారా తెలిపాడు. రామచంద్రయ్య బాలుని తీసుకొని జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీస్ కు చేరుకున్నాడు. అబ్బాయికి సంబంధించిన వృత్తాంతమంతా,రామచం ద్రయ్య ఎస్పీకి వివరించాడు. దెబ్బలను గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్న బాలున్ని ఎస్పీ రావుల గిరిధర్ చేరదీసి అల్పాహారాన్ని అందజేసి ఊరడించారు. అనంతరం ఎస్పీ తనతో పాటు నివాసగృహానికి తీసుకెళ్లి భోజనం చేయించి కొద్దిసేపైనా తర్వాత అతని ద్వారా జరిగిన సమాచారమంతా రాబట్టారు. సవతి తల్లి పెడుతున్న బాధలను ,ఆ పసి హృదయం భరించిన తీరును విన్న ఎస్పీ చలించి పోయారు. వెంటనే ఆ అబ్బాయిని జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధికారి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి,భరోసా కేంద్రం కోఆర్డినేటర్ల ద్వారా బాలుడు ఎదుర్కొన్న మనోవేదనను, చిత్రహింసల వివరాలను సేకరించాలని వారిని కోరారు. వారి నివేదిక ఆధారంగా నిందితురాలిపై పెబ్బేరు పోలీస్టేషన్లో కేసు నమోదు చట్టపరంగా చర్యలు చర్యలు తీసుకున్నారు. బాలుడు భయం విడే విధంగా చైతన్యం తీసుకువచ్చి జిల్లాలోని ఏదేని పాఠశాలలో చేర్పిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

## గూడెంలో ఘనంగా

# పోట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు



కొత్తగూడెం ఆర్సి మార్చి 5 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం ( ) సీనియర్ రాజకీయ వేత్త, విద్యాదాత, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం లోని డీసీసీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, మైనారిటీ సెల్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహరావు, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పోట్ల నాగేశ్వరావు వివాద రహిత రాజకీయ జీవితం తమకందరికీ ఆదర్శమని చెప్పారు. ఆయన నాయకత్వంలో పని ముందుకు వెళుతున్నందుకు సంతోషంగా ఉందని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. ఈ జన్మదిన వేడుకల్లో ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, కొత్తగూడెం మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లడి నరసింహారావు, ఎన్ఎస్ యూఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, వార్డ్ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, గరీబ్ పేట మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి దావూద్, యువజన కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, కళ్లెం నరసింహారావు, గుండా రవి, భూక్య గిరి ప్రసాద్, వినయ్, జయ ప్రకాష్, బీరెల్లి భద్రం, సాంగు యలద్రి, సాయి, రంజిత్ నాయుడు, ఈశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## షమిం అక్తర్ రిపోర్టులో ఉన్న లోపాలను సరి చేసి

# మాదిగలకు న్యాయం చేయాలి



గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి:ధర్మసాగర్ మార్చి 5 (తెలంగాణ పత్రిక): ఎస్సీల వర్గీకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ షమిం అక్తర్ నివేదికలో ఉన్న లోపాలను సరి చేసి ఎస్సిలలోని ఉన్న అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలనీ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రములోనీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా జరిగిన పోరాటం మాదిగలకు న్యాయంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాట రావాలని చెయ్యటం జరిగిందని కానీ ఇప్పుడు తెలంగాణాలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు 11 శాతం రావల్సి ఉండగా కమిషన్లో ఉన్న లోపం కార ణంగా మాదిగలకు 9 శాతం మాత్రమే వచ్చిందని దాన్ని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రేపు ప్రభుత్వం చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని పక్షంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు. ఉమ్మడి ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా పాత పద్ధతిలో ఉన్న విధంగా నాలుగు ఏ బి సీ డీ లుగా వర్గీకరణ చెయ్యాలని కోరారు. పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాచర్ల బాబు మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీ ఎస్ మండల ఉపాధ్యక్షులు చిలుక రాజు మాదిగ ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ మండల నాయకులు డప్పు కళాకారులు కొట్టే శంకర్ మాదిగ కొంపాటి స్వామి సంద్ర సందీప్, గంగారపు శ్రీధర్ మునిగాల శ్రీ పాల్ సింగారపు జనార్ధన్ బొడ్డు కమలాకర్ మాదిగ పుట్ట నరేష్ మాది గంగారపు అజిత్ మాదిగ పులిపాక రాహుల్ మాదిగ మాచర్ల పాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ మథీనగూడ ప్రాంతాలలో

# రేపు విద్యుత్ అంతరాయం ఉంటుంది..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 05, (తెలంగాణ పత్రిక):మదీనాగూడ మియాపూర్ సబ్ స్టేషన్ 33/11, కెవిలా అదనపు విద్యుత్ లైన్ లా పనులు జరగనున్న న్నాయి కావున గురువారం 06/03/2025 తేదీన విద్యుత్హా అంతరాయాని పత్రిక ముఖంగా ముందుగానే తెలియజేశారకింది వివరించబడిన మదినగూడ మియాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోనీ కాలనీలలో విద్యుత్ అంతరాయం మధ్యాహ్నంహా 02: 00 గంటల నుండి 05:30,హా సాయంత్రం వరకు ఉంటుంది. విద్యుత్ అంతరాయ ప్రభావిత ప్రాంతాలు స్వర్ణపురి కాలనీ రోడ్ నెంబర్ 1, నుండి 14, వరకు, (మధ్యాహ్నం 02:00 నుండి 05:00 సాయంత్రం వరకు) పి ఏ నగర్ (మధ్యాహ్నం 02:00 నుండి 05:00 సాయంత్రం వరకు) అరబిండో కాలనీ (మధ్యాహ్నం 03:00 నుండి 04:00 గంటల వరకు) జై ప్రకాష్ నగర్హా (మధ్యాహ్నం 03బీ 00 నుండి 04:00 వరకు) నాగార్జునా ఎన్క్లేవ్ (03:00 నుండి 04:00 వరకు) దత్తసాయి నగర్ (మధ్యాహ్నం 03:00 నుండి 04:00 వరకు) ఈ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉండనున్నట్లు మదినగూడ మియాపూర్ సబ్ స్టేషన్, తెలంగాణ సౌత్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్, శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు..



## ఇల్లందు సి.ఐ.ని మర్యాద పూర్వకంగా కలిసిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ, మోదుగు జోగారావు



కొత్తగూడెం ఆర్సి మార్చి 5 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండల కేంద్రంలోని. -ఈరోజు నియోజకవర్గంలోని, ఇల్లందు పట్టణ పోలీస్ స్టేషన్ లో సి.ఐ. స్నేహశీలి,అంకిత బావంతో ప్రజల రక్షణ దేయంగా ప్రజల మన్నలు,అధికారుల ప్రశంసలు పొందుతున్న శ్రీ బి.సత్యనారాయణ(సర్కిల్ ఇన్ స్పెక్టర్).ని చాలా కాలం తరువాత మర్యాద పూర్వకంగా కలిసి, శాలువతో సన్మానించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు,మాదిగ జే.ఏ.సి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు.

# ఈనెల 9న ఖమ్మంలో జరిగే కా: రవన్న 9వ వర్ధంతి సభను విజయవంతం చేయండి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు నూప భాస్కర్.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. స్థానిక టి యు సి ఐ. కార్యాలయంలో మార్చి తొమ్మిదోవ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్ర బోస్(రవన్న) తొమ్మిదోవ వర్ధంతి సభను విజయవంతం చేయాలని,వాల్ పోస్టర్ లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్, జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూ, మితవాద, అతి వాదాలకు వ్యతిరేకంగా పోరు నడిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభను, రవన్న మెమోరియల్ ట్రస్ట్ మరియు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభలో కార్మికులు కర్షకులు రైతులు, కూలీలు, యువకులు, విద్యార్థులు, ప్రజా స్వామిక వాదులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ,కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడిగా ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శిగా, అనంతరం న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి గా ,దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా పనిచేశాడని వారు తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉండి ఖమ్మం,వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పాటు నాయకత్వం వహించి తీవ్ర కృషి ని కొనసాగించాడని వారు తెలిపారు. ఆనాడు పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ దళాల రక్షణకు, వాటిని నిలబెట్టుటకు శత్రుదాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని, నిలబెట్టడానికి తన జీవిత కాలమంతా కృషి చేశాడని కొని యాడారు. అలాగే మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రకృషి చేశాడని వారు తెలిపారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డివికె, వివి ల నాయకత్వంలో అతివాద,అవకాశవాద పంథా లకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగిందని,సరైన ప్రజాపంథా కోసం విప్లవో ద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని వారు తెలిపారు. ఈ అంతర్గత పోరాటంలో కామ్రేడ్ రవన్న దృఢంగా నిలబడ్డాడని వారు తెలిపారు. రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథా కు రాజకీయ సైద్ధాంతిక,నిర్మాణ గుర్తింపును తెచ్చారని తెలిపారు. 13 సంవత్సరాల సమీక్షలో గానీ, 20 సంవత్సరాల సమీక్షలో గాని, జరిగిన తప్పుల నుంచి నేర్చుకొని విలువైన పాఠాలతో ప్రజాపంథా లో పట్టా లెక్కించారని అన్నారు. 1969 లో రవన్న డిగ్రీ చదువుని వదిలేసి, కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావుతో పనిచేస్తూ ఆ తరువాత 1970,72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్ళాడని, 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ కు గురై అమరుడయ్యాడని వారు తెలిపారు. నిజామాబాదు జిల్లా నుండి తూర్పుగోదావరి జిల్లా వరకు ఏజెన్సీ,మైదాన ఉద్యమంలో ఆయన చేసిన కృషి, పట్టుదల, మెలకువ, ఉద్యమాన్ని నిలబెట్టడంలో ఓపికతో కూడిన కృషి ఎంతో విలువైనదని తెలిపారు. కామ్రేడ్ రవన్న 1969 70 ప్రాంతంలో ఆనాడు చార్ మంజుందార్ లైన్ లో కొంత కాలం పనిచేశారని, ఆ తర్వాత 1972 నాటికి ఆచరణ క్రమంలో దానిని అతివాద పంథాగా గుర్తించాడని తెలిపారు. ఆ పంథా నుంచి బయటకు వచ్చి ప్రజా పంథాలో విప్లవోద్యమ నిర్మానం జరగాలని భావించి, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, రామ నర్సయ్య, గడ్డం వెంకటరామయ్య తదితరులతో కలిసి పనిచేయడం ఆరంభించాడని ఎక్కువకాలం ఏజెన్సీ బాధ్యతలే తీసుకున్నాడని తెలిపారు. నేడు సమాజంలో అన్ని రంగాల్లో పెట్టుబడిదారివ్యవస్థ నియంత్రిస్తుందని, సరుకుల మార్కెట్ సమాజాన్ని, మనుషుల మస్తిష్కాలను ముంచి వేస్తున్నారని తెలిపారు. దేశంలో పెట్టుబడుదారులను ప్రశ్నించే వారిని లేకుండా చేస్తున్నదని తెలిపారు. ఈ సభలో కామ్రేడ్ రవన్న స్మారక ప్రసంగ పాఠాలు ఉంటాయని, ఫాసిజం – వర్గ వైరుధ్యాలు అను అంశం పై, విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు టి. రమేష్ పట్నాయక్ ప్రసంగిస్తారని,మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి అధ్యక్షత వహిస్తారని, మను స్మృతి – మార్కెట్ సంస్కృతి అంశంపై సీనియర్ పాత్రికేయ సంపాదకులు కే. సతీష్ చందర్ ప్రసంగిస్తారని, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే. రమ అధ్యక్షత వహిస్తారని, రవన్న జీవితము సైదాంతిగా కృషి అనే అంశం పై మాస్ లైన్ పార్టీరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ. రామ చందర్ ప్రసంగిస్తారని,రవన్న మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుర్రం అచ్చయ్య, అధ్యక్షత వహిస్తారని వారు తెలిపారు. కనుక, మార్చి 9వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే రవన్న 9వ వర్ధంతి సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోనేల రమేష్. టి యు సి ఐ. పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షుడు వేలుపుల రమేష్, పాల్వంచ మండల నాయకులు కుంజా భాస్కర్ అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, నీలం భాస్కర్ పాల్గొన్నారు.

## స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 5 ( తెలంగాణ పత్రిక): స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక స్త్రీ తన ఇంటి తో పాటు సమాజాన్ని దేశాన్ని అభివృద్ధి చేస్తుందని స్త్రీలు ప్రతి రంగంలో అగ్రస్థానంలో నిలిచే మంచి నిర్వాహకులుగా పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారని మహిళలు నిరంతరం శ్రమిస్తూ విశ్రమించరని స్త్రీల వలన భావితరాలకు శిక్షణ రక్షణ కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు , యాదవ్ , శ్రీశైలం యాదవ్ బోదాసు నరేష్ , చంద్ర శేఖర్ , మురళి రమణ ,చంద్రం మహిళ మండలి అధ్యక్షురాలు మదన , సుజాత , భారతి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ ఆదేశాలతో ముఖ్య కార్యకర్తల సమావేశం

### అధ్యక్షులు గా పట్టణ అధ్యక్షుడు డేగల శివ గారి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది



కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం, మండల మహిళ అధ్యక్షురాలుగా తుమ్మల రాణి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు కార్యదర్శిగా కుందమల్ల సంధ్య గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ. పౌల్ రాజు గారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్ పరిశీలించాలని దీనివల్ల మాలలకు ఎక్కువ అన్యాయం జరుగుతుందని అన్నారు. ఆనాడు మాలలు తిని తినక వారి పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడం జరిగింది దీనికిగాను మాలలు ఎక్కువ ఫలాలు అందుకుంటున్నారు అంట అవాస్తవం అని దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పుకొచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు పుష్పలత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గంధం కల్పన,భద్రాచలం మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల రాణి, కార్యదర్శి సంధ్య, డేగల వెంకటమ్మ,తుమ్మల విజయ, బట్టు లక్ష్మి,అల్లడి జయ,డేగల భారతి, గంజి సరోజిని,నిట్ట ఆదిలక్ష్మి, బట్టు జోష్న,జెట్టి సరోజిని,దొబ్బల కళావతి, మడకం పద్మ,దుప్పల దుర్గాభవాని, ఎర్ర పోతుల నరసమ్మ,దాసరి సామ్రాజ్యం,బట్టు కుమార్, అల్లడి వెంకటేశ్వర్లు, తుమ్మల కృష్ణ, కుందమల్ల రమేష్, పుట్టి శ్రీనివాసరావు, పిల్లి రవివర్మ, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి లాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి :కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , మార్చి 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ మండలంలో నిర్మించే ఇందిరమ్మ మాడల్ ఇంటి నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. పలు మండలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టే మేస్త్రీ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ప్రతీ మండలానికి ఇద్దరు చొప్పున శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, ఇతర ముడిసరుకు సమకూర్చాలని తెలిపారు. ఇటుక తయారీ కోసం స్వయం సహాయక సంఘాలు గుర్తించి యూనిట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించాలని, ఇళ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని తెలిపారు. కొత్త మండలాల్లో మాడల్ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, గృహనిర్మాణ శాఖ ఈఈ విజయపాల్ రెడ్డి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపు నిర్వహణకు అవసరమైన పరికరాల కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి :కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , మార్చి 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)సదరం క్యాంపుల నిర్వహణకు కావలసిన మౌళిక సదుపాయాలు, అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల సంబంధిత అధికారులతో సేర్ప్ సి.ఈ.ఒ. నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో సూచించిన ప్రకారంగా, జిల్లాలో సదరం క్యాంపుల నిర్వహణకు అవసరమైన కావలసిన పరికరాలు, మిషనరీ, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. అట్టి పూర్తి ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, జిల్లా ఆసుపత్రి కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ ఎడవల్లి కృష్ణ కే ఇవ్వాల్సిందే ఆయనకు టికెట్ ఇవ్వడం ద్వారానే బీసీలకు సామాజిక న్యాయం.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక )కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా బీసీ లకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలకు సుపరిచితులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 2018, 2023 కొత్తగూడెం అసెంబ్లీ ఎమ్మెల్యే, ఖమ్మం పార్లమెంట్ ఆస్పిరంట్, ఎడవల్లి కృష్ణ. కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా మున్నూరు కాపు, బీసీ లకు సామాజిక న్యాయం చేసినట్టు అవుతుందనే వాదన బలంగా వినిపిస్తుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వడం, వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఇప్పటికే పార్టీ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత కనపడుతుందని గత శతాబ్ది నుంచి పార్టీనే నమ్ముకుని జిల్లాలో కార్యకర్తలకు అండగా ఉంటూ అన్న అంటే నేనున్నా అంటూ తన ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్న ఎడవల్లి కృష్ణ కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతుంది. ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ మొదలవుతున్న తరుణంలో అధిష్టానం నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న నిరీక్షణకు త్వరగా తెర వేసి ఎడవల్లి కు టికెట్ ఇవ్వాలని పలువురు సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు...

## గణిత ఉపాధ్యాయుడి పదవీ విరమణ



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక05మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలగొండ లో గణిత ఉపాధ్యాయునిగా పనిచేసిన భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఇటీవల ప్రధానోపాధ్యాయుడు క్యాడర్ లో పదవీ విరమణ చేశారు. ఇట్టి కార్యక్రమం ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయ బృందం, గ్రామ రైతు కమిటీ, ముఖ్య అతిథులు, పాఠశాల తాజా, మాజీ చైర్మన్లు మరియు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్నంబావి మరియు విపనగండ్ల మండలాల విద్యాధికారులు హాజరై ప్రసంగించారు. ప్రజా చైతన్యం మరియు ప్రపంచ మేధాశక్తి గణిత బోధన ద్వారానే సాధ్యమవుతుందని పలికారు. ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. అందరిలో సౌమ్యుడిగా, ఉత్తముడిగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి నరసింహారెడ్డి అని ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ పాఠశాలకు మీరు చేసిన సేవలు మరువలేనివని, విద్యార్థుల పట్ల మీరు చూపిన ప్రేమ వెల కట్టలేనిదని కొనియాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు. తన పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని సన్మానించిన ప్రతి ఒక్కరికీ నరసింహా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు జి విష్ణువర్ధన్ తో పాటు ఉపాధ్యాయ బృందం కరుణాకర్ రెడ్డి, జ్యోతి, శ్రీదేవి, సుజాత, రాము, వెంకటయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు, ఉపాధ్యాయ బృందం లలితాదేవి, కవిత, శ్రీలత, భార్గవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, అలాగే వెలగొండ గ్రామ రైతు కమిటీ సభ్యులు ఆంజనేయులు, నాగరాజు, వెంకట కృష్ణారెడ్డి, ఏబిసి చైర్మన్ ఇంద్రమ్మ, మాజీ చైర్మన్లు శివయ్య, నాగరాజు, కోఆప్షన్ మెంబర్లు సుధాకర్, మహేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ మరియు గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జి-మార్ట్ ప్రొ."రాజు అనూష"కళ్యాణం



వధూవరులను ఆశీర్వదించిన శంకర్ నాయక్.(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 5: మండలంలోని మీట్యా తండా పరిధి మర్రికుంట తండా కు చెందిన మాజీ ఉపసర్పంచ్ భూక్య రాములు మంగమ్మ వాలి దంపతుల కుమారుడు జి-మార్ట్ ప్రొప్రైటర్ రాజు వివాహం కొత్త తండాలో బుధవారం ఘనంగా జరిగింది. దీనికి మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ హాజరై వధూవరులైన భూక్యరాజు-అనూష లను శతమానం భవతి అంటూ ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్,మద్దెల సుధాకర్ గౌడ్,బానోతు రమేష్,గుగులోతు రవి నాయక్, భూక్య వెంకన్న, బానోతు రవి,బానోతు బాలు, భూక్య ప్రభాకర్,గుగులోతు సుమన్, మోహన్,రవి తదితరులు పాల్గొన్నారు.

## టీ పాస్ పెట్టుబడి రాయితీలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి :కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మార్చ్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):తెలంగాణ టీ ప్రైడ్, టీ పాస్ పెట్టుబడి రాయితీలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా పెట్టుబడుల ఉన్నతీకరణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు టీజి ఐ - పాస్ క్రింద 1370 దరఖాస్తులు రాగా, పరిశీలించి 1327 దరఖాస్తులను ఆయా శాఖల ద్వారా పరిశీలించగా 1128 దరఖాస్తులు పరిశీలించి ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ తెలిపారు. టీ ప్రైడ్ పథకం క్రింద 12 మంది ఎస్సీ లబ్ధిదారులకు 34,68,551 రూ. లు, నలుగురు ఎస్టీ లకు రు. 11,59,319 లు పెట్టుబడి రాయితీ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.లాలు నాయక్, ఎల్ డి ఏం రవికాంత్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రావణ్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన





గుండాల, తెలంగాణ పత్రిక:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ ఎస్ టి) ఎన్జీవో ఆధ్వర్యంలో బ్యాంకులపై సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ టి కౌన్సిలర్ పురుగుల మల్లేష్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న ప్రతి ఖాతాదారుడు పీఎం జె జె బి వై,పీఎం ఎస్ బి వై,సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన మొదలైనవి బ్యాంకుల ద్వారా లబ్ధి పొందాలన్నారు. అలాగే ఆన్లైన్ మెసేజ్ లు వస్తుంటాయని అధిక వడ్డీకి ఆశపడితే సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియపరచరాదని ఓటీపీలు ఏ బ్యాంకు అధికారి కూడా ఫోన్లో అడగరు కాబట్టి ఎవరికీ చెప్పకూడదు ఒకవేళ సైబర్ నేరాల బారిన పడితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలియ పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నోముల ప్రవీణ్, వివోఏ హైమావతి,మహిళా సంఘం అధ్యక్షురాలు ఆగమ్మ, కళాజాత సభ్యులు విజయ్,మహిళా సంఘం సభ్యురాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి గురువులకు పేరు తేవాలి

ఎల్లారెడ్డి, మార్చ్5,(తెలంగాణ పత్రిక)కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల ఆదర్శ పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆదర్శ పాఠశాల అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులుక్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయ లు సాధించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. అనంతరం విద్యార్థు లు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, డీఈఓ రాజు,ఎంఈఓ యోసేఫ్, ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలలో మాల్ ప్రాక్టీస్కు తావివ్వకూడదు :కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , మార్చే 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా , మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన పరీక్షలో 9230 మంది విద్యార్థులకు గాను 8863 మంది విద్యార్థులు హాజరయ్యారని, 347 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7786 మందికి గాను 7555 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1444 మంది విద్యార్థులకు గాను 1308 మంది హాజరు కాగా, 116 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు పంపించే సమయంలో ప్రతీ విద్యార్థిని



తప్పనిసరిగా పరిశీలించి పంపించాలని తెలిపారు. గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కూడా అనుమతించ కూడదని తెలిపారు. అనధికార వ్యక్తులను లోనికి పంపించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి షేక్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య మృతి

### నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్ మార్చి5( తెలంగాణ పత్రిక)సిపిఐ, ఏఐటీయూసీ అనుబంధ భావన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మొండయ్య (55) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు వున్నారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల హక్కులు, సంక్షేమంకోసం మొండయ్య యెనలేని కృషి చేశారని, అయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో పాలుగోన్నా నాయకులు గుంటీ రాజయ్య, లాల్ మియా, చాతిరి రమణయ్య, పితాని జయ ప్రకాష్, బైరి శ్యామ్ నారాయణ, ఎరుకొండ రమేష్,అనుమాల రాజు, అనుమాల రవి,సంకినేని నర్సింహా,అల్లిక వీరయ్య, దాసారపు శివ, రావూరి వెంకట్రావు, సూరం



రాము, చెక్క కోటేశ్వరరావు, గుంటీ మల్లయ్య, పాలకుర్తి సుబ్బారావు, తాటిపర్తి ఆనందరావు, బొద్దుల ఉమా శంకర్, కొరదాల వెంకట్రావు, మాదాసు చంటి, రహీమ్ (రామ్ )మీడిదొడ్డి చిరంజీవి, బియ్యాని లక్ష్మి నారాయణ, ముత్యాల చందర్, దాసరి శ్రీను, దాసరి సత్యం, గోపాల్, బాబురావు, కొప్పర్తి దాసు తదితరులు వున్నారు.

# ఇల్లందు నియోజకవర్గం స్థాయిలో తుడుందెబ్బ అత్యవసర సమావేశం

### - ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకత్వం హాజరు.

### - అల్లెం కోటి , తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,



కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా .ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు ఎక్సైజ్ సీఐ కొంతమంది బడా బాబులకు సహకరిస్తూ ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తూ కోట్లాది రూపాయలు మద్యం మాఫియాదారులకు పోయే విధంగా సహకరిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది రాజకీయ పలుకుబడితో , ఆర్థిక బలంతో సిండికేట్ గా ఏర్పడి ఆదివాసీ చట్టాలకు తూట్లుపొడుస్తూన్నారని, ఏజన్సీ చట్టాల ప్రకారంగా ఆదివాసీల పేరు మీద ఉన్న వైన్ షాపులలో ఏ ఒక్క ఆదివాసీ కూడా కౌంటర్లు లో ఉండరని అంత గిరిజనేతరులు ఉంటూ ఇటు ప్రభుత్వాన్ని ఆదివాసీలను మోసం చేస్తూన్నారని ఆరోపించారు. ఇట్లా అక్రమ మద్యం వ్యాపారంపై స్థానిక ఇల్లందు సీఐ గారికి ఫోన్ ద్వారా పిర్యాదు చేసిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మద్యం సిండికేట్ వ్యాపారులు ఆదివాసీల ప్రాణాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ,, మైనార్టీ,వర్గాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. అలాగే బెల్ట్ షాప్ లు , సిండికేట్ వ్యాపారస్తులు ఏర్పాటు చేసి గుడి, బడి, ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో కిరణ దూకాణలలో సహా ప్రభుత్వ మద్యం పాలసీని ఉల్లంఘిస్తూ వీల్లకున్న పలుకుబడితో వివిధ డిపార్మెంటులను మేనేజ్ చేస్తూ కోట్లాది రూ./- దండుకొంటూ టాక్స్ లు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని పేర్కొన్నారు. ఈ యొక్క అక్రమ దందాల వ్యవహారాన్ని ఇల్లందు ఎక్సైజ్ ఎస్ఐ, సీఐలు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ , పీవో ఐటీడీఏ భద్రాచలం, జిల్లా కలెక్టర్ , హైదరాబాద్ నందు రాష్ట్ర స్థాయి అధికారులకు పిర్యాదు చేస్తామని చెప్పారు. న్యాయం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడానికైన వెనుకడబోదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. దబ్బకట్ల సుమన్, ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్( ఏ ఎల్ ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు, తాటి మధు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ మాట్లాడడం విడ్డూరం

### - నీవు ఓల్డ్ సిటీకే ముఖ్యమంత్రివా..?- ఓర్వలేకే కిషన్ రెడ్డిపై ఆరోపణలు

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ విమర్శలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-5 ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ బీజేపీ గురించి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రంజాన్ ఉందని పదోతరగతి పరీక్షల సమయాన్ని మార్చడం తగదని,నీరు తెలంగాణకు ముఖ్యమంత్రివా..? లేక ఓల్డ్ సిటీకా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేత కాదు కానీ డైవర్స్ పాలిటిక్స్ చేయడంలో మాస్టర్స్ పూర్తి చేసారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేసే చేతకాక ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి డైవర్స్ పాలిటిక్స్ చేయడం అలవాటైపోయిందన్నారు. ఎస్ఎల్ బీసీ ఘటన, రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య, ప్రజల తిరుగుబాటు, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు, బిజెపి ఎదుగుదల ఓర్వలేక కిషన్ రెడ్డి మీదవిషయంచిమ్ముతున్నారని ఆరోపించారు. రంజాన్ కోసం పరీక్షల టైమింగ్స్ మారిన రేవంత్ ను ప్రజలు మార్చే రోజులు దగ్గరలోనే



ఉన్నాయన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ధర్మారం గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ వీధి నాటకం



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :అంతరించిపోతున్న కళలను కండ్లకు కట్టినట్టుగా చూపిస్తున్న ధర్మారం గ్రామంలో నల్ల పోచమ్మ వీధి నాటకం ప్రదర్శించారు. గ్రామంలో ఆదివారం నాడు నల్ల పోచమ్మకు బోనాలు సమర్పించి పండుగను ప్రతి సంవత్సరం గ్రామస్తులు జరుపుకుంటారు. నల్ల పోచమ్మ వీధి నాటకాన్ని తిలకించడానికి ఆయా గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చారు. ప్రస్తుత కాలంలో ఇలాంటి కళ ప్రదర్శనలు బాగున్నాయని పలువురు కొనియాడారు.

## ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ ఐటిఐ కాలేజ్. రాత్రి సమయంలో వ్యభిచారి గృహంగా మారింది.




కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని, చుంచుపల్లి తండా పరిధిలోగల ప్రభుత్వ భూముల యందు నిర్మించి, ఉన్న బిల్డింగ్ ప్రారంభానికి నోచుకోక అనేక అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. ఇకనైనా స్పందించి అధికారులు ప్రారంభమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని. లేని పక్షంలో సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని చుంచుపల్లి తండా ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఆల్ దబెస్ట్

### కాంచనపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 5. మీడియాతో మాట్లా డుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యార్థులకు ఆల్ ది బెస్ట్.. ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధపడిన సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరుకుంటున్న కంచన పెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు మొదటి రోజు పరీక్ష నుంచి చివరి రోజు పరీక్ష వరకు, ఒత్తిడులకు లోను కాకుండా మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థి విద్యార్థిరాల్లు పరీక్షలు బాగా వ్రాసి మంచి మార్కులు సాధించి కన్న తల్లిదండ్రులకు, సొంత గ్రామనికి చదివిని కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, వారు కోరారు,.

## (ఎమ్మెల్యే) కోటా ఎమ్మెల్సీ టికెట్ ఎడవల్లి కృష్ణ కే ఇవ్వాలి.

### కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి బీసీ నాయకుడు వెలిశాల రమేష్ డిమాండ్.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని, అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీ నందు, ముఖ్య కార్యకర్తల సమావేశంలో లక్ష్మీదేవి పల్లి బీసీ నాయకుడు వెలిశాల రమేష్ మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, పార్టీని ముందుండి నడిపించిన నాయకుడు ఎడవల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపునిచ్చిన గాని, తూచా తప్పకుండా, ఆనాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో, 50వేల సభ్యత్వాలు చేర్పించి, 10 లక్షలు ఇన్సూరెన్స్ డబ్బులు సొంతగా ఇన్సూరెన్స్ చేర్పించి, రేవంత్ రెడ్డికి చెక్కు రూపంలో అందజేయడం జరిగింది, ఆనాడు రేవంత్ రెడ్డి నేను ఉన్న నువ్వు పని చేసుకో మనీ ఆనాడే చెప్పినాడు, కొన్ని పరిణామాల వల్ల, ఇక్కడ సీటు సిపిఐ కి కేటాయించడం జరిగింది, ఆనాడు మనస్తాపం చెంది, ఇంత కష్టపడి పని చేసినా గాని, పార్టీ గుర్తించి టికెట్ ఇవ్వలేదని, మనోవేదనతో పార్టీ మారటం జరిగింది, తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, రేవంత్ రెడ్డి మళ్లీ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, ఆనాటి నుండి ఈనాటి వరకు, బీసీ నాయకులు మున్నూరు కాపు ముద్దుబిడ్డ కొత్తగూడెం నియోజకవర్గంలో, కార్యకర్తలను కాపాడుకుంటూ, నాయకులను కాపాడుకుంటూ, పీసీసీ ఏపీ ఇచ్చిన గాని, సమర్థవర్ధంగా, పని చేసిన వ్యక్తి బీసీ నాయకుడు మున్నూరు కాపు ముద్దుబిడ్డ, ఎడ వల్లి కృష్ణ, అలాంటి వ్యక్తికి, (ఎమ్మెల్యే కోటా ) ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి, సట్టా సభలకు తీసుకుపోవాలని, కొత్తగూడెం నియోజకవర్గ కార్యకర్తలు, కోరుకుంటున్నారు, ఇకనైనా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి, ఆయనకు టికెట్ కేటాయించాలని, కొత్తగూడెం నియోజకవర్గంలో, పార్టీ అధికారంలో ఉండి కూడా, ఇక్కడ ఇన్చార్జి కూడా లేకపోవడం చాలా దురదృష్టకరం, అయినా గాని పార్టీ పునర్ ఆలోచించి, కొత్తగూడెం నియోజకవర్గం లో పార్టీ, ఉన్నదంటే అది ఎడవల్లి కృష్ణ, కృషి ఫలితమేనని, ఈ నియోజకవర్గంలో చిన్న పిల్లగాడు నుంచి, ఏ ఊరునడిగినా గాని, ఎడవల్లి కృష్ణ అని చెబుతారు, ఇప్పుడు కూడా ఆయన క్యాడర్ ఎటు పోలేదు, ఎడవల్లి నాయకత్వం లో పనిచేస్తున్నారు, ప్రజా పాలన ప్రభుత్వం, ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను, ప్రజల్లోకి తీసుకుపోయేందుకు, ఆయన నడుం కట్టుకొని, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజలకు ఏ అవసరం వచ్చినా, కార్యకర్తకు ఏమి కావాలన్నా, ఆయన ముందుండి నడిపించే వ్యక్తి ఎడవల్లి కృష్ణ, అంటారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో, ఎడవెల్లి నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు, ఆయన ఎనలేని కృషి చేస్తున్నారు, ఆయనకు ఎమ్మెల్సీ కోట ఎమ్మెల్సీ టిక్కెట్ రావాలని, నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు నాయకులు, ఎదురుచూస్తున్నారు.

# మంత్రి ఉత్తమ్‌కు అనుంగ శిష్యుడు...



### - మంచ్యతండా గిరిజనుల అభివృద్ధే తన లక్ష్యం

మఠంపల్లి, మార్చి 5,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యతండా కు చెందిన మాలోతు బాబు నాయక్ రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లై మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వీరాభిమాని అంతేకాక అనుంగ శిష్యుడు మంత్రి ని ఆదర్శంగా తీసుకొని తండా సమస్యలపై, రైతు సమస్యలపై స్పందిస్తూ తన స్వంతఖర్చులతో సమస్యల పరిష్కారంకోసం తనదైన శైలిలో స్పందించి వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రామిస్తున్న మాలోతు బాబు నాయక్ ను మంత్రి ఉత్తమ్ అభినందిస్తున్న విషయం తెలుసుకున్న తండా వాసులు బాబు నాయక్ సేవలు చూస్తున్న ప్రజలు నాయకుడంటే ఇలా ఉండాలి అంటూ మాలోత్ బాబు నాయక్ ను అభినందిస్తున్నారు.

# ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

### - అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.

ఏటూరునాగారం(ములుగు) మార్చి5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్:జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా



వర్కర్ లను నియమించాలన్నారు.పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు.అదేవిదంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు .పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిష్నల్ ఎస్.పి. సదానందం, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్ టి ఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా గోదాములను తనిఖీ చేసిన జిల్లా అధికారులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 5 కథలాపూర్ మండలం భూషణరావుపేటలో ప్రాథమిక వైఎస్ఆర్ సహకార సంఘం గోదాంలో ఉన్న యూరియా నిల్వలను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు గోదాంలోని రికార్డులను పరిశీలించి యూరియా బస్తాలు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు వారి వెంట ఏవో యోగిత, సీఈఓ అరుణ్, ఏఈఓ హరీష్ లు ఉన్నారు



# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి, మార్చి 5(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు బుధవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.

# పోలీస్ కుటుంబాలకు ఉచిత కంటి వైద్య పరిక్షలు :పోలీస్ కమిషనర్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 5): వాసన్ ఐ కెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్షల వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బుధవారం రెండు వందల మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి ఆరోగ్యవంతమైన కంటి చూపు కోసం ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ కంటి చూపును మెరుగుపరచుకోవడం, అలాగే కంటి చూపు సరిగా లేని వారికి రాయితీలో శస్త్ర చికిత్సలు, కళ్ళజోళ్ళను పంపిణీ చెయ్యడం జరుగుతుందని అన్నారు. ఈనెల 12 వ తేది వరకు పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వైద్య నిపుణులు అందుబాటులో వుంటారని,వివిధ రకాల కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,డాక్టర్ శివరామ్, రాజేష్, జితేందర్, అప్సర్,సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు






### - ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా మార్చి 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):సి.వి.రామన్ ట్యాలెంట్ స్కూల్ ఆధ్వర్యములో అలరించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన. ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సి. విరామన్ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్.మురళీధర్ ఆధ్వర్యములో నిర్వహించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి, వైద్య విజ్ఞాన ప్రదర్శన ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శనలు తిలకించారు. తెలంగాణ సంస్కృతులను, వృత్తి నైపుణ్యాలను, ఆధునిక కాలంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను విద్యార్థులు కన్నులకు కట్టినట్లు రూపొందించారు. విద్యార్థుల సృజనాత్మకతను చూసి మాజీ మంత్రి మురిసిపోయారు. శ్రద్ధగా ప్రదర్శన చూసి వివిధ విభాగాలలో విద్యార్థులు రూపొందించిన అంశాలును చూసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారు అని కొనియాడారు, ఇంత గొప్పగా వైద్య విజ్ఞాన ప్రదర్శన నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్, నందిమల్ల.అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కంచ.రవి, శివ లక్ష్మణ్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్, డాక్టర్ శారద, డాక్టర్.హరికృష్ణ, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్.సిద్ధార్థ, డాక్టర్.మౌనిక, సత్తార్, నవీన్ కుమార్, షబానా, జనజ్వాల. రాధాకృష్ణ, గంధం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి...





### - అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.

ఏటూరునాగారం(ములుగు) మార్చి5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటి మార్కెట్ వాల్యూ ప్రకారమే ఫీజు ఉంటుందని, మార్చి 31 లోపున ఫీజు చెల్లించే వారికి 25% తగ్గింపు వర్తిస్తుంది అని ఇది మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితి రాజ్ అధికారులు సమన్వయం చేసుకుని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీలు, ఆర్ ఐ లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు...

### - పరీక్షా కేంద్రాలకు తరలి వెలుతున్న సిఎస్ డివోలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 05(తెలంగాణ పత్రిక ): ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైనాయి.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్లో స్ట్రాంగ్ రూమ్ నుంచి 13 సెంటర్లకు సంబంధించిన చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పేపర్ కస్టోడియన్లు నుంచి ప్రశ్నాపత్రాలు మొదటి సంవత్సరానికి సంబంధించినవి తీసుకోవడం జరిగింది. ఈ ప్రశ్నాపత్రాలను తీసుకొని సంబంధిత పరీక్ష కేంద్రాలకు క్లోజ్డ్ వెహికిల్ ద్వారా తరలించడం జరిగింది. సూర్యాపేట జిల్లా డిఐఈఓ భాను నాయక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సాంగ్ రూమును సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని సిఎస్ మరియు డివోలను ఆదేశించారు. ఇలాంటి పొరపాటు జరిగిన తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సైదులు,డిఇసి సభ్యులు కృష్ణయ్య, లక్ష్మయ్య, 13 పరీక్షా కేంద్రాల సిఎస్లు, డివోలు, కస్టోడియన్లు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు..

### - ఆశ్చర్యపరిచిన విద్యార్థుల ప్రదర్శనలు

వేములవాడ మార్చి 5 తెలంగాణ దినపత్రికవేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ( సరస్వతి బ్లాక్ )లో ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వైజ్ఞానిక ప్రదర్శనను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని, తమ సృజనాత్మకతను, శాస్త్ర విద్యపై ఆసక్తిని చాటుకున్నారు. విద్యార్థులు వివిధ శాస్త్రీయ ప్రాజెక్టులను తయారు చేసి, వాటి వెనుక ఉన్న సూత్రాలను వివరించడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించేందుకు స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా శ్రద్ధ వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ, పట్టణ ప్రముఖ రైతులు పద్మలత దంపతులు, పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ హాజరై, విద్యార్థులను ప్రోత్సహించారు. పట్టణంలోని వివిధ పాఠశాలాల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శించి ప్రయోగాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సైన్స్ ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్రపరమైన అవగాహన పెంచి, భవిష్యత్ పరిశోధనలకు ప్రేరణనిచ్చేలా సాగిందని పలువురు అభిప్రాయపడ్డారు.



# కలెక్టరేట్ లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 5): కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం, మార్చి - 05:కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## బడంపేట శ్రీ రాచన్నస్వామి వారిని దర్శించుకున్న వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 5) టి ఎస్ ఎస్ సిసీడీసీ (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం ఈ రోజు కోహిర్ మండలం బడంపెట శ్రీ రాచన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అంతకు ముందు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికినారు పూజల అనంతరం శాలువాలు కప్పి సత్కరించటం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయకులు జి నర్సింలు పి జి ఈశ్వర్ ఈశ్వరప్ప ఆలయ కమిటీ మాజీ చెర్మెన్ శివరాజ్ స్వామి చెంగల్ జైపాల్ శివమూర్తి సుదర్శన్ రెడ్డి సి యం అశోక్ రెడ్డి యస్ రవి దిలీప్ ఈ ఓ శివరుద్రప్ప తదితరులు ఉన్నారు

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 5 (తెలంగాణ పత్రిక)సోనియా గాంధీ నగర్ ఫేస్-3 అధ్యక్షులు కనకయ్య ఆధ్వర్యంలో క్రిష్ణ రెడ్డి నగర్ కామన్, కుషాయిగూడ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఎమ్మెల్యే ప్రారంబించారు . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ,వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పునాదికి, శంకుస్థాపన భూమి పూజ

**- కార్యక్రమంలో పాల్గొన్న ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

ఏటూరునాగారం మార్చి5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాలమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన గ్రామ పంచాయతీ సెక్రటరీ మంజుల ఆధ్వర్యంలో ముళ్లకట్ట గ్రామ పంచాయతీ లోని రాంపూర్, ముళ్లకట్ట, గుర్రంపేట గ్రామస్తులకు 120 ఇందిరమ్మ ఇండ్లు మంజూరై పునాదికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట గ్రామపంచాయతీలోని ముళ్లకట్ట రాంపూర్ గుర్రంపేట మూడు గ్రామాలకు కలుపుకొని 120 ఇండ్లు మంజూరైనవి. నేడు ఈ గ్రామంలోని ఈసం అనురాధ, అర్రెం సుశీల ల పునాది భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.అదేవిధంగా నిరుపేదలు గత పది సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాలేదని ముల్లకట్ట గ్రామపంచాయతీకి ఏకంగా 120 ఇండ్లు మంజూరు చేయడంతో మంత్రి సీతక్క ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, మంత్రి సీతక్క కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు. సొంతింటి కల



నెరవేరిందని చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,ట్రాన్స్పోర్ట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు లక్కీ,మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్దన్, మండల ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శి సోనప కిరణ్,గ్రామ కమిటీ అధ్యక్షురాలు ఈసం ఇంద్ర, ఈసం సారయ్య, మడప ప్రవీణ్, బొగ్గం నాగేందర్,బట్టు సూరిబాబు, ఈసం రాజు, సోనప సూరిబాబు, బొగ్గం ముత్తయ్య, వావిలాల చిరంజీవి, వావిలాల సత్యం, మంతెన వెంకటేష్, తొలెం



అర్జున్, గడిగ శ్రీకాంత్, ఈసం శ్రీధర్, బొగ్గం నవీన్, మడప మంగమ్మ,మడే లక్ష్మీనారాయణ,చింత నర్సింగరావు, రాంబాబు, రమేష్, సత్తమ్మ, సమ్మక్క, ప్రమీల, నర్సయ్య, నర్సక్క, కాంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ది బెస్ట్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు



రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 05 మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిబు పాటిల్ మార్చ్ 05 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే సంగారెడ్డి జిల్లా విద్యార్థిని, విద్యార్థులకు మాజీ కమిటీ డైరెక్టర్ మహిబ్ పాటిల్ ఆల్ ది బెస్ట్ చెప్పారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మ తల్లి తండ్రులకు, మీ అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు

# దోమల నివారణకు అన్ని చర్యలు చేపడతాం

**- ఎమ్మెల్యే బండారి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 5(తెలంగాణ పత్రిక)దోమల నివారణ కు అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్లోని హైకోర్టు కాలనీలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ చెరువులో వేసే కార్యక్రమం మరియు డ్రోన్ తో చెరువులో దోమల నివారణ కు స్ప్రే చేయించే కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గుర్రపు డెక్క చెత్త కారణంగా విపరీతంగా పెరిగిన దోమల వల్ల బస్తి మరియు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని.బుధవారం ఎంటమాలజీ అధికారులతో పర్యవేక్షించి, గుర్రపు డెక్క తీయడంతో పాటు ఆయిల్ బాల్స్ ను డ్రోన్ ద్వారా దోమల నివారణకు రసాయనాల పిచికారి చేయడం జరుగుతుందని అన్నారు,లార్వా పెరుగుదల దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగినది అని ఆయన అన్నారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఉప్పల్



నియోజకవర్గం లోని అన్ని చెరువులలో గుర్రపు డెక్కన్ తొలగించాలని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడిన ప్రతిఫలమే ఈరోజు ప్రతి చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించే ప్రక్రియ నిరంతరం జరుగుతుందని అన్నారు. చిల్కానగర్ డివిజన్ ప్రజల తరపున ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఎల్బీనగర్ జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ రజని, ఏ ఈ



నరేష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి ,వి బి నరసింహ ,కోకొండ జగన్ , ,చేర్యాల శ్రీనివాస్ ,ఎండి మహమ్మద్ ,మాస శేఖర్,అలిబిలి మహేందర్, సకినాల ప్రసాద్, ముధం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, ఎండీ షఫీ , బాలేందర్, సుందర్, నర్సింగ్ నేత ,శ్యామ్ , జిల్లాల ప్రవీణ్, మార్క శీను ,ఆటో బాలు, మహిళా నాయకురాలు ,సైనాజ్, సత్యవతి, శారద, తదితరులు పాల్గొన్నారు

## సంవత్సరిక కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన




మందమర్రి టౌన్ మార్చి05 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ 14 వ వార్డు అధ్యక్షుడు అందే శ్రీకాంత్,తండ్రి సంవత్సరిక కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన మందమర్రి పట్టణ, అన్ని పార్టీ నాయకులు

# నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు



**- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 5 (తెలంగాణ పత్రిక )వేసవిలోనూ నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ముందుస్తుగా కావాల్సిన ఏర్పాట్లను చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.డివిజన్ పరిధిలోని కాలనీలలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నట్టుగా చెప్పారు. బుధవారం ఉప్పల్ డివిజన్ లో 100కేవీ విద్యుత్ ట్రాన్సుఫార్మర్ ను కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ ప్రారంభించారు. సరఫరాను ప్రారంభించి మాట్లాడారు.ఎన్నో ఏళ్ళుగా సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరాతో తీవ్ర అసౌకర్యానికి గురైతున్న ఉప్పల్ హిల్స్



వాసులకు కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో 100కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్ గోవింద్ కుమార్ స్వామి ,అబ్బయ్య ,తుమ్మల దేవి రెడ్డి ,గురిగి సత్తయ్య తొంట శ్రీనివాస్ రెడ్డి .సుధాకర్ రెడ్డి టి విజయ్ సింగ్ .ఎస్ రామస్వామి డి యాదగిరి ఏం మురళి. టి మల్లేష్. కే మధు. రాము. కే బీరయ్య . ఏం రాములు, మహేష్, లావణ్య, సరిత, సుమ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

వనపర్తి జిల్లా మార్చి 05 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): వనపర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు సంబంధించిన 11 మంది లబ్ధిదారులకు రెండు లక్షల ముప్పై వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, జానంపేట నాగరాజు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నీరు పేద కుటుంబంకు ఆర్థిక సహాయం



మంగపేట,మార్చి 05(తెలంగాణ పత్రిక) మంగపేట మండలం రమ ణక్కపేటలో నీరు పేద కు టుంబంకు చెందిన తెల రమణ (45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా నీరు పేద కుటుంబం కావడంతో వారి ఆర్థిక పరిస్థితిని స్థానికులు శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ నాగ ర మేష్ కు తెలపడంతో బుధవారం జరిగే దశ దిన కర్మలకు సహృదయంతో ఆర్థిక సహాయంను ట్రస్ట్ సభ్యుల ద్వారా అందజే పించారు.ఈ కార్యక్రమం లో జానపట్ల జయరాజు, మం చాలనాగేంద్ర కుమార్,కాపుల నాగేశ్వరావు,బాణపల్లి మధు,మంచాల వెంకన్న, గుండామల్ల నరసిం హ రావు,బాబు,మణి కంఠ,మహిళాలు రాధ, వెంటక నర్సమ్మ,రాధా, పూలమ్మ,పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం టౌన్ మార్చి 5( తెలంగాణ పత్రిక) బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా లక్ష్మీదేవిపల్లిలోని నలంద జూనియర్ కళాశాల నందు గల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మానాలను పరిశీలించిన కలెక్టర్



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 5కథలాపూర్ మండలంలోని పోసానిపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మంగళవారం కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన వారికి మొదటి దశ బేస్మెంట్ లెవెల్ లో ఒక్క లక్ష రూపాయలు గోడల నిర్మాణం దశలో లక్ష రూపాయలు స్లాబ్ దశలో రెండు లక్షల రూపాయలు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని కలర్ వేసిన తర్వాత లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి వస్తాయని తెలిపారు ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు

# కన్యాదానం విశిష్టత...




వివాహకాండలో కీలక ఘట్టం కన్యాదానం. నిజానికి వివాహమంటేనే కన్యాదానం. కన్యాదానం కూడా ఒక రకమైన దానమే అయినా ఇది విభిన్నమైనది మరియు విశిష్టమైనది. సంతానార్థం, త్రిధర్మ రక్షణార్థం కన్యాదానం చేస్తారు. ఒక్కో యుగంలో ఒక్కో ధర్మానికి ప్రాముఖ్యతనిచ్చింది. కృతయుగంలో తపస్సుకు, త్రేతాయుగంలో జ్ఞానానికి, ద్వాపరయుగంలో యజ్ఞాలకి, కలియుగంలో దానానికి విశిష్ట స్థానం కల్పించింది. ఇది స్పష్టంగా పద్మపురాణంలో చెప్పబడి ఉన్నది.మొత్తం 16 రకాల దానాలు చెప్పబడ్డాయి. వాటిలో నాలుగు దానాలు మరింత విసిష్టమైనవి. అవి కన్యాదానం, గోదానం, భూదానం మరియు విద్యాదానం. వీటిని చతుర్విధ దానాలంటారుభూదానంలో భూమి మీదనో, గోదానంలో గోవు మీదనో గల అన్ని హక్కులనూ దానం పుచ్చుకున్నవారికి ఇచ్చి వేస్తారు. వారు వాటిని అనుభవించవచ్చు. ఇంకొకరికి ఇవ్వవచ్చు. ఏమైనా చేసుకోవచ్చు. కన్యాదానం వాటికి భిన్నమైనది. వధువు యొక్క సర్వబాధ్యతలను మరి ఒకరికి బదిలీ చేయడానికి, కన్యాదాన ఉద్దేశ్యం ఇంత దాకా ఆమె పోషణ, రక్షణ, సంతోషం, ఓదార్పు, ప్రోత్సాహం, అన్నీ తల్లిదండ్రుల బాధ్యతలు. ఇకపై ఆమె భర్తకు, అత్తవారింటికి మార్చబడతాయి. వివాహం అనేది ద్వైపాక్షిక ఒప్పందం. దాన్ని దైవసాక్షిగా, అగ్నిసాక్షిగా, మనస్సాక్షిగా అంగీకరించాలి, గౌరవించాలి, అనుసరించాలి. ఇవి వధూవరులకి కాదు, వారి కుటుంబీకులకు వర్తిస్తుంది.కన్యాదానకాండ లక్ష్యం ఒక్కటే. పుట్టింట్లో లభించిన ప్రేమాభిమానాలు, రక్షణ, ప్రోత్సాహకాలూ అత్తింట్లోనూ నిరాటంకంగా లభించాలన్నదే దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ ఘట్టం అత్తవారింట్లో కలిసిపోవడానికి, సర్దుకుపోవడానికి మానసికంగా సంసిద్ధపరుస్తుంది. భరోసా కల్పిస్తుంది. ధైర్యస్థైర్యాలనిస్తుంది. వరుని కాళ్ళు కడిగి కన్యాదాత శచీదేవిని పూజించి కన్యాదానం చేస్తాడు. వధూవరుల మధ్య తెరను సుమూహూర్తం వరకు అలానే ఉంచి కన్యాదానం చేస్తూ, నాకు బ్రహ్మలోకం సిద్ధించే నిమిత్తం సువర్ణ సంపన్నురాలైన ఈ కన్యను విష్ణుస్వరూపుడైన నీకు ఇస్తున్నాను. నా పితరులు తరించడానికి ఈ కన్యను దానం చేస్తున్నాను. భగవంతుడు, పంచభూతాలు, సర్వదేవతలు సాక్షులగుదురుగాక. సాధుశీలమైన, అలంకరింపబడిన ఈ కన్యను ధర్మ, కామార్ధ సిద్ధి కలిగే నిమిత్తము మంచి శీలం కలిగిన, బుద్ధిమంతుడవైన నీకు దానం చేస్తున్నాను, అంటూ చతుర్ధీవిభక్తి వేయకుండా కన్యాదాత దానం చేస్తాడు.సాక్షాత్ విష్ణుస్వరూపుడైన అల్లుడి పాదాలు కడిగి కన్యాదానం చేసేటప్పుడు కూడా ఎలా పడితే అలా దానం చేయడు కన్యాదాత. వరుడి దగ్గర నుండి కొన్ని ప్రమాణాలు అడుగుతాడు. మరి ఇన్ని సంవత్సరాలు అల్లారుముద్దుగా పెంచుకున్న గారాలపట్టిని, తన ఇంటి మహారాణిని, కన్యాదాత అంత సులువుగా వరుడి చేతిలో పెట్టకుండా కొన్ని ప్రమాణాలు అడుగుతాడు.

**1. నీవు ధర్మమునందు ఈమెను అతిక్రమించకూడదు అని అడిగితే, వరుడు దానికి అంగీకరిస్తాడు. ధర్మమునందు ఈమెను అతిక్రమించనని ప్రమాణం చేస్తాడు.**

**2. అర్థము నందు నీవు ఈమెను అతిక్రమించకూడదు. నీవు ఇప్పటి వరకు ఎంతైతే సంపాదించావో, ఇక ముందు సంపాదించబోయెదానికి ఈవిడ సర్వాధికారిణి. ఒప్పుకుంటావా? అని అడిగితే దానికి కూడా వరుడు అంగీకారం తెలుపుతాడు.**

**3. నీ మనసులో కామం కలిగితే నీకు మా అమ్మాయే గుర్తుకు రావాలి. నా కూతురి ద్వారానే నీవు సంతానాన్ని పొందాలి. అర్హత ఇంకొకరికి ఇవ్వడానికి వీలులేదు అనగానే, దానికి కూడా వరుడు అంగీకారం తెలుపుతాడు.**

అప్పుడు ఒక మహాద్భుతమైన కన్యాదాన ఘట్టం జరుగుతుంది. ముందుగా విష్ణుస్వరూపుడిగా ఉన్న వరుడు ఎదురుపడితే, మరి ఆయన ఆతిథ్యం ఇవ్వాలంటే అర్ఘ్యం, పాద్యం ఇవ్వాలి కదా!. దీనికంటే ముందు కన్యాదాత, వరుడు వివాహవేదికకు వచ్చే ముందే ఒక ఆసనం ఏర్పాటు చెయ్యాలి. అది దర్భాసనం అయి ఉండాలి. ఎందుకంటే విష్ణుమూర్తి వచ్చి నీ ఎదురుగా నుంచుంటే ఉచితాసనం వేసి గౌరవించాలి కదా! మరి దర్భాసనాన్ని మించిన ఉచితాసనం ఏముంటుంది కనక. అందుకని కన్యాదాత తప్పక దానిని ఏర్పాటు చేసుకోవాలి.కాళ్ళు కడిగేటప్పుడు కూడా ముందుగా కుడికాలుని ఉంచితే, తనకు కాబోయే మామగారు, అత్తగారు మరచెంబుతో సన్నటి ధారతో నీటిని పోస్తుంటే, మామగారు బహుజాగ్రత్తగా రెండు చేతులతో ఆ పాదాలను కడుగుతాడు. అలాగే, దాని తరువాత ఎడమ పాదాన్ని ఉంచాలి. ఆ పాదాన్ని కూడా మామగారు అంతే ప్రీతితో కడుగుతాడు. మామగారు, అల్లుడి పాదాలు కడుగుతుంటే చాలా ఆనందంగా, వింతగా %ాప్తశీశీస్త్రతీఖజూప్తవతీ% వంక, %ఎఅవశీస్త్రతీఖజూప్తవతీ% వంక చూడడం కాదు, వరుడు చెయ్యాల్సింది. తనకంటే వయసులో పెద్దాయన తన కాళ్ళు కడుగుతున్నాడు. తాను చేసుకున్న పుణ్యం అంతా తరిగిపోతుంది. కాబట్టి, ఒక చిన్న శ్లోకం చదువుకోవాలి (మయి, మయి, యశోమాయి) అని. బ్రహ్మగార్ని అడిగితే ఆయన చెబుతాడు. ఈ విషయం వరుడి తండ్రి చెప్పుకోవాలి. కన్యాదాత చెప్పుకోలేడు కదా... బాబూ! నేను నీ కాళ్ళు కడుగుతుంటే నువ్వు అలా మెడ వేళ్ళాడేసి %ఎఅవశీస్త్రతీఖజూప్తవతీ% వంక చూడటం కాదు, ఇది చదువుకో అని చెబితే తనను తాను పొగుడుకున్నట్లు అవుతుంది అని తండ్రి చెప్పుకోవాలి. నీ పుణ్యం ఎగిరిపోతుందిరా...నువ్వు ఇది చదువుకో అని, లేకపోతే బ్రహ్మస్థానంలో కూర్చున్న బ్రహ్మగారు చెప్పాలి. మనకి ఇవేమీ అఖ?ర్లేదు, అల్లరి తప్ప. అలా అల్లుడి కాళ్ళు కడిగిన తరువాత కన్యని సాలంక్రుతకన్యాదానం చేస్తారు. ఏమి పెట్టినా, పెట్టకపోయినా ఆడపిల్లకి సాధ్యమైనంతవరకు కన్యాదానం సమయంలో వడ్డాణము, చెవికి తాటంకాలు, ముక్కుపుడక పెట్టి కన్యాదానం చెయ్యాలి.మరి, అందరి ఆడపిల్లల తండ్రులకి అంత ఆర్థిక పరమైన శక్తి ఉండదు కదా! మన సనాతన ధర్మము, శాస్త్రము ఎంతో ఉత్తమమైనటువంటివి. నీవు ఊరంతా అప్పులు చేసి ఇవన్నీ పెట్టాల్సిందే అని చెప్పదు. మనకి తరుణోపాయం తెలియచేస్తుంది. పైగా, కన్యాదానం అనేది చాలా పెద్ద దానం. అందుకే కదా ఆడపిల్లలు లేనివారు కన్యాదానం చెయ్యాలని ఉవ్విళ్ళూరేది. అందుకే కన్యాదానంకంటే ముందు కన్యాదాత దశదానాలు చెయ్యాలి. మరి అంత శక్తి లేనివారు కన్యాదానం చేసే ముందు వధువు చేతిలో పూర్ణఫలం, కొబ్బరిబోండాం పెడతారు. దానిమీద గుమ్మడిపండు, దానిపైన మంచి గంధపు చెక్క పెట్టి కన్యాదానం చేస్తే, కన్యాదాత దశదానాలు చేసి సాలంక్రుతకన్యాదానం చేసినట్లే. ఈ పూర్ణ ఫలంతో ఉన్న అమ్మాయి చేతిని అబ్బాయి దోసిట్లో పెట్టి సన్నటి నీటి ధారతో ప్రక్కన భార్య పోస్తుండగా కన్యాదాత కన్యాదానం చేస్తాడు. సామాన్యంగా భార్య, భర్తకి ఎడమ చేతి ప్రక్కన కూర్చుంటుంది. కాని, కొన్ని విశేష క్రతువులు చేసేటప్పుడు భార్యాస్థానం మారిపోతుంది. ఆవిడ ఆ సమయంలో కుడివైపుకి వస్తుంది.ఇలా కన్యాదానం జరుగుతుంది. కన్యాదానం జరిగేటప్పుడు బ్రహ్మగారు వరుడిని, వధువుని కొన్ని ప్రమాణాలు చెయ్యమని దానికి అగ్ని, వాయువు, ఇంద్రుడు మొదలైనవారు సాక్షులనుకుని ధర్మేచ, అర్థేచ, కామేచ, నాతిచరామి అని వారిద్దరిచేతా ప్రమాణాలు చేయిస్తాడు. వారి చేత ఈ మంత్రాలను పలికించాలి. ఇలా ఎంతో మహోన్నతమైన కన్యాదానం జరిగేటప్పుడు పితృదేవతలు కూడా తన కొడుకు లేక మనవడు కడుగుతున్న శ్రీ మహావిష్ణువు యొక్క పాదాలని చూసి వారు పితృదేవతా స్థానంలో ఉండి కన్యాదానం చేస్తున్నవారిని, వధూవరులను ఆశీర్వదిస్తారు.మన వివాహకాండ ఎంతో మహోన్నతమైనది. అంతటి ఉత్తమమైనది కాబట్టే పాశ్చాత్య దేశాలు కూడా మన వివాహ సంస్కృతిని చూసి చేతులెత్తి నమస్కరిస్తున్నాయి. ఈ వివాహ సంస్కృతిని మన సనాతనధర్మం ఎలా చెప్పిందో అలా ఆచరిస్తూ, ఇంతే పదిలంగా ముందు తరాలకు అందించాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరిపైనా ఉంది. కాబట్టి, మనందరం వీటి గురించి తెలుసుకుంటూ పదిమందికి ఈ విషయములను తెలియచేస్తూ మన సంస్కృతి, సాంప్రదాయాలపట్ల ఆసక్తిని పెంచే దిశతో అందరం పయనిద్దాం.



సేకరణ ఎస్.ప్రభాకర్ రిటైర్డ్ ఎంఈఓ..

# తాపీ మేస్త్రీ సంఘం నుంచి బండి సదానందం యాదవ్ గౌరవాధ్యక్షుడిగా నియామకం

మందమర్రి టౌన్ మార్చి 05 (తెలంగాణ పత్రిక)ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకి అభినందనలు తాపీ మేస్త్రీ సంఘంతాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ సేవలను ప్రశంసించారు. ప్రజల సంక్షేమానికి వారు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని సంఘం ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్‌ను సంఘ గౌరవాధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించారు.అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, ఎంపీ కృషిసభలో పాల్గొన్న సంఘ సభ్యులు మాట్లాడుతూ, వివేక్ వెంకటస్వామి, వంశీ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా అనేక చర్యలు తీసుకుంటున్నారని, వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు.సంఘానికి కొత్త నాయకత్వంగౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, తాపీ మేస్త్రీల సంక్షేమం కోసం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో కార్మికుల హక్కులు, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



# అఖిలభారత వడ్డెర సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

**- మండల అధ్యక్షులుగా శివరాత్రి సతీష్**

కొత్తగూడెం టౌన్ మార్చి 5( తెలంగాణ పత్రిక)అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ రాష్ట్ర అధ్యక్షులు వేముల లక్ష్మణ గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ రావు గారు జాతీయ మహిళా అధ్యక్షురాలు తిరుమల దేవి గారు ఆదేశాల అనుసారం ఈ రాష్ట్రంలో ఉన్న వడ్డెర ప్రజలను ఎస్టిలో చేర్పించుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య గారి సమక్షంలో కొత్తగూడెం మండలం అండ్ టౌన్ అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది మండల అధ్యక్షులుగా శివరాత్రి సతీష్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎం రమేష్ మండల యూత్ అధ్యక్షునిగా ఆర్ సందీప్ ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రమణయ్య గారు మాట్లాడుతూ ఈ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వడ్డెర ప్రజలు తొమ్మిది శాతంగా ఉన్న మనకు స్వాతంత్రం రాకముందు స్వతంత్రం వచ్చిన తర్వాత పాలకులు అనగా తొక్కబడితే శ్రమజీవులుగా బతికినాము విద్య లేక ఉద్యోగాలు లేక రాజకీయాలు లేక ఆర్థిక వనరులు లేక దుర్భరంగా బతుకుతున్న మన కులస్తులను ఈ రాష్ట్రంలో ఎస్టిలో కలపాలని అందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేయడం జరిగినది 1972 పూర్వం ఎస్టీ లో ఉన్న మనలను తర్వాత బీసీలు కలిపి తీరని అన్యాయం చేశారు బ్రిటిష్ కాలంలో ఎరకలే యానాది లంబాడి వడ్డెర కులస్తులు డిఎస్టిలో కొనసాగపడినాము వారిని మాత్రం ఎస్టిలో చేర్పించి బీసీఏ గా మనల్ని ఉంచారు ఎస్టిలో చేరిన ఆ కులాలు ఇప్పుడు బాగా అభివృద్ధి చెంది వడ్డెర కులస్తులు మాత్రానికి వలస జాతికులుగా శ్రమజీవులుగా బతుకుతున్నాము కాబట్టి ఈ ప్రభుత్వాలు మనల్ని గుర్తించి మనకు కూడా ఎస్టీ జాబితాలో చేర్పించాలని అందుకు వడ్డెర ప్రజలందరూ ఐక్యమై ఏకమై ఉద్యమించాలని ఈ సందర్భంగా కొత్తగూడెంలో ఉన్న వడ్డెర ప్రజల కోరడం జరిగింది మండల టౌన్ అధ్యక్షులుగా ఎంపికైన శివరాత్రి సతీష్



మాట్లాడుతూ ఈ మండలంలో ఈ టౌన్ లో ఉన్న వడ్డెర ప్రజలందరినీ ఏకం చేసి అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం కింద వారు సమస్యల పైన పోరాడుతూ ఎస్టీలు కలిపే వరకు అన్ని విధాల ప్రయత్నం చేస్తానని ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను వే న్నంటే ఉండి ఆ సమస్యను తీరుస్తానని మాట ఇవ్వడం జరిగింది

# సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ బృందం

కొత్తగూడెం టౌన్ మార్చి5( తెలంగాణ పత్రిక) ఈ సందర్భంగా స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించుకోవడం జరిగింది..ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ ఆ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే, ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబిమించవు అని అన్నారు..అదే సందర్భంగా కాంగ్రెస్ సిపిఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సిపిఐ కి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వవలసి ఉన్నంతటికి ప్రస్తుతం ఒక స్థానం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారు..ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ



కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు....

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ నాగా సీతారాములు కు ఇవ్వాల్సిందే ...

## - ఆయనకు టికెట్ ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం



కొత్తగూడెం టౌన్ మార్చి 5( తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా బీసీ లకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలకు సుపరిచితులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 2018, 2023 కొత్తగూడెం అసెంబ్లీ ఎమ్మెల్యే, ఖమ్మం పార్లమెంట్ ఆస్పిరంట్, నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా యాదవులకు, బీసీ లకు సామాజిక న్యాయం చేసినట్టు అవుతుందనే వాదన బలంగా వినిపిస్తుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వడం, వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఇప్పటికే పార్టీ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత కనపడుతుందని గత 35 సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకుని జిల్లాలో కార్యకర్తలకు అండగా ఉంటూ అన్న అంటే నేనున్నా అంటూ తన ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్న నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతుంది. ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ మొదలవుతున్న తరుణంలో అధిష్టానం నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న నిరీక్షణకు త్వరగా తెర వేసి నాగా సీతారాములుకు టికెట్ ఇవ్వాలని పలువురు సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు...

# రెండవ రోజు కొనసాగిన శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 05రాజపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు రెండో రోజు బుధవారం కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్దంగా ఘనంగా కొనసాగాయి.ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ఆరాధన సేవా కాలం నివేదన తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం సూర్యకాంత శిలా జాగ్ని ప్రజ్వలన యాగశాల ప్రవేశం శాంతి పాఠం చతుష్టానార్చన అగ్ని ప్రతిష్ట వైట్కనతేయ ఇష్టి ధ్వజారోహణము బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ మూల మంత్రమూర్తి మంత్ర హోమాలు నిత్య పూర్ణాహుతి బేరి పూజ దేవతాపానము బలిహరణ నివేదన మంగళ శాసనము తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు జరిగాయి. గురువారం శ్రీ స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవం కార్యక్రమం జరగనుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్,కూర బద్రీనాథ్, నాగిరెడ్డి,ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు బంధువులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పాల్గొన్న వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వార్షిక బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలను వైదిక కార్యక్రమ నిర్వాహకులు మంగళగిరి నవీన్ ఆచార్యులు అర్చక బృందం నిర్వహించారు.

# బాలికల ఉన్నతపాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ నిర్వహణ..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 05)- ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం. సదాశివపేట పట్టణంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి యన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తాను మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షల్లో సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి మంచి ఎక్కువమంది విద్యార్థులు 10 జీపీఏ సాధించాలని, స్టూడెంట్స్ ఏ స్థానంలో ఉన్న పాఠశాలలో చదువు చెప్పిన టీచర్స్ ను మర్చిపో వద్దని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్.ఎం జయసుధ, టీచర్స్,




సిఆర్పిలు రాజేశ్వర్,సరస్వతి, మల్లేశం మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు

చంద్రబాబునాయుడి చేతికింది మనుషులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ రాష్ట్ర నీటి సలహాదారులుగా నియమించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ రాష్ట్రానికి నీటి పారుదల కార్యదర్శిగా ఉన్న వ్యక్తిని ఈరోజు తెలంగాణకు సలహాదారుగా నియమిస్తే మనకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.ఆయన సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయకసాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని చెప్పిన వారు ఈ నీరు ఎలా వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. రంగనాయకసాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పంట ఎండిపోతుందని తాను విజ్ఞప్తి చేయగా, తన విన్నపం మేరకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేశారని తెలిపారు.

# రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 05 రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో విద్యార్థుల ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాల స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి చందా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు.స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి వివరించారు.ప్రధానోపాధ్యాయులుగా కోకట్ల మనస్వి,విద్యా శాఖ మంత్రిగా బితోజు అక్షయ, ఎమ్మెల్యేగా బల్ల ధనుష్,కలెక్టరుగా కోకట్ల అక్షయ,జిల్లా విద్యాశాఖ అధికారిగా కలకుంట్ల సహస్ర,డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా కటకం నైషిత మండల విద్యాశాఖ అధికారిగా వెంగళదాస్ మహేంద్ర ప్రసాద్, డాక్టర్లుగా సాయి ప్రణతి,అక్షర,సర్పంచిగా శివ సాయి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గా శెట్టి నవ్య శ్రీ, ఉపాధ్యాయులుగా చాగంటి శరణ్య, వడ్లకొండ భవ్య శ్రీ, భోగ వేదశ్రీ, వనం ప్రవంతి, బిందు శ్రీ, రచ్చ భవ్య శ్రీ, సాయి తేజ,హేమేశ్వర్,ప్రణవి, సాత్విక,హర్షిత,వేదశ్రీ, నందిని,భావన,సారిక,దీక్షిత, వైష్ణవి,నవదీర్ సింహ,పి ఈ టీ లుగా ఆదిత్య,సాకేత్,ఆఫీస్ సబార్డినేట్ గా మిరియాల అర్జున్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తి రెడ్డి ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కలకుంట్ల కవిత, పాఠశాల ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్ , జూకంటి కరుణాకర్ ,చింతకింది శ్రీనివాస్,కీర్తి సరిత,ఇండ్ల రామచందర్ ,అంగన్వాడీ టీచర్లు రజిత, సుజాత , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 05,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీస్కొని, వారి టిప్పర్లను, జేసీబీ ను మర్కుక్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం స్వాధీన పరుచుకున్నారు. దాడులలో దొరికిన పలువురుపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన, నిల్వ ఉంచిన, మట్టిని తొవ్వి అక్రమంగా రవాణా చేసిన చట్ట ప్రకారం చర్యలు తీస్కుంటామన్నారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక



కార్యక్రమాలపై పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా మెగా మేళా లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే






మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 5( తెలంగాణ పత్రిక )నాచారం డివిజన్ పరిధిలోని బద్ర గ్రాండ్ హోటల్ లో జరిగిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా మేళా లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో పాల్గొని ఔట్రేచ్ క్యాంపు ద్వారా లోన్ పొందిన లబ్దిదారులకు లోన్ కాపీ నీ అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన బ్యాంక్ అకౌంట్ కూడా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోనే వుంది అని ఈ బ్యాంక్ ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయి అని విద్యార్థుల లోన్ వల్ల పేద విద్యార్థులు కూడా బయటి దేశములో చదువుకునే అవకాశం వుంటుంది అని ఆయన అన్నారు.వినియోగదారులకు ఎల్లప్పుడూ వుండాలి అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ భాస్కర్ రావు రఘునాథ్ సుధాకర్ పద్నాయక్ బ్యాంక్ సిబ్బంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంరాజు సేవలు యువతకు ఆదర్శం

## - మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి
## - గజ్వేల్ మాజీ ఎంపీపీ స్వర్గీయ మల్లంరాజు విగ్రహావిష్కరణ

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 05, (తెలంగాణ పత్రిక):మల్లంరాజు సేవలు యువతకు ఆదర్శనీయమని, మల్లంరాజు మృతి కొల్లూరు గ్రామానికి కాకుండా గజ్వేల్ నియోజకవర్గంకు తీరని లోటని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మాజీ ఎంపీపీ, కొల్గూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్వర్గీయ మల్లంరాజు జన్మదినం సందర్భంగా ఆయన జన్మభూమి కొల్గూరు గ్రామంలో ఆయన విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆయన సతీమణి మల్లంసుమతి, కూతురు పూజ ఆయన తల్లి కమలమ్మలతో కలిసి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి మల్లంరాజు విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ మల్లం రాజు అందరితో కలివిడిగా ఉండేవారని ప్రజలకు అవసరం ఉన్న పనుల పైన



పట్టుబట్టి అధికారులతో మాట్లాడి సాధించుకున్నారని గుర్తు చేశారు. రాజకీయాలలో రాణించాలనుకున్న యువత మల్లం రాజును ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వర్గల్ రాంరెడ్డి, మార్కుక్ బీజేపీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, జగదేవపూర్ బీజేపీ అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, మల్లంరాజు అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గాలి మాటలు మాట్లాడితే కుదరదు..

తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. ఆయనను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేశారు. అయినప్పటికీ ఆయన ఏమాత్రం తగ్గలేదు. ఈరోజు కూడా మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి మాట్లాడుతూ... గాలి మాటలు మాట్లాడితే కుదరదని చెప్పారు. తప్పు చేసిన వాడిని కూడా క్షమించే గుణం తనదని... తనను తిట్టినా పట్టించుకోనని అన్నారు. ప్రత్యక్ష రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని... పాలన చేసే వారు అడిగితేనే తాను సలహాలు ఇస్తానని చెప్పారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని తెలిపారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**-ఏఐటియుసి**



మందమర్రి మార్చి 05 (తెలంగాణ పత్రిక):ఏరియాలోని విధులు నిర్వహిస్తున్న సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఏరియా ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్ లు స్పష్టం చేశారు. ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్లో బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్ లో వారు కార్మికులనుద్దేశించి మాట్లాడారు. ఏరియాలోని కార్మిక కాలనీలలో అంతర్గత రోడ్లు యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించామని, కాలనీలలో క్వాటర్ల మధ్యలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ ను తక్షణమే పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని వారు స్పష్టం చేశారు. కార్మిక సంక్షేమం కోసం యాజమాన్యంతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నా రు. సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల ప్రమోషన్ లను మార్చి తర్వాత ఇస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల కు హై పవర్ వేతనాలు అమలు అంశాన్ని సీ అండ్ ఎండి బలరాం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరిస్తామని అన్నారు.అదేవిధంగా కాంటాక్ట్ కార్మికుడు ఒకరోజు విదులకు రాకుంటే వేతనం కట్ చేసే పద్ధతిని మానుకోవాలని కోరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు వివరించారు.సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ప్రధాన డిమాండ్స్ స్వంత ఇల్లు సాకారం, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ తదితర అంశాలు ఈనెలల సిఎండి ఆధ్వర్యంలో స్ట్రక్చర్ సమావేశంలో ప్రధాన సమస్యలపై ఒక అవగాహనకు రానుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఏఐటియుసి యూనియన్ కు ఆకర్షితులై పలువురు కార్మికులు స్వచ్ఛందంగా యూనియన్ లో చేరగా వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, బ్రాంచ్ సహ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, ట్రేడ్స్మెన్ నాయకుడు టేకుమట్ల తిరుపతి, ఏరియా నాయకుడు ఆంటోని దినేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శిలు కలవల శ్రీనివాస్, మర్రి కుమార్,సిహెచ్ పి శర్మ, ఓదేలు, పారిపెల్లి సంజీవ్, సివిల్ డిపార్ట్మెంట్ నాయకులు వెంకటేశ్వర్లు, రాజేందర్ లు పాల్గొన్నారు.

# మండలంలో ప్రారంభమైన ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు..

నార్సింగి మార్చ్ 05 తెలంగాణ పత్రిక తెలంగాణ వ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలు ఈ నెల 5 బుధవారం నుంచి మొదలుకుని ఒకేషనల్ కోర్సు కాకుండా జనరల్ కళాశాలలో20వతేదీనముగుస్తున్నాయి.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం తొలి పరీక్షలు లో 74 రెగ్యులర్ విద్యార్థులు 6 గురు సప్లిమెంటరీ, మొత్తం మీద 80 మంది విద్యార్థులకు 77 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇద్దరు సప్లిమెంటరీ, ఒకరు రెగ్యులర్ విద్యార్థి పరీక్షకు గైర్హాజరు అయ్యారని కళాశాల అధ్యాపకులు తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 మంది విద్యార్థులు ఉన్నారని,గురువారం నుంచి వారికి వార్షిక పరీక్షలు




జరుగుతాయని,పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఉదయం 8:30 వరకు కళాశాలకు చేరుకోవాలని,విద్యార్థులు, తల్లి దండ్రులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.


# ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల, మార్చి05,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయి శ్రీ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్మీ డియట్ ఫస్టియర్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సహస్ర జూనియర్ కళాశాల, సాయి శ్రీ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా కలెక్టర్ పరిశీలించారు.



# ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి అనుమతి

సిరిసిల్ల, మార్చి 05,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ప్రభుత్వ వైద్య విద్య సంచాలకులు హైదరాబాద్ తాత్కాలిక కాంట్రాక్ట్ పద్ధతిన సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ (సి.ఏ.ఎస్.) పోస్ట్ లను భర్తీ చేసేందుకు గాను అనుమతించడం జరిగింది. కావున ఆసక్తి గల అభ్యర్థులు కాలేజీ వెబ్ సైట్ లో అప్లికేషన్ ఫారం డౌన్లోడ్ చేసుకొని పూర్తి వివరాలు పూరించి తేది 09-03-2025 (ఉదయం 09:00 గంటల నుండి) సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ , (02) సెట్స్ నకలు కాపీలతో వాక్ ఇన్ ఇంటర్వ్యూ కోసం మీటింగ్ హాల్, కలక్టరేట్, రాజన్న సిరిసిల్ల నందు హాజరు కాగలరు.ఇట్టి నోటిఫికేషన్ కి సంబంధించిన పూర్తి వివరాలు కాలేజీ వెబ్ సైట్ లో తేది 05.03.2025 నుండి అందుబాటులో ఉంచడం జరుగుతుంది.ప్రభుత్వ వైద్య కళాశాల, రాజన్న సిరిసిల్ల నందు గల పోస్టుల యొక్క ఖాళీల వివరాలను జతపరచనైనది. %జశీశ్రీశ్రీవస్త్రవ ఔవఎంఙవ:



College Website: https://gmcrajannasircilla.org/

District Website: https://rajannasircilla.telangana.gov.in/notice_category/recruitment/

శ్ర్త జూం://స్త్రఎషతీఖయిఖఅఅఖంఆతీషఆశ్రీశ్రీఖ.శీతీస్త్ర/ శ్ర్తజూం://తీఖయిఖఅఖంఆతీఎఅశ్రీశ్రీఖ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ/అశీఆఎవ ఎఖ్వస్త్రశీతీఎ/తీవషతీబఱఎవఙ్/

# కేజీ టు పీజీలోని ఇన్స్టిట్యూషన్ లో థైరాయిడ్ పై అవగాహన

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 5 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం కేజీ టు పేజీలో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ మరియు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, పిఓ. పాక ధర్మపురి హెల్త్ క్లబ్ కన్వీనర్ డాక్టర్. కె.వి. బిక్షమయ్య ఆధ్వర్యంలో,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీమతి. వి. విజయలక్ష్మి అధ్యక్షతన అయోడిన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కళాజాత ప్రోగ్రాం నిర్వహించి అయోడిన్ లోపం ద్వారా యుక్తవయస్సు మహిళల్లో, పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని, గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అందుకు, ప్రజలు, విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, పాలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం, మంచి భోజనం తీసుకోవాలని కళాజాత ప్రోగ్రాం ద్వారా వివరించారు.ఇట్టి కార్యక్రమంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ సంస్థ మండల కోఆర్డినేటర్ రాజశేఖర్, బాబు, కోఆర్డినేటర్ .రాజశేఖర్,బాబు, సంగీత లక్ష్మణ్ రమ్య, తిరుపతి మరియు ఓంకార్



కళాజాత బృందం,కళాశాల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, టి ఎస్ కే సి కోఆర్డినేటర్ జె.డాక్టర్ జె. శ్రావణ్ కుమార్, డాక్టర్ ఆదివిష్ణు, శ్రీనివాస్ మహేష్, కృష్ణ ప్రసాద్ శైలజ,దీపిక, భార్గవి జగన్నాథం మరియు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయురాలు బాల బాలికలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో భాగంగా స్కానింగ్ సెంటర్ లను తనిఖీ





సిరిసిల్ల, మార్చి 05,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో గల పి.సి. పి .ఎన్. డి. టి. (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయకుండా) స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో భాగంగా స్కానింగ్ సెంటర్ లను తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆన్లైన్ లో ఫార్మ్ ఆఫ్ ఆడిట్లను, స్కాన్ సెంటర్లో సర్టిఫికెట్లను, స్కానింగ్ మెషిన్లను, స్కానింగ్ పరీక్షలు నిర్వహించే డాక్టర్లు, రేడియాలిస్టులు పేర్లు సర్టిఫికెట్ లో నమోదు చేసుకోవాల్సిందిగా పి సి పి ఎన్ డి టి (యాక్ట్) చట్టం ను అనుసరించి నిబంధనలు పాటించవలసిందిగా ప్రైవేట్ ఆస్పత్రి యజమాన్యానికి సూచిస్తూ, రిజిస్ట్రేషన్ లేని ప్రైవేట్ ఆస్పత్రు లను కానీ, స్కానింగ్ ఆసుపత్రులను గాని చట్టం ప్రకారము చర్యలు గైకొంటామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ ఇంచార్జ్ డాక్టర్ సంపత్ కుమార్, హెచ్ ఈ బాలయ్య , డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ చేసిన

**-ప్రభుత్వ ఉపాధ్యాయురాలు చందా శోభారాణి-రమేష్**

వర్ధన్నపేట, మార్చి 5 (తెలంగాణ పత్రిక జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి పాఠశాలలో ఆరు నుండి ఎనిమిదో తరగతి చదివే 150 మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు చందా శోభారాణి-రమేష్ దంపతులు 80 వేల రూపాయల విలువ గల స్కూలు బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి మాట్లాడుతూ దానగుణం కలవారు నిజమైన ధనవంతులని శోభారాణి మేడం గారు మా పర్వతగిరి పాఠశాలలను పేద పిల్లలకు స్కూల్ బ్యాగులు ఉచితంగా అందించడం అభినందనీయం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఆర్థిక



సహాయం అందించడానికి సమాజంలోని సంపన్నులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటరమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఏ మనోహర్, డాక్టర్ ఎం భాస్కర్, డి రాధాకృష్ణకుమారి, ఏ తిరుమల , పరశురాములు , పి అనిల్ కుమార్,ఎం రాజలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

కొండపాక, మార్చి 05,(తెలంగాణ పత్రిక):జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని బుధవారం కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.డాక్టర్ సీవీ రామన్ చిత్ర పటానికి పూలమాలతో అలంకరించిన అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నమని విద్యార్థులకు సైన్స్ దినోత్సవ విశేషాలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజశ్రీ, ధన




గర్, యాదగిరి పాల్గొన్నారు.

# చంద్రంపేట పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు






సిరిసిల్ల, మార్చి 05,(తెలంగాణ పత్రిక)జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ అందరిని ఆలోచింపచేసాయి. సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ , అంజలి విద్యార్థులను ఉత్తేజితం చేసి వారిచే అద్భుతమైన ప్రయోగాలు చేయించారు. విద్యార్థులు తయారు చేసిన ఈ ఎగ్జిబిట్స్ ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని ,శాస్త్రీయ వైఖరి పెంపొందడానికి తోడ్పడతాయని,మూఢనమ్మకాలను పారద్రోలడానికి సైన్స్ ఏకైక అస్త్రంగా పనిచేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనమాలై శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఎక్సిబిట్స్ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను అందించారు.అనంతరం సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సామల దేవామని,కైరి పద్మ , కొండికొప్పుల రవి,గువలకొండ శ్రీనివాస్ , వేముల అంజలి,ముంజ రమ, వొద్యారం మధుసూదన్, త్రివేణి,లత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మద్దూరు, మార్చి 05,(తెలంగాణ పత్రిక):మద్దూరు మండలం రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్దూరు మండల విద్యాధికారి వరదరాజు హాజరయ్యారు. ఈ సమావేశానికి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం అనేది ఒక వరం లాంటిదని దీనిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఎంఈఓ ఆశీర్వదించారు. చంద్రభాను మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు పాల్గొని నూతన అనుభవాలను గడి%శీ%చి భవిష్యత్తులో బాగుగా చదువుకొని మంచి స్థాయిలో స్థిరపడాలని అన్నారు. స్వయం పరిపాల దినోత్సవంలో ప్రధానోపాధ్యాయురాలుగా అక్షిత, జిల్లా కలెక్టర్గా రుచిత, డిఈఓగా శృతి, ఎంఈఓగా ఈ సృజనశ్రీ, డిప్యూటీ డిఈఓగా బి విశాల్ ఉపాధ్యాయులుగా కార్తీక్, భాను ప్రకాష్, సాత్విక్, రోహిత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, పరశురాములు, సుశాంత్, భావన, బి పూజిత, యశ్విత ఆఫీస్ సబార్డినేటర్లుగా తరుణ్, ఉదయ్ కిరణ్, శ్రీనాథ్,




సమీర్ పాల్గొన్నారు ఉపాధ్యాయ బృందం బి చంద్రారెడ్డి, వై రవి, జె మల్లేశం, బి నర్సింహులు, కే శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, నజీర్ తదితరులు విద్యార్థుల బోధనను పరిశీలించి వారిలో ఉత్తమ బోధన చేసినటువంటి వారికి ఎంఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసారు. ఉపాధ్యాయులైన విద్యార్థులు క్లాస్ రూములలో జరిగినటువంటి అనుభవాల అన్నింటిని ఒక్కొక్కరిగా వివరించారు.

# తెలంగాణకు "కాళేశ్వరం" వరప్రదాయిని



మొదటి పేజీ తరువాయి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి,మార్చి 05 (తెలంగాణ పత్రిక):** తెలంగాణకు కాళేశ్వరం వరప్రదాయినని...ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి...లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును బుధవారం ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించి మాట్లాడారు. రంగనాయక సాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌసుల ద్వారా నీటిని విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈనీటి ద్వారా సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని తెలిపారు. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతగిరిసాగర్ నుండి టిఎంసి నీటిని రంగనాయక సాగర్‌కుతన కోరిక మేరకు ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారని చెప్పారు.

గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూడటం సరికాదని... అలాంటి ఆలోచనలు చేస్తూ ప్రజలకు నష్టం చేయకూడదన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూ ర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయని... ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని గుర్తు చేశారు.

కాళేశ్వరంలో15 రిజర్వాయర్లు, 23కిలోమీటర్ల టన్నెల్లు,19 సబ్ స్టేషన్లు, 21హౌసులు, ప్రెజర్ మైన్లు బాగున్నాయని తెలిపారు. మేడి గడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీగోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురద జల్లే ప్రయత్నం చేసి అధికారంలోకి వచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ15 నెలల్లో మేడిగడ్డలో పొంగిన పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. నేడు గోదావరి జలాలు స ముద్రంలో కలుస్తున్నాయి... ఆ నీళ్లనులిఫ్ట్ చేసి లక్షల ఎకరాల ప ంటను కాపాడే అవకాశం ఉందని అన్నారు. కెసిఆర్ మీద కోపంతోనో, బీఆర్ఎస్ పార్టీ మీద కోపంతోనో తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు.

ఈ ప్రాంతంలో 500-1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదని... నేడు రంగనాయక సాగర్ కింద, అనంతగిరిసాగర్ కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాళేశ్వరం పంట కాదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్లా= చెవులు ఉండి చెవిటివాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని... పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలన్నారు. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలనిసవాల్ విసిరాడు. రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి,మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసేఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఆయన వెంట సిద్ధిపేట నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాద కూడా తెలియని వ్యక్తి కాంట్రాక్టర్

## ప్రభుత్వ అధికారుల సమాచారం అడిగితే హేన్నంగా బూతులా?





మొదటి పేజీ తరువాయి

**అశ్వారావుపేట మార్చి 5 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వ పనులైన ఐటీడీఏ నిధులు ద్వారా ఒక గ్రామానికి లక్షల రూపాయలు బీటీ రోడ్డు నిర్మాణం కొనసాగిస్తున్న సందర్భంలో ఓ కాంట్రాక్టర్ ను కొందరు ప్రజలు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుందా! అని ప్రశ్నిస్తే హీన్నంగా బూతులు మాట్లాడుతూ లక్షల రూపాయల ప్రజాదనాన్ని మింగేస్తాం! మీరు ఏంచేసుకుంటారు చేసుకోండి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే ఏమన్నా ఉరుకుతుందా! అటువంటి కాంట్రాక్టర్లకు ప్రభుత్వ అధికారులు అభివృద్ధి పనులను ఎలాగా ఇస్తున్నారో! ఆ దేవుడికే ఎరుక అన్నట్లుగా ప్రజల సైతం అసహ్యించుకునే సంఘటన అన్నపరెడ్డిపల్లి మండలంలోని అబ్బగూడెం నుండి సీతాయ్య గూడెం గ్రామాల్లో చోటుచేసుకుంది.

**కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మింగేస్తం అంటున్న కాంట్రాక్టర్**

ఏజెన్సీ ప్రాంతమైన అన్నపురెడ్డిపల్లి మండలంలోని అబ్బగూడెం నుండి సీతాయ్య గూడెం వరకు సుమారు 15 నుంచి 20 కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది ఇటువంటి బీటీ రోడ్డు నిర్మాణానికి కోట్ల రూపాయలను ఐటిడి ఈ నిధులు వర వినియోగించటం జరుగుతుంది ఇటువంటి నిర్మాణంలో బీటీ రోడ్డు కాంట్రాక్టర్ బీటీ రోడ్డు నిర్మాణాన్ని సక్రమంగా నిర్మించాలని ప్రజలు కోరగా తాను మాత్రం తమదైన శైలిలో ప్రజలకు సమాధానం చెప్పటం మండలంలో చర్చినియాంశంగా మారింది నా ఇష్టం. నేను ఏదైనా చేస్తా ! మీరు ఏదైనా చేసుకోవాలనుకుంటే! చేసుకోండి. మీరు కేవలం ప్రజలు మాత్రమే నేను ఒక విఐపి ని ఎవరికి ఏమి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ ప్రజలు అడిగిన ప్రశ్నకు కాంట్రాక్టర్ సమాధానం చెప్ప కుండా హల్ చల్ చేయటం అందర్నీ ఆశ్చ ర్యకణం గురిచేసింది

**జిల్లా కలెక్టర్ ఏమైనా చేస్తాడని మీరు ఫిర్యాదు చేస్తారా ! ఖబద్దార్ ?**

ఆయన ఒక జిల్లా కి మెజిస్ట్రేట్ కానీ కాంట్రాక్టుకు మాత్రం ఓ సాదాసీదా వ్యక్తి కాంట్రాక్టు మాట జవదాటని వ్యక్తి కలెక్టర్ అని తమకు ఎలాంటి భయం లేదని తన వెనక ఎవరు ఉన్నారు వారు చెబితే కలెక్టర్ సైతం నా మాట వినాల్సిందే అంటూ కాంట్రాక్టర్ మాట్లాడుతున్న తీరు యావత్తు మండల ప్రజల్లో మెదులుతున్న ప్రశ్న నిజానికి జిల్లాలోని ఏదైనా పెద్ద ప్రజల సమస్య ఉన్నప్పుడు జిల్లా మేజిస్ట్రేట్ పరిష్కరిస్తారు అటువంటి వ్యక్తి కాంట్రాక్టర్ మాటకు బానిసవటం ప్రజల మాట పట్టించుకోకపోవ డం వెనుక ఏమిటి ఈ రహస్యం జిల్లా మెజిస్ట్రేట్ అధికారికి ఓ కాంట్రాక్టర్ కి ఉన్న బంధం ఏంటి అన్న సందేహం యావత్తు ప్రజలకు కలుగుతున్న సందేహం !

**నేను ఎవరో తెలుసా మంత్రి అనుచరుని కాంట్రాక్ట్**

ఐటిడి ఈ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు కాంట్రాక్టర్ ఒక మంత్రి అనుచరుడనని ప్రజలు గాని అధికారులు కానీ మీడియా సోదరులు కానీ నన్ను ప్రశ్నిస్తే మీ అంతు చూస్తా మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అని అంటూ సమాధానం చెప్పటం మండల ప్రజల్లో భయభ్రాంతులను గురిచేస్తుంది నిజానికి ప్రజాప్రతినిధులు పేర్లతో దందాగిరిలో రౌడీయిజాలు చేయటం సర్వసాధనమే కానీ ప్రభుత్వ పనులను కొనసాగిస్తున్న వారు సైతం నేను మంత్రి అనుచరుని చెప్పుకోవటం దురదృష్టకరంగా ఉందని ప్రజా సొమ్మును వినియోగిస్తున్న సందర్భంలో సక్రమంగా వినియోగించాలంటూ కోరిన ప్రజలకు చేదు అనుభవం ఎదురవటం దురదృష్టకరంగా మారిందని ఓట్లేసి గెలిపించిన మంత్రి ఇలాంటివారిని వెంట వేసుకొని ప్రభుత్వ అభివృద్ధి పనులు అంటగట్టి బకాసురుడిలా మింగేయటం రాజ్యాంగం బద్ధమా ? యావత్తు ప్రజానికం విమర్శలను కొనసాగి స్తున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇట్లాంటి కాంట్రాక్టర్లకు ప్రభుత్వ అభివృద్ధి పనులు అడ్డగట్టడం చట్టపరమైన నేరంగా పరిగణలు తీసుకొని సంస్కారం నేర్పులేని వ్యక్తులకు అభివృద్ధి పనులను అంటగట్టరాదని తక్షణమే కాంట్రాక్టర్లను రద్దుచేసి వినయ విధేయత ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ అభివృద్ధి పనులను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని అనపరెడ్డిపల్లి మండల ప్రజలు కోరుకుంటున్నారు

## టీడబ్ల్యూజేఎఫ్ పాలకుల పక్షం కాదు

# పాత్రికేయుల పక్షమే

### - రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి - కుత్బుల్లాపూర్ లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**కుత్బుల్లాపూర్,మార్చి 05(తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్):** రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు,ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

జర్నలి స్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు.



## పలు దేవాలయాల్లో చోరీ చేస్తున్న దొంగను అరెస్టు చేసిన పోలీసులు



మార్చి 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం: కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల లోని పలు దేవాలయాల్లో చోరబడి విలువైన ఆభరణాలు, హుండీలలోని నగదు ఎత్తుకెళ్లిన ఊబుధి శేఖర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు డిఎస్పీ రఘు చందర్ తెలిపారు మరో నిందితురాలు లక్ష్మి పరారీలో ఉందని, నిందితుని వద్ద నుండి రూ 50,000 నగదు, రాగి, ఇత్తడి ఆభరణాలు స్వాదీనం చేసుకున్నామన్నారు 2 రోజుల క్రితం నర్సింగ్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగతనాలకు పాల్పడిన బాల నేరస్తుడిని కూడా పట్టుకుని జువైనల్ హోమ్ కు తరలించామన్నారు ఈ సమావేశంలో జగిత్యాల టౌన్ సిఐ వేణు గోపాల్, ఎస్ ఐ కిరణ్ లు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి

# ఘనవిజయం



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 05, (తెలంగాణ పత్రిక):** ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ఘనవిజయం సాధించారు. చివరి వరకు హెూరాహెూరీగా సాగిన కౌంటింగ్ లో రెండో ప్రాధాన్యత ఓట్లతో అంజిరెడ్డి విజయాన్ని చేజిక్కించుకున్నారు. మరికాసేపట్లో ఎన్నికల అధికారులు అంజిరెడ్డి విజయం సాధించినట్లు అధికారికంగా ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి రెండవ స్థానంలో నిలిచారు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మూడో స్థానానికి పరిమితం అయ్యారు. కౌంటింగ్ ప్రక్రియ ముమ్మరంగా, ఉత్కంఠగా కొనసాగుతుండగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి నిష్క్రమించినట్లు విశ్వసనీయ సమాచారం. మరోవైపు ఇప్పటికే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య విజయం సాధించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో వరుస విజయాలు బీజేపీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...





ఏటూరునాగారం(ములుగు) మార్చి5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరీక్షల తొలిరోజు అయిన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచ్ లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ కూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

# మా నాయకుడి పైన తప్పుడు కుతలు కుస్తే నాలుక కోస్తాం

**-పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు లహరి**



వేములవాడ, మార్చి, 5, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ నాయకురాలు పావని గౌడ్ పై ఫిర్యాదు బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన పావని గౌడ్ అనే మహిళ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి గురించి మరియు ప్రజా పాలన ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ అసత్య పోస్టులు పెడుతూ ప్రజలను అయోమయాన్ని గురిచేస్తున్న ఆమెపై చర్యలు తీసుకోవాలని ఈరోజు వేములవాడ పట్టణ సిఐ గారికి మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి మా నాయకుడు ఆది శీనన్న పైన తప్పుడు కూతలు కూస్తే నాలుక కోస్తామని వారు అన్నారు.. నోరు ఉన్నదని ఇష్టమున్నట్టు మాట్లాడితే సహించబోమని వారన్నారు.. పావని గౌడ్ నువ్వు చూపించిన కెనాల్ వేములవాడ నియోజకవర్గం సంబంధించిందా ఎక్కడిదో కెనాల్ చూపించి మా నాయకుడి పైన బురదజల్లే ప్రయత్నం చేస్తే నాలుక కోస్తాం అని వారన్నారు మా నాయకుడు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ఏకైక నాయకుడు ఆది శీనన్న అని వారన్నారు. అనంతరం సిఐ గారు సానుకూలంగా స్పందించి వారి పైన తగు చర్యలు తీసుకుంటామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరల శ్రీశైలం, తోట రాజేష్, మిట్ట సంతోష్, మాజీ కౌన్సిలర్ లక్ష్మి నాగభూషణం, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గడ్డం రేణుక, వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతకింది లత, పందిళ్ళ రేణుక, తదితరులు పాల్గొన్నారు

# ఇల్లులేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**- ఇందిరమ్మ మోడల్ ఇల్లును జనం తిరిగే ప్రదేశంలో నిర్మించాలి**

**- చిన్నకోడూరు తహసీల్దార్, ఎంపీడీఓలకు వినతి పత్రం**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**



చిన్నకోడూరు, మార్చి 05, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మిస్తున్న ప్రదేశాన్ని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండల కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మాడల్ ఇల్లును తహసిల్దార్ ఆఫీస్ ప్రాంగణంలో వున్నా ఐకేపీ భవనము పక్కన ఇరుకుగా వున్న ప్రదేశంలో తూ తూ మంత్రంగా నిర్మించి చేతులు దులుపుకొని ప్రభుత్వనికి చెడ్డపేరు తీసుకురావద్దని అధికారులకు తెలియజేసారు. అంతేకాకుండా అట్టి ఇరుకుగా వున్న ప్రదేశంలో నిర్మాణం చేపట్టవద్దని, జనం తిరిగే ప్రదేశంలో ఆఫీస్ రోడ్డు పక్కన విశాలంగా వున్నా ప్రభుత్వ భూమిలో వెంటనే నిర్మాణం చేపట్టాలని, అందుకోసం ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహసీల్దార్ హరికిరణ్ కు నిర్మాణం సక్రమంగా జరిగేలా చూడలని ఎంపీడీఓ జనర్దన్ కు వినతిపత్రం అందజేశరు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, ఎస్సీసెల్ మండల కన్వినర్ కొమ్ము ప్రశాంత్, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి భూపతిరెడ్డి, ఫిషెర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ నాయకులు నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు, పెరబోయిన కనకరాజు, కొమ్ము ఎల్లయ్య, ఇరుమల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్. ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-5 జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల నిర్మల హృదయ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షల తొలిరోజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సురయ్య, తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**-ఖిల్లా ఘనపురం మండలం ఎంపిడిఓ వెంకటాచారి**

వనపర్తి జిల్లా మర్చి 05 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): ఘనపురం మండలం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిడిఓ వెంకటాచారి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడారు బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరం అని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 సంప్రదించాలని సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేష్ కుమార్, బాలల పరిరక్షణ విభాగం నరేష్ ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సెంట్రింగ్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

**-మండల సిపిఎం పార్టీ డిమాండ్.**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో విద్యుత్ లైట్ల వ్యవస్థ రోడ్ల వెంబడి లేకపోవడం వల్ల స్థానిక ప్రజానీకం కారు చీకట్లో ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మండల కేంద్రం మీద దృష్టి పెట్టి సెంట్రింగ్ లైటింగ్ సిస్టం వ్యవస్థను ఏర్పాటు చేసి, అలాగే మండల కేంద్రంలో నూతన డాంబర్ రోడ్ల నిర్మాణ వ్యవస్థను చేపట్టాలని మండల కేంద్ర ప్రజల పక్షాన సిపిఎం పార్టీ ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు స్థానిక ప్రజలు ఎడపల్లి రాజేష్, బోయిని ప్రవీణ్, కొండవీని పరశురాములు, బొడ్డు అంజయ్య, ఎడపల్లి నరసయ్య, నాగ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తూడి లచ్చన్న



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో మచ్చ అనిల్, గత కొన్నిరోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మరణించడం జరిగింది,ఇతడికి చిన్న బాబు పాప వున్నారు .. ఇట్టి విషయం తెలుసుకున్న మన టి ఎల్ అధినేత లి తూడి లచ్చయ్యలి వెంటనే స్పందించి టి ఎల్ యువసేన సభ్యులను పంపించి వారి కుటుంబ సభ్యులకు 5000/- ఆర్థిక సహాయం అందించి, పిల్లల భవిష్యత్తుకోసం ఇకముందు కూడా తోడు వుంటాను అని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కొదురుపాక గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు...

# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 386వ రోజు అన్నదాన కార్యక్రమం



వర్ధన్నపేట, మార్చి 5 (తెలంగాణ పత్రిక) యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో కల్లెడ గ్రామం, పర్వతగిరి మండలం కల్లెడ గ్రామం వరంగల్ జిల్లాకు చెందిన చిన్నపాక మమత శ్రీకాంత్ దంపతుల కుమారుడు చిన్నపాక తన్విక్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు చిన్నపాక మమత శ్రీకాంత్ దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు, హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 386వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నపాక మమత - శ్రీకాంత్, కుమారుడు చిన్నపాక తన్విక్, కూతురు చిన్నపాక ఆద్య, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు స్విమ్మర్ రాజు, కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ హైకోర్ట్ అడ్వకేట్, యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మీనాక్షి నటరాజన్‌ను కలిసిన అనిల్ రెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మర్చి 05, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను హైదరాబాద్ గాంధీభవన్ లో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మరింత పటిష్టతలో భాగంగా యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించాలని, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పై ప్రత్యేక దృష్టి పెడతానని, పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి పదవులు ఇస్తామని మీనాక్షి నటరాజన్ అనిల్ రెడ్డికి సూచించారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి."ఆది"కి మంత్రి పదవి ఇవ్వాలి

**-మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య.**
**- జిల్లా లో విస్మృత స్థాయి సమావేశం.**



రాజన్నసిరిసిల్ల బ్యూరో.మార్చ్ 5. (తెలంగాణా పత్రిక). మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్లో నిధులు మంజూరు చేయాలని వేములవాడ శాసనసభ్యుల మున్నూరు కాపుప సంఘం నేత ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం వికృత సాయి సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. మంగళవారం మానేరు తీరంలో ని జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగరాన సర్వేను స్వాగతించారు. అవగాహతవకలు ఆరోపణల నేపథ్యంలో రెండోసారి సర్వే చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందిస్తూ తొలిసారిగా తీర్మానం చేశారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల నిధులను మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 119 నియోజకవర్గాలలో ఒక్క వేములవాడ నియోజకవర్గం నుంచి మున్నూరు కాపు శాసనసభ్యులు ఉన్నారని తక్షణం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేసినట్లు నాయకులు తెలిపారు. అన్ని బిసి కులాల సమన్వయంతో రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు సంఘ నాయకులు సమావేశంలో ప్రస్తావించారు. సమావేశానికి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కల్లూరి చందన, గడ్డం దేవయ్య, చిలుక రమేష్,కల్లూరి రాజు, అగ్గి రాములు, ఎల్లారెడ్డిపేట నాయకులు బండారి బాల్రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల నుండి అధ్యక్ష కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు.

## నేరేడుచర్ల లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**-పతాకాన్ని ఆవిష్కరించిన ఏ లక్ష్మి**
**-అత్యాచారాలు లేని మహోన్నత భారతాన్ని నిర్మించుకుందాం**



నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) మార్చి:- 5నేరేడుచర్ల మండల కేంద్రంలో తెలంగాణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళా సమాఖ్య సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మీ మాట్లాడుతూ.మన దేశంలో ఒక మహిళ భారత ప్రధానిగా పనిచేసిన ఘన చరిత్ర అని గ్రామపంచాయతీ వార్డు మెంబర్ మొదలుకొని ప్రధానమంత్రి వరకు అనేకమంది మహిళలు ఈ దేశంలో రాజ్యాధికారంలో... పాలనలో భాగం పంచుకున్నారని, కింది స్థాయి ఉద్యోగురించి ఐఏఎస్, ఐపీఎస్ అధికార స్థాయి వరకు అనేక మంది మహిళలు పని చేశారని... పని చేస్తున్నారని, కానీ దేశంలో మహిళలపై దౌర్జన్యాలు ఆగడాలు ఆగటం లేదని ఒంటరి మహిళలపై హత్యాచారాలు కామాంధులు ఆగడాలు, వరకట్నచావులు గ్యాంగ్ రేప్ లు నిత్య కృత్యమయ్యాయని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా మహిళలకు రక్షణ కరువైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయవ్యవస్థలో ఉన్న లోపాలవల్ల నిందితులు సునాయసంగా తప్పించుకుంటున్నారని సరైన శిక్షలు పడకపోవడంతో నేరస్తులు పెచ్చుమీరి పోతున్నారని, డబ్బు కలవారికి ఒక న్యాయం డబ్బు లేని వారికి మరొక న్యాయం జరగటం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని చట్టం అందరికీ ఒకేలాగ ఉండాలి గాని డబ్బున్న వారికి చట్టం చుట్ట%శీ%లా మారకూడదని ఆమె అన్నారు. అత్యాచారాలు లేని ఒక మహోన్నత భారతాన్ని నిర్మించుకునేందుకు ప్రజలు పాలకులు, మహిళా సంఘాలు ఐక్యంగా కృషి చేయాలని ఆమె కోరారు కార్యక్రమంలో ఉడతల సత్యవతి, పఠాన్ ఆశ చిలుకూరి పద్మ, లక్ష్మమ్మ సరిత, పద్మ పాల్గొన్నారు.

## మహిళలు విద్యార్థినుల రక్షణే లక్ష్యంగా షీ టీం కృషి





**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడి**

సిరిసిల్ల టౌన్ మార్చ్ 5 తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలు విద్యార్థులు భద్రత పట్ల జిల్లా షీ టీం భరోసా కల్పిస్తోందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో మహిళలు పనిచేసే ప్రదేశాల్లో అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహించినట్లు తెలిపారు. గత నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు ఐదు పెట్టి కేసులు నమోదైనట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ మీడియాకు ఈ వివరాలు తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అభద్రతా భావానికి గురై భయపడద్దని చెబుతూ ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని మహిళలు విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచయమయ్యే వ్యక్తుల తో అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు తమ పని చేసే ప్రదేశాల్లో మరి ఎక్కడైనా లైంగిక వేధింపులకు గురవుతున్న లేదా ర్యాగింగ్ లాంటి వేధింపులకు లోనవుతున్న మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు విద్యాసంస్థలలో ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు, పని చేసే ప్రదేశాల్లో అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, వెంటనే 100, జిల్లా షీ టీం నెంబర్ 8 7 1 26 56 425కు ఫిర్యాదు చేయాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల వద్ద స్పెషల్ డ్రైవ్లు నిర్వహించి, బైకులపై త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## గ్రేటర్ హైదరాబాద్ శివసేన పార్టీ అధ్యక్షులుగా డాక్టర్ గణేష్ గౌటే ఎన్నిక

**-తమ గ్రామవాసి ఉన్నత స్థానానికి ఎదగడంపై కొత్తపెల్లి వాసులు హర్షం**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 5బుధవారం రోజున శివసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించగా ఇందులో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ఉపాధ్యక్షులు కేశవ్ గుప్త.అవినాష్ జైస్వాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సుదర్శన్ పుస శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు అనంతరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గణేష్ గౌటే ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రేటర్ హైదరాబాద్ లో అన్ని డివిజన్లకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కమిటీలను వేసి హైదరాబాద్ మహానగరంలో శివసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు డాక్టర్ గణేష్ గౌట్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి హైదరాబాద్ అధ్యక్షునిగా నియమించిన జాతీయ పార్టీ అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే జాతీయ యువసేన అధ్యక్షుడు ఆదిత్య థాకరే రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ మరియు సుదర్శన్ శ్రీనివాస కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తెలంగాణలో శివసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అందరూ పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది తమ గ్రామ వాసికి శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నియమించినందుకు కొత్తపెల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి దశ నుంచి ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా సర్పంచ్ గా మరియు సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులుగా కూడా పోటీ చేశారు కొత్తపల్లి ఎల్లమ్మ దేవాలయం నుండి శిలాజినగర్ వరకు డబుల్ రోడ్డు కోసం పాదయాత్ర కూడా చేశారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు నడిచి నేడు అంచలంచలుగా ఎదిగి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు వారు హర్షం వ్యక్తం చేశారు ఇందులో ఠాకూర్ వికాస్ శింగ్, కరణ్ ,సూర్యవంశి.పాండు మహేష్ శ్రీనివాస్ చెందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి హృదయాల సంజీవని..





**- సత్యసాయి చైల్డ్ కేర్ సెంటర్ లో ఉచిత ఆపరేషన్ లు**
**- రెండు నెలల్లో 60కి పైగా చిన్నారులకు వైద్యం.**
**- గుండె ఆపరేషన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం.**
**- పుట్టుకతో చిన్నారుల్లో వచ్చే గుండె వ్యాధులకు చికిత్స.**

కొండపాక మార్చి 4 ( తెలంగాణ పత్రిక)దేశ, విదేశాల్లో పేద ప్రజలకు విద్య, వైద్య సేవలు అందిస్తున్న సత్యసాయి సేవ సంస్థ తెలంగాణలో తన సేవలను మరింత విస్తరిస్తోంది. పేదలకు ఉచితంగా అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకుగాను సిద్దిపేట జిల్లా కొండపాక శివారు ఆనంద నిలయం సమీపంలో చిన్న పిల్లల గుండె చికిత్స కోసం సత్య సాయి సంజీవని చైల్డ్ ఫర్ హార్ట్ కేర్ అండ్ రీసెర్చ్ ఆస్పత్రిని ప్రారంభించింది. ఇప్పటివరకు రెండు నెలల్లో 60 కి పైగా చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు విజయవంతంగా చేశారు. చిట్టి హృదయాలకు సంజీవని కొండంత భరోసాగా నిలుస్తుంది.గుండె ఆపరేషన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం.సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో రాష్ట్రంలో ఎక్కడి ప్రాంతం చిన్నారులైన ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారు. ఆపరేషన్ తో పాటు మందులు వసతి కూడా కల్పిస్తారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నారు.సత్య సాయి సంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ..శ్రీ సత్య సాయి బాబా, శ్రీ సద్గురు మధుసూదనా సాయి దివ్య ఆశీస్సులతో ఈ ప్రాంతంలో సత్యసాయి సంజీవని ఆసుపత్రిని ఏర్పాటు చేశామని మా ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా ఆపరేషన్లు చేయడమే మా సంకల్పమని అన్నారు.ఏ ప్రాంతం వారైనా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే మా ఆసుపత్రిలో నమోదు ప్రక్రియ ప్రారంభమైందని వారు నమోదు చేయించుకోగలరని కోరారు.

## వేల దేవాలయాలు తిరిగే కన్నా ఒక నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడం మిన్న



నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) మార్చి:- 5జానలదీన్న గ్రామంలో చిట్యాల మంగయ్య అనే వ్యక్తికి గత రెండు నెలల క్రితం యాక్సిడెంట్ అయి మంచానికే పరిమితమయ్యాడు ఇట్టి విషయాన్ని గమంచిన స్థానిక సామజిక కార్యకర్తలు తక్కెళ్ళ నాగార్జున అభ్యర్థన మేరకు దాత %ఖ చీ% ఇంటర్నెట్ డిజిటల్ సేవా బానోత్ వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి మంగయ్య కి 5000 రూపాయలు నగదు మరియు 50%న్రం% బియ్యం నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమం లో రాపోలు నవీన్ కుమార్ బచ్చలకూరి శ్రీనివాస్ గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడి మృతి..



మఠంపల్లి, మార్చి 5,(తెలంగాణ పత్రిక)లారీ ఢీకొని యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. ఇందుకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాలప్రకారం సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ మండలం గోపాలపురం గ్రామానికి చెందిన నందిగామ నరేందర్ (20)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం గ్రామ శివారులో తన మోటర్ బైక్ ను వెనుకనుండి లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే నరేందర్ మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని హుజుర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ వితరణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి బోర్డు పరీక్షలు వ్రాయ బోతున్న విద్యార్థులకు విశ్రాంత మండల విద్యాధికారి చెన్న మాధవుని రామరాజు, పరీక్షల మెటీరియల్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి నాయక్ ఆధ్వర్యం లోఉచితంగాఅందజేశారు.విద్యార్థులు తమ పై తాము నమ్మకం పెంచుకొని ఆత్మ విశ్వాసం తో పరీక్షలకు హాజరై ఉత్తీర్ణులు కావాలనిరామరాజు,సూచించారు.ఉపాధ్యాయులు ప్రతాప్రెడ్డి,నరసయ్య,తారక,అరుణశ్రీ,,పద్మ,మంజుల పాల్గొన్నారు

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్లాపూర్ (ఆమ్లెట్ గ్రామం రేగుల పల్లి) బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వల్లకొండ భూంరెడ్డి, తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతి కి గకారణాలుఅడిగితెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ మండల కో-ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్మా, మాజీ సర్పంచ్లుచిందరమేష్,శంకరయ్య,గుంటి శంకర్, అరె రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



## -అధ్యక్షులుగా గిరగాని రవి, -ఉపాధ్యక్షులుగా కసరబోయిన

నరేష్పాలకుర్తి మార్చి 05(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని జనగామ రూట్ శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా గిరగాని రవి గౌడ్, ఉపాధ్యక్షులుగా కాసరబోయిన నరేష్, కార్యదర్శిగా చిదురాల కృష్ణమూర్తి, కోశాధికారిగా పశులది శంకర్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

## -అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.

ఏటూరునాగారం(ములుగు) మార్చి5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్:జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. సంబంధిత అధికారులను ఆదేశించారు.బుదవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో



నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలోప్రాథమికచికిత్సకిట్లోఓఆర్ఎస్ప్యాకెట్స్అందుబాటులోఉండా లని,ఆశావర్కర్లనునియమించాలన్నారు.పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు



తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు.అదేవిదంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు .పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిష్నల్ ఎస్.పి. సదానందం, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్ టి ఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సి రెడ్డి



పాలకుర్తి మార్చి 05(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో దర్దపల్లి గ్రామానికి చెందిన తాడెం సారయ్య కుమారుని వివహమహొత్సవ వేడుకలో పాల్గొని నూతన వస్త్రాలను బహుకరించి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి.లి వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,మండల పార్టీ సీనియర్ నాయకులు,పట్టణ నాయకులు,యువజన నాయకులు,మహిళా నాయకురాల్లు,తదితరులున్నారు.

# సివిల్ డిపార్ట్ మెంట్ లో ఏఐటియుసి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్

మందమర్రి టౌన్ మార్చి05 (తెలంగాణ పత్రిక) ఏరియా సివిల్డిపార్ట్ మెంట్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగినది ఈ మీటింగ్ కు ముఖ్య అతిథిగా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, మరియు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్ లు పాల్గొని సివిల్ డిపార్ట్ మెంట్ కార్మికుల సమస్యలు అదేవిధంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు అదేవిధంగా మందమర్రి ఏరియాలోని కాలనీ ఇంటర్నల్ రోడ్లు యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించుకోవడం జరిగినది, ఇంకా కాలనీలో క్వాటర్ల మధ్యలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ ను తక్షణమే పరీక్షరిస్తామని యాజమాన్యం అన్నాదని అన్నారు. మందమర్రి ఏరియాలోని సంక్షేమం కోసం యాజమాన్యంతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల ప్రమోషన్ విషయంలో మార్చి తర్వాత ఇస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల ఐ పవర్ వేతనాలు ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు గౌరవ సీ %డ%ఎండీ బలరాం దృష్టికి తీసుకుపోవడం జరిగినది సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరిస్తామని అన్నారు అదేవిధంగా కాంటాక్ట్ కార్మికుడు ఒకరోజు ఆప్ సెంటు చేస్తే వారికి ఇచ్చే వేతనములు కట్ చేసే పద్ధతిని మానుకోవాలని అడగగా అది కూడా పరిష్కరిస్తామని అన్నారు. సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ యూనియన్ వాగ్దానాల్లో ప్రధాన డిమాండ్స్ స్వంత ఇల్లు సహకారం, మరియు పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ తదితర అంశాలు ఈనెల సీ %డ%ఎండీ ఆధ్వర్యంలో స్ట్రక్చర్ సమావేశం జరుగునని పై ప్రధాన సమస్యలపై ఒక అవగాహనకు రానుందని ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య. కొరిమి రాజకుమారులు మరియు కమిటీ మెంబర్లు ఈ స్ట్రక్చర్ సమావేశంలో పాల్గొన నున్నారు అని అన్నారు. కొన్ని సంఘాలు పనిగట్టుకొని కార్మికులను గందరగోళంకి గురిచేస్తూ ఏఐటీయూసీ యూనియన్పై అసత్యం ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని కార్మిక సోదరులు వారి మాటలు నమ్మొద్దని అన్నారు ఎర్రజెండా యూనియన్ ఏఐటీయూసీ ద్వారానే పరిష్కారం అవుతాయని కార్మికులకు పిలుపునివ్వడం జరిగినది.అదేవిధంగా శాసనసభ ఎన్నికల్లో సింగరేణి కార్మికులకుసొంతింటి కల సహకారం కోసం మరియు పెర్క్ పై ఇన్కంటాక్స్ యాజమాన్యం చెల్లించ డానికి కృషి చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగినది కోల్డ్ బెల్ట్ ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రధాన సమస్యలపై స్పందించి పరిష్కారం చేయాలని అన్నారు. ఈ సమావేశం బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఏఐటీయూసీ యూనియన్ కు ఆకర్షితులై సివిల్ డిపార్ట్మెంట్ కార్మికుల వాల్ మెయిన్స్. పంప్ ఆపరేటర్లు జనరల్ మజ్దూర్లు యూనియన్ లో చేరడం జరిగినది. వారికి ఏఐటియుసి కండవాలు కప్పి ఆహ్వానించడం జరిగినది. వారికి యూనియన్ లో సముచిత



స్థానం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు బ్రాంచ్ సహకార దర్శి సోమిశెట్టి రాజేశం. ట్రేడ్స్మెన్ నాయకుడు టేకుమట్ల తిరుపతి. ఏరియా నాయకుడు ఆంటోని దినేష్. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు. పిట్ కార్యదర్శిలు కలవల శ్రీనివాస్. మర్రి కుమారు.సిహెచ్ పి శర్మ. ఓదేలు, పారిపెల్లి సంజీవ్, సివిల్ డిపార్ట్మెంట్ నాయకులు వెంకటేశ్వర్లు, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు. యూనియన్ కు ఆకర్షితులై చేరిన వారు, బండి, సదానందం పిఓపి ఎండి,సమీయొద్దీన్ పిఓపి,జి,పున్నంపిఓపిజి, శ్రీనివాస్ పి ఓ పి .వి, రాజయ్య పిఓపి . ఎం,నరేష్ వివో పి బి, వెంకటేష్ జిఎం,బి శ్రీకాంత్ జిఎం .బి,రవీందర్ .ఫిట్టర్.బి, గణపతి పిఓపి .సాంబశివుడు జిఎం .డి,శంకర్ జిఎం లుయూనియన్లో చేరడం జరిగినది.

# జెన్కోలో ఉద్యోగం సాధించిన హరీష్ కు సన్మానం

పాలకుర్తి,మార్చి05(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని ఇటీవల జెన్కోలో అసిస్టెంట్ ఇంజనీర్ గా జ్యోతి హరీష్ ఉద్యోగం సంపాదించడం జరిగింది. వారికి వారి తల్లిదండ్రులకు చుక్క రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య ఆధ్వర్యంలో, గ్రామ పెద్దలు శాల్వాతో సన్మానించిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బెల్లి దేవేందర్ , చెరుపల్లి విజయకుమార్ ,పులి అయిలోని , లొంక ఐలయ్య , లోంక చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.



# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

చిన్నకోడూరు మార్చి 05, (తెలంగాణ పత్రిక):చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన చిన్నకోడూరు మండలంలోని చౌడారం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. చౌడారం గ్రామస్తులు, చిన్నకోడూరు పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చౌడారం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కడారి లింగం (55) మంగళవారం ఉదయం ఇంటి నుండి రోజు మాదిరిగా బయటకు బయలుదేరాడు. ఎల్లమ్మ జాలు గ్రామ శివారులోని చెరువులో చేపలు పట్టుటకు వెళ్లి చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. మృతుని భార్య కడారి పద్మ ఫిర్యాదు మేరకు చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించేందుకు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య పద్మ,



కుమారుడు సాయి కుమార్, కూతురు ధన ఉన్నారు. సెంట్రింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న లింగం మృతితో కుటుంబం రోడ్డున పడిందని ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# 8న ప్రకాశంలో రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమం

**- ప్రకాశం జిల్లా మార్కాపురంలో 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**- అధికారులతో మంత్రులు సవిత, అనిత, సంధ్యారాణి సమీక్ష**

**- సమన్వయంతో మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశం**

ఈ నెల 8వ తేదీన ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రులు ఎస్.సవిత, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కాబోతున్న నేపథ్యంలో క్రమశిక్షణతో పకడ్బందీగా మహిళా దినోత్సవం నిర్వహించాలని స్పష్టం చేశారు. వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో పది శాఖలకు చెందిన అధికారులతో మంత్రులు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్త్రీ, శిశు, గిరిజన, బీసీ, చేనేత, హెూం తదితర శాఖలకు చెందిన డైరెక్టర్లు, ఇతర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మందికి పైకి మహిళలకు టైలరింగ్లో శిక్షణను ఇచ్చి, కుట్టుమిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని కూడా సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన స్టాళ్లు ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు, హస్తకళలకు సంబంధించిన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయాలని, వారికి సీఎం చేతుల మీదుగా యూనిట్ల మంజూరుకు సంబంధించిన చెక్కులు, మంజూరు పత్రాలు పంపిణీ చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని శాఖలకు సంబంధించి 15 స్టాళ్లు మాత్రమే ఏర్పాటు చేయాలని మంత్రి అనిత స్పష్టం చేశారు. మహిళా రక్షణకు శక్తి యాప్ రూపొందించామని, ఈ యాప్ ను మహిళా దినోత్సవం రోజున సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంతో సమాంతరంగా జిల్లాలలోనూ మహిళా దినోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ఈ విషయమై జిల్లా స్థాయి అధికారులకు తక్షణమే సమాచారం అందించాలని ఆదేశించారు.

# రేవంత్ రెడ్డి ఏదైనా చేస్తే ఆయన మంత్రులే మరిచిపోతున్నారు

**- షోకాజ్ నోటీసులకు, సస్పెన్షన్లకు భయపడేది లేదన్న తీన్మార్ మల్లన్న**

**- కాంగ్రెస్ నుండి బహిష్కరించినప్పటికీ బీసీ ఉద్యమం ఆగదని వ్యాఖ్య**

**- కులగణన పారదర్శకంగా చేస్తేనే ఆదర్శంగా ఉంటుందన్న మల్లన్న**

మనం ఏదైనా పని చేస్తే తరతరాలుగా గుర్తుంచుకోవాలని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా చేస్తే ఆయన మంత్రివర్గంలోని మంత్రులే మరిచిపోతున్నారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. పార్టీ నుండి తనను బహిష్కరించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ, షోకాజ్ నోటీసులకు, సస్పెన్షన్లకు భయపడేది లేదని అన్నారు. వారి పిల్ల గాండ్రింపులకు భయపడేవ్యక్తిని కాదని అన్నారు.తనను కాంగ్రెస్ నుండి బహిష్కరించినప్పటికీ బీసీ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కులగణన దేశానికి ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. కులగణన ద్వారా రాహుల్ గాంధీ తలెత్తుకొని తిరగాలని తాను ఆశించానని, కానీ అలా జరగలేదని విమర్శించారు. నూటికి నూరు శాతం పారదర్శకంగా చేస్తేనే ఆదర్శంగా ఉంటుందని పేర్కొన్నారు. కులగణన ద్వారా అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించి, బీసీ వర్గాలను అణిచిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

# జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించిన

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



టాప్ సిక్స్ ప్లేయర్. ఆబుషి ,పాల్వంచ టాప్ సిక్స్ ప్లేయర్. ఎం.కార్తి వర్మ, సుజాతనగర్ అండర్ 15 స్టేట్ సిల్వర్ మెడల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 5 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కేలో ఇండియా ఆర్చరీ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి (మార్చి 2వ తేదీ హైదరాబాదులో జరిగిన స్టేట్ మీట్) ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయి అనగా మార్చి 21 నుండి 28 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో జరగబోయే ఆర్చరీ జాతీయ పోటీలకి సెలెక్ట్ అయిన క్రీడాకారులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అభినందించి జాతీయస్థాయిలో ప్రతిభ చూపాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా ఆశ్చర్య కోచ్ టి. కళ్యాణ్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం పరంధామరెడ్డి పాల్గొన్నారు. ఎం.విక్రాంత్ ,కొత్తగూడెం అండర్ 10 స్టేట్ సిల్వర్ మెడల్. పి.హరీష్ ,పాల్వంచ

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి : అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-5 నేరాలుమత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ నేతృత్వంలో బుధవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది.

జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వల గురించి ఆరా తీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దిశగా పోలీస్, ఎక్సైజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్ రావు, అటవీ, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మగౌరవ మహా ప్రదర్శన

## ముఖ్య అతిథిగా పాల్గొన్న విసనపల్లి అశోక్ మాదిగ



కొత్తగూడెం ఆర్సి మార్చి 5 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారికి ఆదేశాలు మేరకు: ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాదిగల డప్పు ఆత్మగౌరవ మహా ప్రదర్శన పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం నుండి డప్పులతో మహా ప్రదర్శన బస్టాండ్ సెంటర్ వరకు చేయడం జరిగింది:డాక్టర్ సమీషా అత్తర్ గారు నివేదికలో లోపాలు సవరించాలి మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకి చోటు కల్పించాలి వర్గీకరణ మూడు గ్రూపులు కాకుండా నాలుగు ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించాల ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం యు ఎఫ్,,సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇసనపల్లి అశోక్ మాదిగ, కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు దేపంగి రమణయ్య మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు దాసరి సారథి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు వంగూరి రామ్మూర్తి మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ చెంగల్ గురునాథం మాదిగ, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రాజా మాదిగ, భద్రాచలం ఇంచార్జ్ గంగపురి శీను, మండల అధ్యక్షుడు సమ్మక్క, సూర్యవాణి, లతా,సుహాసిని, కొప్పుల తిరుపతి,ఈశ్వరయ్య, సలిగంటి బాబన్న ,మిరియాల వెంకటేశ్వర్లు,హుస్సేన్ కొంకటి కృష్ణ, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## దళిత నాయకులు ఆచార్య డాక్టర్ మద్దెల.శివకుమార్ ని పరామర్శించిన స్వగృహంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల.రవీందర్,

కొత్తగూడెం ఆర్సి మార్చి 5 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుంచుపల్లి మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఆచార్య మధ్యల శివకుమార్ ని పరామ ర్శించిన,వారి సతీమణి మధ్యలో ఎస్తేరు రాణి, మరణించడం చాలా బాధాకరం, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవాది దేవుని వేడుకొనుచున్నాను,దారా. రాజారత్నం, మరియు మాజీ యువజన జిల్లా అధ్యక్షులు ధారా. వరుణ్, లండన్ నుంచి ప్రత్యేకంగా వచ్చి మద్దెల. శివకుమార్, సతీమణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. నవతన్, బడకల.పుష్ప లత, గంధం. కల్పన తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక దాడులు , పని సమయంలో జరుగుతున్న అత్యాచారాలు, శ్రమ దోపిడీ లేని సమాజం నేర్పిద్దాం

## చల్లగుండ్ల శిరోమణి

## పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి...

నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) మార్చి:-5మహిళల శ్రమ దోపిడి లైంగిక దాడులు నరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి డిమాండ్ చేశారు, అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఈనెల 1 నుండి 8 వరకు అన్ని గ్రామాల్లో మరియు మండలాల్లో 8వ తారీఖున జరగబోయే జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలంటూ ఈరోజు హుజూర్నగర్ డివిజన్లో నేరేడుచర్లలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శిరోమణి మాట్లాడుతూ భారత పాలకవర్గాలు పెట్టుబడిదారు లాభం చేస్తున్న విధానాల వల్ల నిరుపేదలకు పూటకడవని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పూట గడవని పరిస్థితులు మారడానికి రకాల పనుల్లో సతమతిస్తూ తమ కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు చిన్న పని దొరికిన చేయడానికి సిద్ధపడ్డారు అన్నారు. ఇది అవకాశంగా ఉపయోగించుకొని పని ప్రదేశాలలో మహిళల లైంగిక దోపిడి గురి చేస్తున్నారని ఆవేదం చందారు. అంతేకాకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సగం వేతనమిస్తూ శ్రమ దోపిడి గురించి చేస్తున్నారని మాట్లాడటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం రేణుక, జిల్లా సభ్యురాలు అయితే పద్మ, హుజూర్నగర్ డివిజన్ కమిటీ పిఓడబ్ల్యు అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, ప్రధాన కార్యదర్శి వేమునూరు పావని, కోశాధికారి శ్యామల, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకురాలు సందేసత్యమ్మ, మండల పిఓడబ్ల్యు అధ్యక్షురాలు పడిశాలమరియమ్మ, టౌన్ అధ్యక్షురాలు మల్లేశ్వరి, మాలాంబి, ఫాతిమా నరసమ్మ లక్ష్మమ్మ నాగేంద్ర ,బుచ్చమ్మ, జానమ్మ సావిత్రమ్మ అలివేలు నాగమణి తదితరులు పాల్గొనడం జరిగింది.



# శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన

## అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 05: శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం ఫాల్గుణ మాసం శుక్ల పక్షము శిశిర ఋతువు షష్టి బుధవారము 05వతేదీ.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.మంగళవారం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందము లకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతు లు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.



# క్రైస్తవ40రోజుల ఉపవాసం ప్రార్థన ప్రారంభం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి మజ్జిగ పండ్ల పంపిణీ



నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక)మార్చి:-5 హుజూర్ నగర్ నియోజకవర్గ చేయూత పాస్టర్ ఫేలోషిఫ్ ఆద్వర్యంలో 40 రోజు ల ఉపవాస ప్రార్థన ల ప్రారంప సందర్భంగా పండ్లు మజ్జిగ పంపిణీ ఈరోజు నేరేడుచర్లలో హుజూర్ నగర్ నియోజకవర్గ చేయూత పాస్టర్ ఫేలోషిఫ్ ఆద్వర్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు ఫిలిప్ అధ్యక్షతన క్రైస్తవుల పవిత్ర ఉపవాస దినాల ప్రారంభం సందర్భంగా బీదలకు పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ హాజరై వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవుల కు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియచేశారు ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ చైర్మన్ టి కృపా దానం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కె జె ఉదయ్ బాబు నియోజకవర్గ గౌరవ సలహాదారులు వి లాజర్ నియోజకవర్గ ట్రెజర్ యన్ యెహన్ మరియు నేరేడుచర్ల మండల దైవ సేవకులు గిద్యోను ప్రసాద్ ఇస్రోన్ గమానేలు గోవిందు కార్తిక్ మరియు గరిడేపల్లి మండల అధ్యక్షులు యం రాజు గౌరవ సలహాదారులు ఐజాక్ న్యూటన్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మారథాన్ లో సిద్దిపేట వాసికి ద్వితీయ బహుమతి



సిద్దిపేట/నంగునూరు, మార్చి 5 (తెలంగాణ పత్రిక):సిద్దిపేటకు చెందిన 70 సంవత్సరాల విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్.నారాయణ రెడ్డి కామారెడ్డిలో హాఫ్ మారథాన్ లో భాగంగా నిర్వహించిన 21 కిలోమీటర్ల పరుగు పందెంలో పాల్గొని ద్వితీయ బహుమతిని అందుకున్నారు. పద్మ పాణి సొసైటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో చైల్డ్ హుడ్ క్యాన్సర్ అవేర్నెస్ కోసం ఈనెల రెండవ తేదీన (గత ఆదివారం) కామారెడ్డి లోని ఇందిరాగాంధీ స్టేడియంలో హాఫ్ మారథాన్ ను నిర్వహించారు. దీంట్లో భాగంగా మూడు, అయిదు, పది, 21 కిలోమీటర్ల పరుగు పందేలు నిర్వహించారు. ఈ పరుగు పందాల్లో రాష్ట్రం నలుమూలల నుంచి రెండు వేల మంది పాల్గొన్నారు. ఈ పరుగు పందాల్లో 55 ఏళ్లపై బడిన వారి కేటగిరీలో విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్.నారాయణ రెడ్డి(70) పాల్గొన్నారు. ద్వితీయ స్థానంలో నిలిచి రూ.10 వేల నగదు బహుమతిని అందుకున్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేసిన నారాయణరెడ్డి 2013లో ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం సిద్దిపేట పట్టణంలో నివాసం ఉంటున్న నారాయణ రెడ్డి స్వగ్రామం సిద్దిపేట జిల్లాలోని ధూల్మిట్ట మండల కేంద్రం.

# గోదావరి కలప అక్రమ రవాణా

- నిద్రమత్తులో ఫారెస్ట్ శాఖ..- అటవీ నుంచి కలప పోతున్న పట్టించుకోని అధికారులు. - గోదావరి కేంద్రంగా పెద్ద ఎత్తున అక్రమ కలప సరఫరా. - ఆ తర్వాత మేల్కొని ఫైన్ ల తో వేధింపులట.- అటవీ శాఖ అధికారుల తీరు ఇదేమిటంటూ విమర్శలు.- ఉన్నత శాఖ అధికారులు దృష్టి సారిస్తే అనేక నిజాలు వెలుగులోకి





పినపాక.,, మార్చి 5(తెలంగాణ పత్రిక) అడవిని కంటికి రెప్పలా కాపాడవలసిన పలువురు అధికారులే నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ ఉండడంతో అడవులోని పలు వృక్షాలను నరికి పలు కార్యక్రమాలకు ఉపయోగిస్తున్న నేపథ్యంలో తమకేమీ పట్టనట్లుగా మొద్దు నిద్రలో సంబంధిత స్థానిక ఫారెస్ట్ అధికారులు ఉన్నారని చెప్పక తప్పదు. ఇదే విషయాన్ని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఏడూళ్ళ బయ్యారం అటవీ శాఖ ఆ రేంజ్ పరిధిలోని ప్రాంతాల నుండి ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల ద్వారా పెద్ద ఎత్తున అడవిలోని వృక్షాలను గొడ్డలి వేటితో నేలకు ఒరిగిన అనంతరం వాటిని ఒక వద్దకు చేర్చి గోదావరి ప్రాంతంలో వ్యాపారాలు చేస్తున్నటువంటి వారికి పలు మార్గాల ద్వారా చేరవేసే వ్యవహారం కొద్ది రోజులుగా కొనసాగుతుందని చెప్పాలి. అటవీ అధికారుల తీరు వింత పోకడ. నిరంతరం పర్యవేక్షణలో ఉండి అటవీ నుండి ఎటువంటి సంపద అక్రమంగా తరలిపోతున్న వాటిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాల్సింది పోయి. అక్రమార్కులతో బేర సారాలు చేస్తూ ఫైన్ వేస్తామంటూ అధికారులు వాళ్ళు చుట్టూ తిరగడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉంది. ఈ తతంగమంతా చూస్తుంటే పలు అనుమానాలకు దారితీసే పరిస్థితి నెలకొని ఉంది. ఇదే విషయమై సంబంధిత అటవీ రేంజ్ అధికారిని వివరములు కోరేందుకు ప్రయత్నించిగా అందుబాటులో లేరు. ఫైన్లతో బేరసారాలు... అడవి నుంచి అక్రమంగా తరలివచ్చిన అడవి సంపదను సంబంధిత అటవి రేంజ్ కార్యాలయానికి తరలించి వారిపై కేసులు నమోదు చేయాల్సింది పోయి.... వారితో బేరసారాలు కొనసాగిస్తూ ఫైన్లు వేసే పరిక్రియను కొనసాగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఈ తతంగం వెనుక ఓ అధికారి హస్తం ఉన్నట్లు సమాచారం.



## ప్రతి ఒక్కరికి సమాజసేవతోపాటు భగవంతుని సేవకులం కావాలి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి



కామారెడ్డిబీ మార్చి 05,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రతి ఒక్కరికి సమాజ సేవతో పాటు భగవంతునికి సేవకులమై ఉండాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. బుధవారం దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో ప్రహరీ గోడ పూర్తి చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజల సేవతోపాటు దేవుడి దైవం పొంది మంచి మార్గంలో సమాజాన్ని నడిపించడంలో ప్రతి మానవుడి సహకారం మార్గదర్శకంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలన్నారు. సమాజానికి దేవుడికి చేసే సేవను డబ్బుతో వెలకట్టలేమని దీనిని రేపటి భావితరాల యువత ఇదే బాటలో నడిచి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ముదిరాజ్ సంఘం సదర్ సంఘం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మౌనిక న్యూ మాంటిస్సోరి పాఠశాలలోఘనంగా స్వపరిపాలన దినోత్సవం



పాలక వీడు (తెలంగాణ పత్రిక) మార్చి:-5పాలకీడు మండల కేంద్రంలో ఉన్నటువంటి మౌనిక న్యూ మాంటిస్సోరి పాఠశాలలో బుధవారం రోజున స్వపరిపాలన దినోత్సవ సందర్భంగా విద్యార్థి, విద్యార్థులు ఒకరోజు పాటు ప్రధానోపాధ్యాయులు గా ప్రణయ్ తేజ్ , ఎంఈఓ గా శ్రీశాంత్, డీఈవో గా వర్షిని, కలెక్టర్ గా ఐశ్వర్య, జాయింట్ కలెక్టర్ గా గౌతం, డిప్యూటీ డీఈవోగా స్రవంతి, ఎడ్యుకేషన్ మినిస్టర్ గా చరణ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పాత్ర నిర్వహించి విద్యార్థులు తన అనుభవాలను పంచుకున్నారు.ప్రిన్సిపాల్ ఆదిమల్ల గోపి, ఉపాధ్యాయులు శైలజ ప్రతాప్, నారాయణమ్మ,శ్రీలత, వనిత, శిరీష, సౌజన్య, మమత, మరియు విద్యార్థిని విద్యార్థులు, నాన్ టీచింగ్ పాల్గొన్నారు.


## మహిళ దినోత్సవ వేడుకలకు కలెక్టర్ ను ఆహ్వానించిన గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమైక్య సభ్యులు




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 5 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐ డి ఓ సి కలెక్టర్ కార్యాలయంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మార్చి 11 మంగళవారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఆహ్వానం అందజేసిన గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత, ఉమా దేవి, లావణ్య పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు

పినపాక,, మర్చి 5(తెలంగాణ పత్రిక) మండలంలోని గుత్తికోయ వలస ఆదివాసి గ్రామాలైన మల్లారం మద్దులగూడెం ఎర్రకుంట చింతలపాడు సుందరయ్య నగర్ తో పాటు పలు ప్రాంతాలలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాల్ పోస్టర్లు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. తాజాగా వెలసిన పోస్టర్లు మావోయిస్టులకు వ్యతిరేకంగా ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో ఉండటం గమనార్హం. "శాంతియుత జీవనం మన హక్కు" "అనుమానితుల సమాచారం ఇద్దాం - పోలీసులకు సహకరిద్దాం" "మావోయిస్టులు వద్దు - అభివృద్ధి ముద్దు" అంటూ పేర్కొన్న పోస్టర్లు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం దర్శనమిచ్చాయి. అయితే ఈ పోస్టర్లు 'తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్' పేరుతో వెలవడంతో మండలం లో సంచలన చర్చనీయాంశం గా మారింది. ఇన్నాళ్ళు గుంభనంగా ఉన్న ఏజెన్సీ గ్రామాల్లో పోస్టర్లు వెలవడంతో వలస ఆదివాసి గ్రామాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.






## నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో పాత కేసులలో సీజ్ చేసిన గంజాయి మరియు అల్ప్రజోలం లను డిస్పోజ్ చేయటం జరిగింది







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-5 : జక్రన్ పల్లి మండలంలోని పడకల్ విలేజ్ లోగల సిరి మెడికేర్ సర్వీసెస్ లో ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి.హెచ్. సింధు శర్మ, ఐపీఎస్ , డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దర్యాప్తు ముగిసిన అనంతరం నిజామాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లలోని 23 కేసులలోని పట్టుబడిన గంజాయి 616 కేజీల 837 గ్రాములు, మరియు అల్ప్రాజోలం- 3, కేజీల 444 గ్రాములు,గంజాయి మరియు అల్ప్రాజోలం లను డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఇన్చార్జి కమిషనర్ ఆఫ్ పోలీస్ సింధు శర్మ ఐపీఎస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అడిషనల్ డీ.సీ.పీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏ.సి.పి రాజ వెంకట్ రామ్ రెడ్డి, సిసిఆర్బి ఏ.సి.పి రవీందర్ రెడ్డి సభ్యుల సమక్షం లో జక్రాన్ పల్లి మండలం పడకల విలేజ్ శివార్ లోని సిరి మెడికేర్ సర్వీసెస్ భవనము నందు గంజాయి, మరియు అల్పజోలం లను కాల్చివేయడం జరిగినది.

## మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

# చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ప్రారంభం

**మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు**

**-అడిషనల్ ఎస్ పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్-ఛత్తీస్గడ్ రాష్ట్రం సరిహద్దు ఏజెన్సీ గ్రామాల నుండి కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న జట్లు**





చర్ల మార్చి 5 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువత ప్రతిభను బయటకు తీసేందుకు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నుండి మూడు రోజుల పాటు మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. చర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్ పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్ ఐపీఎస్ పాల్గొన్నారు. భద్రాచలం ఏ ఎస్ పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రారంభమైన ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 49 గ్రామాల జట్లు నమోదు చేసుకున్నారు. ఇందులో జిల్లాకు సరిహద్దులో ఉన్న చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలలో క్రీడాకారులను కూడా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. యువత చాలా మంది రక రకాల కారణాలతో చదువును మధ్యలోనే ఆపేసి పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నారని, చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చి ప్రత్యేక గుర్తింపు సాధించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, గెలుపోటములు



సహజమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి ఇటీవల మహిళల క్రికెట్లో తనదైన శైలిలో ప్రతిభను కనబరిచి టీమ్ ఇండియా వరల్డ్ కప్ సాధించేలా కృషి చేసిన గొంగిడి త్రిష ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత వారి ప్రతిభను చాటుకునేందుకు జిల్లా ఎస్ పీ సారధ్యంలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలను కల్పించేందుకు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం జిల్లా పోలీసు శాఖ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అనంతరం భద్రాచలం ఏ ఎస్ పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ ఈ పాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పోలీసు వారు చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తూ వారి భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయులై ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులు

**- విద్యార్థుల, ఉపాధ్యాయుల మధ్య స్నేహబంధం ఉన్నప్పుడే పాఠంశం సభలికృతం అవుతుంది**

పెబ్బేరు మార్చి 05(తెలంగాణ పత్రిక ) పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రం జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా 34 మంది పిల్లలు వివిధ పాఠ్యాంశాలను బోధించి అల్లరింపజేశారు. కలెక్టర్ గా సానియా, డిఈఓ, కీర్తన, ఎంఈఓకీర్తి కుమార్ రెడ్డి, హెచ్ఎం అయేషా, వ్యవహరించారు. ఉపాధ్యాయులు ముర్తుజావలి, దశరథం, భాను ప్రసాద్ ,నందిని నవ్య, అశోక్ ,జయ కుమార్ ,మల్లేష్, చరణ్ కృష్ణ, జనార్ధన్, గాయత్రి తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ. విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు. తరగతి గది ఎంతో ఉన్నతమైనదని విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య స్నేహ సంబంధం పరిఢవిల్లినప్పుడే పాఠ్యాంశం సఫలీకృతమవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రంగారెడ్డి, శ్రీవిద్య, నరసింహ



గౌడ్, సుదర్శన్, డి కృష్ణయ్య, ఇంద్రా రావు,అరుణ, నాగమణి ,బీసన్న,ప్రసన్నకుమారి, నరసింహా ,కురుమయ్య,మౌనిక, మన్నెమ్మ, షర్మిష్టదేవి వాణిశ్రీ,సాయిగీత, వాణిశ్రీ ,జయ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.

## బీడీ కార్మికులకు వెయ్యి బీడీ లకు పెరిగిన కరువు భత్యం

**తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు యస్సిద్దిరాములు**

కామారెడ్డి, మార్చ్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలలో బీడీలు చెడుతున్న కార్మికులకు ఏప్రిల్ మాసం నుండి కరువు భత్యం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని బహుజన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరియాల సిద్ధ రాములు బుధవారంనిజామాబాదు జిల్లా కేంద్రం లో శివాజీ నగర్ లో ఉన్న తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయం లో రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ అగ్రిమెంట్ ప్రకారం బీడీ కార్మికులకు నిత్య అవసరాలకు ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రభుత్వం కరువు భత్యం ,పెంచుతుంది, మా కార్మిక సంఘాల తో చేసుకొన్న అగ్రిమెంట్ ప్రకారం 2024 జనవరి నుండి డిసెం బర్,2024,వరకు వినిమయ ధరల పెరుగుదల అనుగుణం గా,1809 పాయింట్ల నుండి 1913 పాయింట్ల పెరిగింది, అంటే,104,పాయింట్లు పెరిగిం ది, పాయింట్ కు 10,పైసలు చోప్పున కరువు భత్యం %ఎణాా% రూ,10-40,పైసలు పెరిగింది, ఈ పెరుగుదల ప్రకారం "వెయ్యి బీడీలకు" అన్ని కలుపుకుంటే" వెయ్యి బీడీ




లకు"మొత్తం,261-97 పైసలు,చెల్లించాలి, ఈ అగ్రిమెంట్ ప్రకారం,మే, బీడీ ప్యాకర్లకు,నెలసరి ఉద్యోగుల కు, రోజు 10-40,పైలు,నెల ఒక్కంటికి "312,రూ,లు" పెరిగింది,ఈ పెరిగిన కరువు భత్యం %ఎణాా%,ను తెలంగాణ రాష్ట్రములోని బీడీ యాజమాన్యం బీడీ కార్మికులకు తేదీ-1-4-2025 నుండి చెల్లించాల్సి ఉంటుంది, బిఎల్ టీయూ నిజామాబాదు జిల్లా నాయకులు, గోవింద్, రాజా మణి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నుచెల్లించాలని మున్సిపల్ అధికారుల నిరసన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-5 ఆర్మూర్ మండల కేంద్రంలోని మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయిలు భారీగా పెరిగిపోతున్నాయి. కొందరు ఏళ్లుగా చెల్లించకపోవడంతో రూ. లక్షల్లో బకాయి పడుతున్నారు. కట్టేవారు కడుతూ పోతుంటే.. మరికొందరు తప్పించుకు తిరుగుతున్నారు. దీంతో ఇలాంటివారి నుంచి ఆస్తి పన్ను రాబట్టడానికి మున్సిపల్ అధికారులు ముప్పు తిప్పలు పడుతున్నారు. తాజాగా మున్సిపల్ సిబ్బంది ఓ ఇంటి ఎదుట బైఠాయించి నిరసన తెలిపిన ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని యోగేశ్వర కాలనీలో మున్సిపల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఆస్తిపన్ను వసూలు చేస్తుండగా.. ఓ ఇంటి యాజమాని ఆస్తి పన్నును నాలుగేళ్లుగా కట్టకపోవడంతో సుమారు రూ. లక్షకు పైగా బకాయి పేరుకుపోయింది. దీంతో ఆస్తి పన్ను చెల్లించాలని అధికారులు ఆ ఇంటి ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

## విద్యార్థులు విజయోస్తు....!

**పరీక్షలంటే ఒత్తిడికి గురవుతున్నారా? ఫోన్ చేయండి!**




వరంగల్ జిల్లా మార్చి 05 (తెలంగాణ పత్రిక) ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని, విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు. ఈ నెల మార్చి 5,2025, నుండి ఈనెల 25వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు నిత్యం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. ఈ రోజు నుంచి పరీక్షలు సమీపిస్తున్నా కొద్దీ విద్యార్థుల్లో ఆందోళన మొదలై తీవ్ర ఒత్తిడికి గురువుతుంటారు. వారి ఒత్తిడి, ఆందోళనలను దూరం చేసే దిశగా, సెర్ఫ్ సిసి, మానసిక నిపుణుడు బొజ్జ సురేశ్. 'ఫోన్ చేయండి!' కార్యక్రమం ఏర్పాటు చేసింది. విద్యార్థులుగాని, వారి తల్లి దండ్రులు సమస్యను నేరుగా చెప్పే వెసులు బాటు కల్పిస్తోంది.సంప్రదించాల్సిన నెంబరు: 8008200870, 7801078784 ఫోన్ చేయటం వీలు కాకపోతే వాట్సాప్ కు పేరు, చిరునామా, సమస్యను సంక్షిప్తంగా వివరిస్తే చాలు..

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 5 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం :ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా లక్ష్మీదేవిపల్లిలోని నలంద జూనియర్ కళాశాల నందు గల పరీక్షా కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రావేప్ విద్యార్థినుల నర్సరీ సందర్శన



కొడిమ్యాల మార్చి 05.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పెంచిన నర్సరీని ఈరోజు రావేప్ విద్యార్థినులు స్రవంతి ,స్పందన, సోనీ, సత్య ,జోష్ణ మరియు మాజీ సర్పంచ్ వెలుముల రాంరెడ్డి సందర్శించారు.మొదట విద్యార్థినులు ఈ నర్సరీలోని మొక్కలకు రోస్ క్యాన్ తో నీళ్లు అందించడం జరిగింది.నర్సరీలో వచ్చే వర్షాకాలంలో నాటుటకు జట్రోఫా, రైన్ ట్రీ ,కానుగా, చింత , సీతాఫలం ,ఉసిరి ,సిసో మొదలగు 13,000 మొక్కలను పెంచి నాటుటకు అధికారులు నిర్ణయించడం జరిగింది.నర్సరీ బాధ్యులు ఎంపీడీవో- స్వరూప , ఏపీవో-సతీష్ ,టెక్నికల్ అసిస్టెంట్ -గౌతమి మరియు ఫీల్డ్ అసిస్టెంట్- మహేందర్ రెడ్డి ,పంచాయతీ సెక్రెటరీ- జ్యోతి నేతృత్వంలో ఇట్టి మొక్కలు పెంచడం జరిగింది.వీటి రక్షణకై గ్రీన్ షేడ్ నెట్ పందిరి వెయ్యడం జరిగింది.

## సోమప్ప సోమేశ్వర దేవాలయం హుండీ లెక్కింపు



నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) మార్చి:-5: బృగుమాలిక సోమేశ్వర స్వామి దేవస్థానం సోమవారం గ్రామం నందు ఈరోజు హుండీ లెక్కించగా ఒక సంవత్సరంది ఒక లక్ష పదివేల 876 వచ్చినది టికెట్ల ద్వారా 63900 కొబ్బరికాయల ద్వారా ఒక లక్ష 5000 రూపాయలు లడ్డు పులిహోర ద్వారా 85 వేల రూపాయలు మొత్తం మూడు లక్షల 64 వేల 776 రూపాయలు వచ్చినది హుండీ లెక్కింపు నాకు మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు పర్యవేక్షణ అధికారిగా మరియు చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ ధర్మకర్తలు లోడంగి లక్ష్మయ్య పెండెం సైదులు సోమయ్య బాలామణి ఆలయ పూజారి శ్రీనివాస్ శాస్త్రి నాగు నాయక్ కృష్ణారావు బిక్షం వెంకయ్య సైదులు నరసయ్య వెంకటేశ్వర్లు శీను వెంకన్న లక్ష్మయ్య అజిత్ అజయ్ చందు కిట్టయ్య సురేష్ రవి లింగయ్య గోపాలకృష్ణ మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. కరెంట్ కోసం నిధుల కై కలెక్టర్ కు ఫోన్.



ఎంపీ బలరాం నాయక్: (తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 5: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. ఎంపీగా గెలుపొందిన అనంతరం తొలిసారిగా ఆయన బుధవారం మండలానికి వచ్చారు. పార్వతమ్మ గూడెం లోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి గృహంలో ఆయనను పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన నాయకులు కార్యకర్తలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల పంటలకు ఎస్సారెస్పీ జలాలను పూర్తిస్థాయిలో అందించాలని అధికారులను ఫోన్ లో ఆదేశించారు. మండల కేంద్రం నెల్లికుదురు లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీకి విద్యుత్ లైన్ ఏర్పాటుకు తక్షణమే రూ. 3,50,000 విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ను చరవాణి లో ఎంపీ కోరారు. పలు సమస్యలపై నాయకులు కార్యకర్తలు ఎంపీకి వినతిపత్రం అందజేశారు. అధ్యక్షులు యాదవ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, రత్నపురం యాకయ్య, దేగల వెంకన్న, తిరుపతా చారి, ప్రణయ్, జాదు నాయక్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాదు రమేష్ రెడ్డి-స్వాతి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 5):-తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు ముఖ్య అనుచరుడు సాదు రమేష్ రెడ్డి-స్వాతి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి యొక్క వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సంతోషాలతో ఆయురారోగ్యాలతో సౌభాగ్యాలతో విలసిల్లాలని కోరుకుంటూ పలు రకాలైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సాధు స్వభావం చక్కటి పలకరింపు ఎవరికైనా సమస్య ఉందంటే తెలుసుకొని వారికి నేనున్నానని ధైర్యం ఇచ్చే ఇలాంటి వారు అరుదుగా ఉంటారని కొనియాడటం జరిగింది ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ కరాటే వేణు నల్లబోలు ప్రవీణ్ రెడ్డి, ఎల్లు విజయ్ రెడ్డి దుంపటి సందీప్. గుండుమల్ల అంజి. తదితరులు పాల్గొన్నారు

## ముత్యంపేటలోహెచ్ఐవి పై కళాజాత ప్రదర్శన

కామారెడ్డి, మార్చ్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేటలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో బుధవారం హెచ్ఐవీ, ఎయిడ్స్ పై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఐవి వ్యాప్తి, నివారణ జాగ్రత్తలు గురించి కళాబృందం సభ్యులు తమ పాటల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి యాదగిరి, ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు, ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, లింకు వర్కర్ స్కీం సూపర్వైజర్ జ్యోతి, లింకు వర్కర్ బాలకిషన్, దోమకొండ మండల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు బుర్రి రవికుమార్, డివిజన్ సభ్యులు కంది వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### .కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నూతనకల్, మార్చ్5, (తెలంగాణ పత్రిక) నూతనకల్ మండల కేంద్రం లో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పొలాలకి బాట కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను పొలాల డొంక రోడ్డులో మోటార్ సైకిల్ పై రెండు కిలోమీటర్లు వెళ్ళి పరిశీలించారు. మీకు రోజు పని కల్పిస్తున్నారా, డబ్బులు సమయానికి ఇస్తున్నారా, త్రాగనీరు, నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేస్తున్నారా అని ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులు అయి స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకుంటుండంగా కలెక్టర్ ఆకస్మికంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా ఒక్కరోజు వివిధ పాత్రదారులుగా వ్యవహరించటం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, శ్రద్ధతో చదివి వచ్చే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కలెక్టర్ ప్రోత్సాహించారు. అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. నూతనకల్ నర్సరీ, పల్లె ప్రకృతి



వనం పరిశీలించి వేసవిలో నర్సరీ నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకి సూచించారు. మొక్కలకి నీడ కొరకు షెడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని, మొక్కలు అన్ని బ్రతికేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సునీత, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎ పి ఓ శ్రీరాములు, యం ఈ ఓ రాములు, ఉపాధ్యాయులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ




తెలంగాణ పత్రిక, నల్లగొండ మార్చి 05: సైబర్ జాకృత్క దివాస్ సందర్భంగా నల్గొండ మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, నల్గొండ సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, నల్గొండ డి.ఎస్.పి కే శివరాం రెడ్డి సూచన మేరకు నల్గొండ వన్ టౌన్ పరిధిలోని నల్గొండ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సైబర్ జాకృత్క దివాస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సైబర్ నేరాలు పలు రకాలుగా ఉంటాయని ఎపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్, సైబర్ స్టాకింగ్, వర్క్ ఫ్రం హెూం పేరుతో మనల్ని ఆ కర్షితులను చేస్తూ, కొన్నిసార్లు భయభ్రాంతులకు గురి చేస్తూ మన నుండి డబ్బులను కాజేస్తారని వివరించారు. అట్టి వాటిని నమ్మకూడదని, ఒకవేళ డబ్బులు నష్టపోతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని, తదుపరి సమీప పోలీస్ స్టేషన్ ని సంప్రదించమని తెలియజేశారు. నేటి సమాజంలో ఇంటర్నెట్ వినియోగం పెరిగిందని, వాటిపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియా వాడకం సరైన పద్ధతిలో ఉండాలని, మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టుకోకూడదని, ఇంటర్నెట్ అనేది జ్ఞానాన్ని పెంచుకోవడానికి తప్ప, మరొక విధంగా వాడకూడదని, ముఖ్యంగా విద్యార్థినిలు వారి వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడం మంచిదని, అపరిచిత వ్యక్తులను ఫేస్బుక్లో గాని, ఇంస్టాగ్రామ్ లో గాని, మరి ఏ విధమైన సోషల్ మీడియా సైట్లలో స్నేహితులుగా యాక్సెప్ట్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ లను అటెండ్ చేయకూడదని, అదేవిధంగా విద్యార్థులు బెట్టింగ్ యాప్ లకి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు మొదట డబ్బు ఆశ చూపి, తదుపరి మన ఫోన్లో ఉన్న డేటాను తస్కరించి, తద్వారా మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేస్తారని వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించడం జరిగింది. అదే విధంగా ప్రతి సోమవారం సైబర్ నేస్తం కార్యక్రమంలో భాగంగా బాధితులు తమ సమస్యల పరిష్కారం కొరకు 87126 58079 కాల్ చేసి మీ సమస్యలు తెలుసుకోగలరని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ఫ్యాకల్టీ, సైబర్ క్రైమ్ డిఎస్పి లక్ష్మీనారాయణ , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , ఎస్సై సైదులు , సైబర్ క్రైమ్ సిబ్బంది రియాజ్, మోక్షిత్, ఫారుక్, మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### జోరుగా గుట్కా వ్యాపారం.!

# పినపాక గడ్డ.. గుట్కాకు అడ్డ

### యేదేచ్ఛగా విక్రయాలు- నిషేధం ఉత్తి మాటేనా.... అధికారుల కే సవాలు విసురుతున్న గుట్కా రాయుళ్లు -పెడదారి పడుతున్న యువత

పినపాక,, మార్చి 5(తెలంగాణ పత్రిక): పినపాక నియోజకవర్గం లో పలు మండలాలలో గుట్కా దందా జోరుగా సాగుతుంది. ఓవైపు మత్తు పదార్థాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతున్న, నియోజకవర్గంలో మాత్రం విచ్చలవిడిగా గుట్కా వ్యాపారం సాగుతుంది. ఈ వ్యాపార వెనక కొందరు పెద్ద బాబుల పాత్ర ఉన్నట్లు తెలుస్తుంది. కర్ణాటక రాష్ట్రం నుండి హైదరాబాదుకు, అక్కడనుండి నియోజకవర్గంలోని మండల కేంద్రాలకు తరలించి స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేసుకొని, తమకు అనుకూలమైన వ్యక్తులను నియమించుకొని, గుర్తు సప్పుడు కాకుండా తెల్లవారుజామున, అర్ధరాత్రి వేళలలో పాన్ షాప్లకు తరలించి పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. అంబర్, కైని, పొగాకు ఉత్పత్తులు, ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ అడ్డగోలుగా లభిస్తున్నాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అంబర్, గుట్కాల కు ఇతర, మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. ఈ దందా కొద్దీ సంవత్సరాలుగా సాగుతుందని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. వీటికి బానిసలై యువత అనారోగ్యం భారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంది. నిషేధిత అక్రమ వ్యాపారం మాత్రం ఆగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మరోవైపు గుట్కా దందాను నడిపిస్తున్న వ్యాపారులు ఏజెంట్లతో గ్రామాల్లోని



కిరాణా షాపులకు సరఫరా చేస్తున్నట్టుగా విమర్శలు వినిపిస్తున్నాయి. అదే విధంగా నిషేధిత సరుకు కు కాపలాగా మనుషలను ఏర్పాటు చేసుకుని వ్యాపారాన్ని విస్తరింపజేసినట్టుగాతెలుస్తోంది. అనతికాలంలోనే సదర్ వ్యాపారులు ఈ వ్యాపారంతో రూ.కోట్లకు పడగలెత్తినట్టుగా పలువురుచర్చించుకుంటున్నారు. ఈ అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట పడడం లేదని, పేద ప్రజలు, యువకులు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు గుట్కా దందాను కట్టడి చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 05, (తెలంగాణ పత్రిక):సంగారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 54 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగాయి. మొదటి రోజు 18 వేల 296 మంది విద్యార్థులు 97.05 శాతం పరీక్షలకు హాజరయ్యారు. కాగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 18వేల 852 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 556 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. జనరల్ కేటగిరిలో 17 వేల 907 మంది విద్యార్థులు, ఒకేషనల్ లో 945 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా అందులో జనరల్ లో 17 వేల 415 మంది విద్యార్థులు, ఒకేషనల్లో 880 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. జనరల్ లో 492 మంది విద్యార్థులు, ఒకేషనల్లో 64 మంది విద్యార్థులు, మొత్తం 556 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. కాగా పరీక్షా కేంద్రాలను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. అదే మాదిరిగా మరో ముప్పై సెంటర్లను ఇంటర్మీడియట్ ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్లు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో 34వేల 614 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఫ్లయింగ్ స్క్వాడ్స్, సెట్టింగ్స్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పటిష్టమైన పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరామ్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మందమర్రి తాపీ మేస్త్రీ సంఘం గౌరవాధ్యక్షుడిగా బండి సదానందం



మందమర్రి మార్చి 05 (తెలంగాణ పత్రిక):పట్టణ తాపీ మేస్త్రీ సంఘం గౌరవ అధ్యక్షులుగా బండి సదానందంయాదవ్ ను ఎన్నుకున్నారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బండి సదానందం మాట్లాడుతూ తాపీ మేస్త్రీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే, ఎంపీల సహకారం తో కార్మికుల హక్కులు, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వరుసగా గుడిలో పలు దొంగతనాలు వ్యక్తి అరెస్ట్

### స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్



ముస్తాబాద్ మార్చ్ 05 (తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండల కేంద్రంలోని గత కొన్ని నెలలుగా ముస్తాబాద్, చుట్టు ప్రక్కల గ్రామాలైన గూడూరు. మొర్రాయిపల్లె గ్రామాలలో తాళం వేసి ఉన్న గుడిలలోకి చొరబడి హుండిని పగలగొట్టి అందులోని డబ్బులను గుడిలోని విలువైన వస్తువులను దొంగతనం చేసి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో జలుసాలు చేస్తూ దొంగ అయిన తేర్లుమద్ది గ్రామానికి చెందెన మామిండ్ల ఆంజనేయులు. తండ్రి పెంటయ్య అను వ్యక్తిని బుధవారం రోజున ఉదయాన ముసాబాద్ శివారులోని ఎమ్మార్ గార్డెన్ దగ్గర పోలీసులు పట్టుకొని రిమాండ్ కి పంపామని స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## వెల్దుర్తిలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం



వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్05 తెలంగాణ దినపత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం 96 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. సీసీ కెమెరా నిఘా మధ్య వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. 9 గంటల ఐదు నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. మాస్ కాఫింగ్ జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు.

## ఎర్రతట్టు జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష



వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్05 తెలంగాణ దినపత్రిక:ఎర్రతట్టు జ్వరంపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష సూచించారు. బుధవారం వెల్దుర్తి మండలం కుకునూరు గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇటీవల ఒక విద్యార్థికి ఎర్రతట్టు పాజిటివ్ రావడంతో స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎర్రతట్టు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవాలని సూచించారు. ఎర్రతట్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## మొదటిరోజు ప్రశాంతంగా జరిగిన ఇంటర్ పరీక్షలు

వరంగల్ జిల్లా మార్చి 05 (తెలంగాణ పత్రిక): హనంకొండ చౌరస్తా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి అన్ని కళాశాలల వారి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం రోజు ప్రారంభం అయ్యాయి హనంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాయడానికి ఉదయం 9 గంటలకు గాను ముందుగానే వారివారి తల్లి తండ్రులు కూడా పరీక్ష కేంద్రం వద్దకి వచ్చారు, మొదటి రోజు ప్రశాంతంగా అధ్యాపక బృందం నిర్వహించారు...

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించిన ఎంపిడి




కామారెడ్డి, మార్చి 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని సీతారాంపల్లిలో ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిమిత్తము ఎర్రోళ్ల రాజయ్య కి మంజూరు కావడం జరిగింది ముగ్గు పోయడం జరిగింది ఇందులో భాగంగా ఎంపీడీవో , గృహ నిర్మాణ శాఖ డిఈఏఈ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ డంపింగ్ యార్డ్ లను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి కె కల్పన



నర్సంపేట మార్చి 05 (తెలంగాణ పత్రిక): జిల్లా పంచాయతీ అధికారి కే కల్పన బుధవారం రోజు లక్ష్మీపురం కేశవపురం గ్రామపంచాయతీలలో నర్సరీ డంపింగ్ యార్డ్ పరిశీలించడం జరిగింది. డంపింగ్ యార్డ్ లు వర్మీ కంపోస్ట్ ప్రిపరేషన్ ప్రాపర్ గా చేయాలని ఆదేశించడం జరిగింది.అలాగే ఈనెల 20వ తేదీలోపు 100% ఇంటి పన్నులు నల్ల పన్నులు ట్రేడ్ లైసెన్సులు వసూలు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్ లక్ష్మీపురం పంచాయతీ కార్యదర్శి కొండల్ రెడ్డి కేశవపురం పంచాయతీ కార్యదర్శి ఏ సంతోష్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## కల్తీ కల్లు విక్రయాలు మానుకోవాలి కామారెడ్డి డి.ఎస్.పి చైతన్య రెడ్డి




కామారెడ్డి, మార్చి 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి డివిజన్ పరిధిలో కల్తీకల్లు విక్రయాలపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు కల్తీ కల్లు విక్రయాలు అర్కటాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడంతో పోలీసుల వద్దకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి కల్తీకల్లు విక్రయాలు చేపడుతున్న దుకాణాలపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు పోలీసులకు కల్తీ కల్లు అమ్మకాలు చేపడుతున్న దుకాణాల వివరాలను తెలుపడంతో పోలీసులు ఐదు కల్తీ దుకాణాల కు తాళాలు వేసి విక్రయాలు మురికి వేయించారు గత నెల 25న కామారెడ్డి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కల్లు వస్తే దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కామారెడ్డి అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య రెడ్డి కల్లు ముస్తదారులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చి పంపించారు కల్తీకల్లు విక్రయిస్తున్న దుకాణాల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కల్లులో మత్తు పదార్థాలు కల్పవద్దని ఆమె హెచ్చరించారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ చిట్టపుర్ ఐక్యవేదిక నాయకులకు సన్మానం



మల్లాపూర్ మార్చి 6 2025 (తెలంగాణ పత్రిక )మల్లపూర్ మండలం చిట్టపుర్ గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్యవేదిక ఏర్పాటు చేసి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్న తరుణం లో వారికి ,జగిత్యాల జిల్లా ముదిరాజ్ మహా సభ జిల్లా ఉప అధ్యక్షులు బోయిని హన్మాండ్లు బీసీ సంఘ నాయకులు మాజీ ఉప సర్పంచ్ గజ్జి రాజారెడ్డి,మున్నూరు కాపు యువజన నాయకులు కొండ మధు పటేల్, నకపోడ్ మండల్ ఉప అధ్యక్షులు అడేపు వెంకటేష్, మంగలి సంఘం నాయకులు జకినపెల్లి రాములు చిట్టాపూర్ వెల్లి బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక నాయకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు చేస్తున్న పోరాటంపై పూర్తిగా అధ్యయనం చేసి చర్చించి ఒక్కొక్కరితో మాట్లాడి పూర్తిగా అధ్యయనం చేయడం జరిగింది వారికి సంపూర్ణ మద్దతు దిశగా మరియు వారు చేస్తున్న ఉద్యమానికి పోరాటానికి మద్దతు పరకటించడం జరిగింది,

## నీట్ పరీక్ష కోసం సెంటర్లను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట, మార్చి 05 (తెలంగాణ పత్రిక): మే నెలలో జరిగే నీట్ పరీక్షను సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు అనువైన పరీక్ష కేంద్రాల కోసం బుధవారం ప్రభుత్వ బాలికల హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మల్టీపర్పస్) మరియు ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పరిశీలించారు. జాతీయస్థాయిలో నిర్వహించే ఈ నీట్ పరీక్ష కోసం నేషనల్ టెస్టింగ్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం పరీక్ష కేంద్రాలలో గల గదుల సంఖ్య, పార్కింగ్ సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్ లను పరిశీలించారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు తదితర కాలేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిలోంచి అన్ని సౌకర్యాలతో కూడిన మూడు సెంటర్లను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, ఈడిఎం ఆనంద్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మొదటి గ్లూకోమా కేంద్రం నల్గొండ జిల్లాలో ఏర్పాటు

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 05:రాష్ట్రంలోనే మొదటిసారిగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్లూకోమా కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి.రాబోయే రెండు మాసాలలో నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మోడల్ పిహెచ్ సిలు గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. గ్లూకోమా వల్ల వచ్చే కంటి వ్యాధుల నిర్ధారణకు సంబంధించి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ,దీని ద్వారా 40 సంవత్సరాలు పైబడిన వారందరూ వారి కంటిచూపుకు సంబంధించిన గ్లూకోమా పరిస్థితులను తెలుసుకోవడమే కాకుండా, గ్లూకోమా ఉన్నట్టు గుర్తించినట్లయితే కంటి చూపు పోయే ప్రమాదం నుండి రక్షించుకోవచ్చని తెలిపారు.రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్య ఇస్తున్నదని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలతో ఒక ప్రాథమిక వైద్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు .ఇందులో సాధారణ ప్రసవాలతో పాటు, చిన్న చిన్న ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో వేసవిలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రి తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత అన్ని పాఠశాలు, హాస్టళ్లలో మరమ్మతులు చేపడతామని తెలిపారు. కనగల్ నుండి నాగార్జునసాగర్ సాగర్ హైవే కలిపే విధంగా 15 కోట్లతో రోడ్డుకు టెండర్లు పిలవడం జరిగిందని వెల్లడించారు. అలాగే కనగల్ మండలానికి 60 కోట్లతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కనగల్ , తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలు మంజూరయ్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి అద్దె భవనాలలోనైనా వీటిని నిర్వహించదానికి చర్యలు తీసుకోవాలని, వీటికి పక్క భవనాలు సైతం నిర్మిస్తామన్నారు. నల్గొండ నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లేముల ద్వారా అన్ని చెరువులకు నీరు ఇవ్వడం జరిగిందని, ఎస్ఎల్ బీసీ సంఘటన దురదృష్టకరమని, అయితే త్వరలోనే ఎస్ఎల్ బి సి టన్నెల్ పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కనగల్ పి హెచ్ సి లో గ్లూకోమా కేంద్రంతోపాటు, అధునాతన ఆటో క్లేవ్స్ ,డిజిటల్ వేవ్ మిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఆర్ అండ్ బి శాఖ మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్లూకోమా మిషన్ ద్వారా కంటికి సంబంధించిన సమస్యలను గుర్తించవచ్చని, గ్లూకోమాకు మందు లేదని, ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్టు ఆమె వెల్లడించారు . పేదవారు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ సుపర్ణ మహేంద్ర తదితరులు మాట్లాడారు.డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుగోపాల్ రెడ్డి ,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, టి జి ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, ఆర్డీఓ అశోక్ రెడ్డి ,డిఎస్పి శివశంకర్ రెడ్డి, కనగల్ పి హెచ్ సి వైద్య అధికారి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు ఉన్నారు.

## రైతులతో కలిసి సింగసముద్రం నాలా పెద్ద కాలువను సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 5:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగసముద్రం నాలా పెద్ద కాలువను బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి రైతులతో కలసి సందర్శించారు పెద్ద కాల్వ కింద ఉన్నటువంటి దాదాపు 1500 ఎకరాల పంట పొలాలు నీళ్లు రాక ఎండిపోయే దశకు చేరాయని రైతులు ఆందోళన చెందుతూ పలుసార్లు విన్నవించగా ఈరోజు రైతులతో కలిసి ఆ యొక్క కాలువను సందర్శించి సంబంధిత అధికారులతో రైతుల గోసను అధికారులకు విన్నవించడం జరిగినది సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి కనీసం రెండు రోజులకు ఒకసారి ఈ యొక్క కాలువలకు నీరు విడుదల చేయాలని లేకపోతే రైతులు పెద్ద మొత్తంలో నష్టం జరుగుతుందని రైతులకు నష్టం జరిగితే కనుక భారతీయ జనతా పార్టీ ఊరుకోదని రెండు రోజుల వరకు నీళ్లు వదలక పోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గంట అశోక్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీది ప్రసాద్ రెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్ యువ మోర్చా అధ్యక్షుడు విగ్నేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ స్వామి తోపాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

### - రాజగోపాలపేట ఎస్సై ఆసిఫ్



నంగునూరు, మార్చి 5 (తెలంగాణ పత్రిక):సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ సూచించారు. పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆసిఫ్ మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు నేరుగా ఫోన్ చేసి ఓటీపీ వంటివి అడగరనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. ఏదైనా అవసరం ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లి నిజానిజాలు తెలుసుకోవాలని చెప్పారు. అనుకోకుండా ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఇసుక, ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల రవాణా,విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాన్ని నడపాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా కుంగదీస్తుందన్నారు.అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలని గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారనే విషయాలను గమనిస్తుం డాలని వివరించారు. రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు తంత్రాలు మూఢ నమ్మకాలు సామాజిక రుగ్మతలపై సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రాజేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాబు, మంజుల, రాజమణి, కన్నా తదితరులు నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన పోటీ...



నంగునూరు, మార్చి 5 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి కంప్యూటర్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన పోటీ నిర్వహించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పాలిటెక్నిక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ పరిశోధనలు, ప్రయోగాలతో పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా సమన్వయకర్తగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ శాఖాధిపతి బి.అభినవ్ వ్యవహరించారు. ఈ ఫెస్ట్ లో రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ విద్యార్థులు ఎయిర్ కాన్వాస్ ను, చిన్న కోడూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులు విమెన్ సేఫ్టీ అలర్ట్ సిస్టం, మెదక్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ విద్యార్థులు యాక్సిడెంట్ ప్రివెంట్ సిస్టం, జోగిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు అడ్వాన్సుడ్ త్రెట్ అనాలసిస్ అండ్ డిఫెన్స్ నమూనా ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. న్యాయ నిర్ణేతలుగా సీనియర్ ప్రాజెక్ట్ లీడ్ ఆర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ చంద్రసేనాచారి వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ శాఖాధిపతి అభినవ్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యుడు గోవర్ధన్ మాట్లాడుతూ ఇలాంటి సాంకేతిక విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకత, పోటీతత్వం, నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు.

## హరీశ్ రావుకు ఆహ్వాన పత్రిక అందించిన గ్రామస్తులు



నంగునూరు, మార్చి 5 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో ఈ నెల 6 వ తేదీ నుండి 10వ తేదీ వరకు శ్రీ అభయాంజనేయ స్వామి నవ గ్రహ శివ పంచాయతన, ధ్వజస్తంభ, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును గ్రామస్తులు ఆహ్వానించారు. హరీశ్ రావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు రేకులపల్లి సంతోష్ రెడ్డి, గోవిందరాం రవి, రంగు రాజు,యాదవ సంఘం అధ్యక్షుడు నక్క రాజయ్య, బాలమల్లు, సురేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి


### కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామా రెడ్డి, మార్చ్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)అనదికార ప్లాట్లు, లే అవుట్లు క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం అడ్లూరు గ్రామ శివారులోని మున్సిపల్ వార్డు నెంబర్ 19 లోని సర్వే నెంబర్ 525 లో గల ప్లాట్లను మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల క్రమబద్ధీకరణ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న వారు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లిస్తే సదరు ప్లాట్లను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అర్జి దారులు రాయితీ రుసుమును చెల్లించి క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### పరీక్ష కేంద్రాలలో వద్ద విద్యార్థుల సందడి



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 5:– జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ ప్రభుత్వ బాల, బాలికల జూనియర్ కళాశాలలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరీక్షల తొలిరోజు అయిన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాపరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురాం, తదితరులు ఉన్నారు.



## విద్యార్థుల పరీక్షలకు వాహనం ఏర్పాటు



చేర్యాల, మార్చి 05 (తెలంగాణ పత్రిక ): ఇంటర్ పరీక్షలు ప్రారంభం సందర్భంగా గురువన్నపేట మరియు పోసానిపల్లి విద్యార్థులకు చేర్యాల, ముస్త్యాల మోడల్ స్కూల్ సెంటర్లకు వెళ్లి ఎగ్జామ్స్ రాసేందుకు బస్సు సౌకర్యం లేదని విద్యా ప్రదాత జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలు పూర్తి అయ్యేవరకు పరీక్ష సెంటర్ల వరకు తీసుకువెళ్లి తీసుకురావడానికి సొంత ఖర్చులతో వాహనాన్ని ఏర్పాటు చేసినారు. ఉచిత ప్రయాణాన్ని కల్పించడం వల్ల రెండు గ్రామాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-5జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ బుధవారం తాగునీటి సరఫరా, ఆస్తి పన్ను, ప్లాట్ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్)పై సమీక్ష నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మార్కవుట్, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో కంప్లయింట్ బాక్సుల ఏర్పాటు, ఫిర్యాదులపై సత్వర చర్యలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి సమీక్షించారు.

చేతిపంపులు, బోరుబావులకు రిపేర్లు..

వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, రెండు రోజుల్లో అన్నిచోట్లా మరమ్మతులు పూర్తి చేయాలని గడువు విధించారు. స్థానికంగా ఉండే ప్లంబర్లు,బోరుమెకానికులనుగుర్తించాలని, మరమ్మతులు అవసరమైన సమయాల్లో వారిని సంప్రదించి పనులు జరిపించాలని సూచించారు.

నిరంతరంగా తాగునీటి సరఫరా..

తాగునీటి పథకాలకు విద్యుత్ సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పరీక్షల సీజన్ కావడంతో హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. నివాస ప్రాంతాలతో పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

పట్టణం.. పల్లె తేడాలొద్దు..

పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ సంగ్వాన్ కు సూచించారు. ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే వెంటనే వాటిని సరిచేయాలన్నారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఓపెన్ బావులను తప్పనిసరిగా క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు.

ఆస్తి పన్ను వసూలలో వేగం పెంచాలి..

ఆస్తి పన్ను, ప్లాట్ల క్రమబద్ధీకరణ రుసుము వసూళ్లలో వేగం పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోపు పాత బకాయిలు సహా వంద శాతం పన్ను వసూలయ్యేలా చొరవ చూపాలన్నారు. పన్ను వసూళ్లలో పూర్తిగా వెనుకంజలో ఉన్న గ్రామ పంచాయతీల కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డీఎల్పీవోలను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజును మార్చి నెలాఖరు లోపు చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు.



ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష..

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టేలా మార్కవుట్ ప్రక్రియను త్వరితగతిన చేపట్టి, నిర్దేశిత ఆన్లైన్ యాప్ లో వివరాలు పొందుపర్చాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో ఫిర్యాదు పెట్టెలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీసీలో జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీవో శ్రీనివాస్, ట్రాన్స్ కో ఎస్ఈ రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ రాజేంద్రకుమార్, ఈఈలు రాకేష్, స్వప్న పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

### జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎ.విష్ణువర్ధన్ రావు

పెబ్బేరు మండలం మార్చి 5 తెలంగాణ పత్రిక : కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పెబ్బేరు బాలుర పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా 34 మంది పిల్లలు వివిధ పాఠ్యాంశాలను బోధించి అల్లరింపజేశారు. కలెక్టర్ గా సానియా, డిఈఓ గా కీర్తన, ఎంఈఓగా కీర్తి కుమార్ రెడ్డి, హెచ్ఎంగా అయేషా వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా ముర్తుజావలి, దశరథం, భాను ప్రసాద్, నందిని నవ్య, అశోక్ ,జయ కుమార్, మల్లేష్, చరణ్ కృష్ణ, జనార్ధన్, గాయత్రి తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది, విద్యార్థులకు తరగతి గది వారి జీవితంలో ముఖ్యమైనది, తరగతి గది ఎంతో ఉన్నతమైనదని విద్యార్థులు, ఉపాధ్యాయుల



మధ్య స్నేహ సంబంధం పరిఢవిల్లినప్పుడే పాఠ్యాంశం సఫలీకృతమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రంగారెడ్డి, శ్రీవిద్య, నరసింహ గౌడ్, సుదర్శన్, డి కృష్ణయ్య, ఇంద్రా రావు,అరుణ, నాగమణి, బీసన్న,ప్రసన్నకుమారి, నరసింహ, కురుమయ్య, మౌనిక, మన్నెమ్మ, షర్మిష్టదేవి వాణిశ్రీ,సాయిగీత, వాణీశ్రీ ,జయ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.

## టీజీవో భవన్ లో ఉమెన్స్ డే వాల్ పోస్టర్ విడుదల

## హైదరాబాద్ జిల్లా టీజీవో మహిళా కమిటీ నియామకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 5 ( తెలంగాణ పత్రిక)టీజీవో భవన్ లో టీజీవో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం ఉమెన్స్ డే వాల్ పోస్టర్- 2025 విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ బి శ్యామ్ లు హాజరయ్యారు. కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా టీజీవో అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ అధ్యక్షత వహించగా కార్యదర్శి ఏమే ఖాదర్. అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ మహిళలు అన్నిరంగంలో ముందుండాలని జిల్లా మహిళా విభాగాన్ని ఏలూరు శ్రీనివాసరావు బుధవారం ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా మహిళా భాగం చైర్పర్సన్ గా ఇంజులారెడ్డి, కన్వీనర్ గా డాక్టర్ సునీత జోషి, వైస్ చైర్ పర్సన్ గా



చంద్రజ్యోతి, కేపీ జయ. నీరజారెడ్డి. కోకన్వీనర్ గా డాక్టర్ అమరావతి యాదవ్, జి పావని, ట్రెజరర్ గా వందన, కార్యవర్గ సభ్యులుగా స్రవంతి, ఇందిరా లను నియమించారు. కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి, జి వెంకటేశ్వర్లు, శోకతు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు ట్యాంపరింగ్ చేసినందుకు ఇద్దరు గిర్దవార్ లు సస్పెండ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 05(తెలంగాణ పత్రిక ): మోతే తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను ట్యాంపరింగ్ చేసినందుకు గాను ఇద్దరు గిర్దవార్ లను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మోతే మండల గిర్దవార్ గా విధులు నిర్వహిస్తున్న జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీలు పాత పహాణి రికార్డులలో పేర్లు లేకపోయినా పేర్లు ఉన్నట్లు సృష్టించి ధరణి లో మిస్సింగ్ సర్వే నెంబర్లు కింద 11 దరఖాస్తులు చేపించి భూమి ఉన్నట్టు తప్పుడు ధ్రువీకరణ చేసి పంపించటం జరిగిందని అన్నారు. నిన్న రాత్రి ఇట్టి విషయమై కలెక్టర్ మోతే తహసీల్దార్ కార్యాలయానికి వేళ్ళి రికార్డులు పరిశీలించి ట్యాంపరింగ్ చేయటం జరిగిందని నిర్ధారించడమైనది. పలు రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టించిన మోతే మండల గిర్ధవార్లు జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీ లను సస్పెండ్ చేస్తున్నట్లు అలాగే తదుపరి విచారణలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.



## నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్స్ (ఎన్ క్యూ ఏ ఎస్) లో విజయం సాధించిన




కొడిమ్యాల మార్చి 05.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్.జనవరి 24 2025 రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్స్ జాతీయ స్థాయి మహారాష్ట్ర మరియు తమిళనాడు బృందం వారు సందర్శించి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జాతీయ స్థాయి విలువలకు లోబడి అన్ని రకాల అర్హతలు ఉన్నాయని రిజిస్టర్స్ రికార్డులను పరిశీలించి సిబ్బంది అందరిని వారి అర్హతకు తగ్గట్టుగా ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానం తీసుకుని పూడూరు ఆరోగ్య కేంద్రాన్ని (ఎన్ క్యూ ఏ ఎస్) లో సెలెక్ట్ చేశారు.ఈ సమాచారాన్ని జాతీయ స్థాయి నుండి జగిత్యాల జిల్లా డిఎంహెచ్ఓ డా .ప్రమోద్ కుమార్ కి సమాచారం అందించారు.ఇట్టి సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకి అందించారు.పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో ఎన్క్వాస్లో పనిచేసిన సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు.అందరూ కలిసికట్టుగా పనిచేసే విజయం సాధించారని కొనియాడారు.ఇట్టి ఎంపికలో భాగస్వాములైన వారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్, ఎం సి ఎచ్. ప్రోగ్రామ్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ నరేష్, డా.సతీష్,డిపిఓ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఈ రాజశేఖర్,ఎన్ క్యూ ఏ ఎస్. జిల్లా మేనేజర్ నాగరాజు, ఏ ఎం ఓ సత్యనారాయణ,హెచ్ ఈ ఓ అవారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సత్యప్రసాద్,సూపర్వైజర్లు శ్రీనివాస్, మురళి, అలివేలు, ఎం ఎల్ ఎచ్ పి. లు, హెల్త్ అసిస్టెంట్స్,ఏ ఎన్ ఎం.లు మరియు ఆశాలు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డిగ్రీ విద్యార్థినులతో ఇంటరాక్ట్-అయిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 5:-లి బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఆవశ్యకత తెలియజేసేందుకై జిల్లాలోని పలువురు డిగ్రీ విద్యార్థినులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థినుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు ఉన్నత విద్యను చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున జనవరి 22వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 45 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ హెల్ప్ లైన్ నంబర్లు 100, 1098,181, 1930లు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, బాలికలు, మహిళల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్తు ప్రణాళిక, మహిళా సాధికారత ,బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యత, తదితర అంశాలపై చర్చించారు.ఎసిడిపిఓ నాగలక్ష్మి, మిషన్



శక్తి సమన్వయకర్త సవిత, మిషన్ శక్తి బృంద సభ్యులు, విద్యార్థినులు, అధ్యాపకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిబిపేట మండలానికి ఎన్ఆర్ఈజీఎస్, డిఎఫ్ నిధుల మంజూరు

### మండల కాంగ్రెస్ నాయకులు సుతారి రమేష్

కామారెడ్డి, మార్చ్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ సబ్ డివిజన్ పరిధిలోని బిబిపేట మండలానికి ఎన్నో, డీఎఫ్ఓ నిధులు రోడ్ల సిసి రోడ్ల నిర్మించుటకు ప్రభుత్వం మంజూరు చేసిందని బిబిపేట మండల కాంగ్రెస్ నాయకులు సుతారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ డిఎఫ్ పథకాల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బిబిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి 10 లక్షలు, ఉప్పర్ పల్లి లో సిసి రోడ్లకు పది లక్షలు, మల్కాపూర్ లో సీసీ రోడ్లకు పది లక్షలు, తుజాల్పూర్ లో సీసీ రోడ్లకు పది లక్షలు, జనగామలో సిసి రోడ్లకు 10 లక్షలు, మాందాపూర్ లో సిసి రోడ్లకు ఐదు లక్షలు, మల్కాపూర్ లో మురికి కాలువల నిర్మాణానికి ఐదు లక్షలు తుజాల్పూర్ లో ఐదు లక్షలు ,ఉప్పరపల్లిలో ఐదు లక్షలు, జనగామలో 10 లక్షలు గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల షబ్బీర్ అలికి కృతజ్ఞతలు తెలిపారు.



## మహిళల ఎదుగుదలకు చేయూతను అందించాలి

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్-మహిళలకు సంబంధించిన హక్కులు, చట్టాలపై మరింత విస్తృత అవగాహన పెంపొందించాలి-సీనియర్ సివిల్ జడ్జి-జి. రాధిక



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 5:- బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 22 నుంచి మార్చి 8 వరకు 45 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలలో విద్యార్థులకు మహిళ విద్య ఆవశ్యకత, మహిళా సాధికారిత, బాలికలు, మహిళల హక్కులు, చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు, తదితర అంశాలపై అవగాహనను పెంపొందించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళ సంక్షేమ అధికారులంతా సమాజంలో బాలికలకు, మహిళలకు ఇబ్బందులు కలిగితే వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లలు కుటుంబానికి భారం కాదని, నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. 100, 1098,181, 1930 హెల్ప్ లైన్ నంబర్ల పై బాలికలు, మహిళలు పరిజ్ఞానం కలిగి ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. దేశాభివృద్ధిలో మహిళలంతా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక మాట్లాడుతూ, మహిళలకు సంబంధించిన హక్కులు, చట్టాలపై మరింత విస్తృత అవగాహన పెంపొందించాలన్నారు. మహిళలందరికీ న్యాయపరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. బాలికలు, మహిళల్లో బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006 గురించి చైతన్యం కలిగించాలన్నారు.ఆ తర్వాత అదనపు కలెక్టర్, సీనియర్సివిల్ జడ్జి, అధికారులతో కలిసి బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ చేసి, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ నాగమణి, డీఎంహెచ్ రాజేందర్, ఏఎన్ఎం ఆశాలు, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షల సమయంలో రహస్యంగా దాన ధర్మాలు చేయాలి

### విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల

హుజూర్ నగర్,నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 05 (తెలంగాణ పత్రిక)ఉపవాస దీక్షల సమయంలో రహస్యంగా దానధర్మాలు చేయాలని విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో ఘనంగా విభూది బుధవారం (తపస్ కాలం) ఉపవాస దీక్షలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 6 గంటలకు క్రైస్తవ విశ్వాస భక్తులు సిద్ధపడి దివ్యబలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు నుదుటున విభూదితో ఫాదర్ ,బ్రదర్, సిస్టర్స్ సిలువ





గుర్తు వేసిన అనంతరం ముఖ్య పరిచర్యలో భాగంగా విభూది బుధవారం గురించి విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల ప్రసంగిస్తూ ఈరోజున ఏసుక్రీస్తు వారిని బంధించి తీసుకొని వెళ్లి శుక్రవారం రోజున సిలువ వేయబడటం జరిగిందని అందుకే ఈ దినాన్ని ప్రత్యేకంగా ఉపవాస దినంగా ప్రకటించారని కొంతమంది 53 రోజులు ఉపవాసం ఉండగా మరి కొంతమంది బుధవారం శుక్రవారం రోజున మాత్రమే ఉపవాసం ఉంటారని మట్టి నుండి వచ్చిన ఈ శరీరం చివరికి మట్టిలోనే కలుస్తుందని అన్నారు. ఈ ఉపవాస సమయాలలో రహస్యంగా ధానధర్మాలు చేయాలని అవి కూడా ఆడంబరంగా చేయకుండా వినయంతో సహృదయంతో ఎదుటివారి పట్ల దయ గుణాన్ని కలిగి ఉండాలని మానవులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ దేవునితో సహవాసం చేయాలని అన్నారు.ప్రతి బుధవారం,శుక్రవారం చర్చి ఆవరణలో 14 స్థలాల సిల్వర్ మార్గం ఉంటుందని ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

# చంద్రబాబు సమన్యాయం, రెండు కళ్ల సిద్ధాంతం వట్టి మాటలే

## - చోద్యం చూస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి - తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేసేది బీఆర్ఎస్ పార్టీనే- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట , మార్చి 05 (తెలంగాణ పత్రిక): చంద్రబాబు సమన్యాయం... రెండు కళ్ల సిద్ధాంతం వట్టిమాటలేనని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును తాను వ్యతిరేకించలేదని, సముద్రంలో కలిసే నీటిని తీసుకువెళ్తున్నాని, తెలంగాణ, ఏపీ రెండు కళ్లలాంటివని, రెండు రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే... "చంద్రబాబు నాయుడు పూర్తిగా సత్యదూరమైన వాస్తవాలను ఆయన నిన్న మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బిజేపీ పక్ష పాత దోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది. ముఖ్యమంత్రికి కేంద్రాన్ని ఎదిరించే దైర్యం లేదు, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు. ఢిల్లీని చూస్తే రేవంత్ కు భయం, బాబు గారి పట్ల గురు భక్తి వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతున్నది. చంద్రబాబుకు రెండు రాష్ట్రాలు రెండు కళ్లు అయితే, నాగార్జున సాగర్ ఎడమ కాల్వను ఎండబెట్టి, సాగర్ కుడి కాల్వ నుంచి నిండుగా నీళ్లు తీసుకుపోవడమే సమ న్యాయమా. కృష్ణా జలాల్లో ఏపీకి తాత్కాలికంగా కేటాయించిన వాటా ప్రకారం 512 టీఎంసీలు రావాలి. కానీ 655 టీఎంసీల నీరు వాడారు. తెలంగాణకు 343 టీఎంసీ రావాలి. కాని తెలంగాణకు 220 టీ ఎం ల నీరు మాత్రమే వచ్చింది. ఢిల్లీలో ఉన్న పలుకుబడి ఉపయోగించి బిజేపీ, చంద్రబాబు తెలంగాణ నోరు కొట్టారు. నాగార్జున సాగర్, శ్రీశైలం నుంచి రోజుకు రెండు టీఎంసీలు తీసుకుపోతున్నారు.తెలంగాణకు సాగునీరు, తాగునీరు లేకుండా చేస్తున్నారు. హైద్రాబాద్ లో తాగునీటి ఎద్దడి, ఎడమ కాల్వ కింద పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్, బీమా కింద కూడా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. సమన్యాయం చంద్రబాబు మాటల్లో మాత్రమే ఉంది, చేతల్లో ఆంధ్రకు మాత్రమే ఉంది. తెలంగాణ విషయంలో చంద్రబాబు ది పక్షపాత దోరణి. అన్యాయంగా కృష్ణా జలాల్లో నీళ్లు తీసుకుపోయి తెలంగాణకు అన్యాయం చేసింది చంద్రబాబే.గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా సముద్రంలో కలిసే నీళ్ళు తీసుకుపోతే తప్పేంటి చంద్రబాబు అంటున్నారు. కృష్ణా నది విషయంలోనూ అదే జరిగింది. పెన్నా బేసిన్ లో ప్రాజెక్టులు కట్టి నదీ పరివాహక ప్రాంతం బయట కృష్ణా జలాలు వాడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టి తెలంగాణ నోరు కొట్టారు.అత్యధిక ప్రాంతం తెలంగాణలో పారితే, ఎక్కువ వాటా లేకుండా అన్యాయం చేసారు. అందుకే తెలంగాణ ఉద్యమం పుట్టింది.గోదావరి జలాల విషయంలోనూ అదే పని చేస్తున్నరు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను గోదావరి నుంచి పెన్నా బేసిన్ కు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. బచావత్ ట్రిబ్యునల్ గోదావరిలో 1480 టీఎంసీలను ఉమ్మడి ఏపీకి కేటాయించింది. అప్పటి ప్రభుత్వ జీవోల ప్రకారమే 968 టీఎంసీ తెలంగాణకు కేటాయించారు.కానీ వాడకంలో ఎప్పుడూ 200 టీఎంసీలు దాటలేదు. అందుకే కేసీఆర్ సీఎం అయ్యాక గోదావరి నది నీటిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కాళేశ్వరం ప్రాజెక్టును 240 టీఎంసీల సామర్థ్యంతో, సమ్మక్క సాగర్ ను 47 టీఎంసీల సామర్థ్యంతో, 65 టీంఎంసీలతో సీతమ్మ సాగర్ ను, 12 టీఎంసీలతో వార్దా ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. కానీ చంద్రబాబు సీఎం కాగానే ఒక్కో ప్రాజెక్టు డీపీఆర్ లు వాపస్ వస్తున్నాయి. కేసీఆర్ తన శక్తియుక్తులతో కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు సాధించారు.సీతమ్మ సాగర్, సమ్మక్క సాగర్, వార్దా, కాళేశ్వరం మూడో టీఎంసీలకు అన్ని అనుమతులు సాధించి చివరి దశలో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చంద్రబాబు తన పలుకుబడిని ఉపయోగించి కేంద్రం నుంచి డీపీఆర్ లు వాపస్ వచ్చేలా చేసిండు. రేవంత్ రెడ్డికి బీజేపిని ప్రశ్నించే తెగువ లేదు. ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రిని జర్నలిస్టులు ప్రశ్నలు అడిగితే అవగాహన లేక ఐయామ్ నాట్ రైట్ ద పర్సన్ అని తప్పుకున్నాడు. రేవంత్ రెడ్డి చంద్రబాబును ఎదురించి ప్రాజెక్టులు సాధిస్తారా, అక్రమ ప్రాజెక్టులను ఆపగలుగుతారా? చంద్రబాబు దగ్గర పని చేసిన వారిని తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారులుగా నియమించాడు.తెలంగాణకు ఎలా న్యాయం జరుగుతుంది. చంద్రబాబు కాళేశ్వరం మంచిది అన్నారు. కనీసం ఒక మాట నిజం చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయలేదు అని చంద్రబాబు అన్నడు. కానీ నిజం కాదు. జూన్,13వ తేదీన నాడు చంద్రబాబు కేంద్రానికి లేఖల రాసిండు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నామని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇప్పుడు కాళేశ్వరం అడ్డుకోలేదు అని మాట్లాతున్నారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు.ఒక్క కాళేశ్వరమే కాదు, చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నీటి కేటాయింపులు పెంచితే దాన్ని వ్యతిరేకిస్తూ లేఖ రాసారు, పాలమూరు ఎత్తిపోతల, డిండి ఎత్తిపోతల పథకాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు. శాంపిల్ గా కొన్ని విడుదల చేస్తున్నాం. ఇంకా పదుల సంఖ్యలో చంద్రబాబు, ఆయన ప్రభుత్వం రాసిన లేఖలు ఉన్నయి. చంద్రబాబు ఎలాంటి అనుమతులు లేకుండా బనకచర్ల ద్వారా నీళ్లు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తారు. తెలంగాణలో రాష్ట్ర విభజన కంటే ముందే ప్రారంభమైన పాలమూరు, డిండి, కాళేశ్వరం ప్రాజెక్టులను వ్యతిరేకిస్తారు. మీకు మాత్రం కొత్త ప్రాజెక్టులకు ఎవరి అనుమతి లేదు, ఢిల్లీలో పలుకుబడి, అధికారం ఉందని నీటిని తీసుకు పోతా అంటున్నరు. ఇది సమన్యాయం ఎట్లా అయితది. ఇది రెండు కళ్ల సిద్ధాంతం ఎట్ల అయితది. కాళేశ్వరం అనేది తెలంగాణ లైఫ్ లైన్. 18.25లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 18.83లక్షల ఎకరాల స్థిరీకరణ. హైద్రాబాద్ సహా, సగం తెలంగాణకు సాగు, తాగు నీరు అందించే ప్రాజెక్టు. దీన్ని వ్యతిరేకించడం అంటే తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేయడం. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ చంద్రబాబు డజన్ల కొద్దీ ఉత్తరాలు రాసిండు.బనకచర్ల కోసం ఆనాటివి మర్చిపోయి ఇప్పుడు మాట్లాడితే మేం మర్చిపోం కదా. తెలంగాణకు న్యాయం కోసం ఏనాడు చంద్రబాబు మాట్లాడలేదు, ఏపీ హక్కుల కోసమే మాట్లాడారుతెలంగాణకు అన్యాయం చేయడంలో చంద్రబాబు, జగన్ లది ఒకే బాట సూటిగా అడుతున్న. గోదావరి 969 టీఎంసీలు నీళ్లు కేటాయించారు కదా. ముందు మా నికర జలాల మీద నిర్మిస్తున్న ప్రాజెక్టులను ఆపండి నికర జలాల వినియోగం కోసం నిర్మిస్తున్న సీతమ్మ సాగర్, సమ్మక్క సాగర్, కాళేశ్వరం మూడో టీఎంసీ, వార్దా ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ లేఖ రాసారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ నిజం అయితే, రెండు కళ్ల సిద్ధాంతం నిజం అయితే, సమన్యాయం నిజమైతే ఈ నాలుగు ప్రాజెక్టులు తెలంగాణకు అనుమతి ఇవ్వండి, ఏపీకి అభ్యంతరం లేదు అని కేంద్రానికి ఉత్తరం రాయండి. గోదావరిలో నీళ్లు చాలా ఉన్నవి అంటున్నారు కదా. కేంద్రానికి వెంటనే లేఖ రాయండి. మీ మాటలు నిజం అయితే ఎందుకు అడ్డుకుంటున్నారు. మీరు లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నాం.పాలమూరు జిల్లాలో నిర్మిస్తున్న పాలమూరు, డిండి ఎత్తిపోతల పథకాలకు అభ్యంతరం లేదని కేంద్రానికి లేఖ రాసి మీ సమన్యాయం నిరూపించండి. సమన్యాయం నిజమే అయితే పాలమూరుపై వేసిన ఎన్ జి టి కేసు ఉపసంహరించుకోండి. కేసీఆర్ ఎంతో ఆలోచించి 45 టీఎంసీలు పాలమూరు ఎత్తిపోతల కోసం నికర జలాలు కేటాయించి, కేంద్రానికి డీపీఆర్ పంపారు. సిడబ్ల్యుసి మాజీ చైర్మన్ బజాజ్ నేతృత్వంలో కమిటి వేస్తే, చంద్రబాబు కిరికిరి పెట్టి, తన పలుకుబడి ఉపయోగించి ఇవాల్టి వరకు రిపోర్టు బయటికి రానివ్వ లేదు. ఆ రిపోర్టు వస్తే పాలమూరు ప్రాజెక్టు ఆగదు, సమన్యాయం నిజం అయితే ఎందుకు పాలమూరు మీద ఎన్జీటి కేసు ఎందుకు వేశారో చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఢిల్లీ చంద్రబాబు చేతుల్లో ఉంది. పలుకుబడి ఉపయోగించి బడ్జెట్ లో ఏపీకి



డబ్బులు తెచ్చుకున్నరు. సమన్యాయం అయితే తెలంగాణకు బడ్జెట్ లో గుండు సున్నా ఎందుకు వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేత కాలేదు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చేసింది ఏమీ లేదు.సమన్యాయం అని చెబుతున్న చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదు. ఎందుకంటే చంద్రబాబు రెండు కళ్లు ఆంధ్రప్రదేశ్ దిక్కే చూస్తున్నాయి. వైజాగ్ ఉక్కు ఫ్యాక్టీరిని ప్రైవేటీకరణ చేయకుండా ఆపారు. కేసీఆర్ విశాఖ ఉక్కుకు మద్దతు తెలిపారు. ప్రైవేటీకరణ చేయొద్దని మాట్లాడారు. చంద్రబాబు కేంద్రంలో పలుకుబడి ఉపయోగించి విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయకుండా కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ తెచ్చుకున్నారు. ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను తుక్కు కింద అమ్ముతున్నారు. చంద్రబాబు సమన్యాయం నిజమే అయితే దీన్ని వ్యతిరేకిస్తూ ఎందుకు ఉత్తరం రాయడం లేదు, ఎందుకు మాట్లాడటం లేదు. చంద్రబాబు రెండు కళ్లు, సమన్యాయం పెదవుల మీద ఉంది. చంద్రబాబుకు తెలంగాణ పట్ల ఎలాంటి ప్రేమ లేదు. ఆదిలాబాద్ సిమెంట్ ప్రైవేటీకరణ వద్దు అని డిమాండ్ చేయండి పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేయండి. కాంగ్రెస్ ఎంపీలు అడుగరు, బిజేపీ ఎంపీలు ప్రశ్నించరు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సెమెంట్ ఫ్యాక్టీరిని తుక్కు కింద అమ్మితే చోద్యం చూస్తున్నడు, చంద్రబాబుకు బిజేపీ వత్తాసు పలుకుతున్నది, రేవంత్ మాట్లాడడు, ఎంపీలు నోరు మెదపరు.అందుకే తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ గొంతు విప్పాల్సి వస్తున్నది. తెలంగాణకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. ప్రజలను చైతన్యం చేస్తాం. బిజేపీ,చంద్రబాబు కుట్రలను తిప్పిగొడుతం. రేవంత్ రెడ్డి చేతగానితనాన్ని ఎండగడుతాం" అని పేర్కొన్నారు.

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పేర్లతో రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్నా "సమాన పనికి సమాన వేతనం" అమలు కావడం లేదు. దీనివలన దేశంలో సామాజిక, ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగు తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల పేర్లతో అనేక సౌకర్యాలను తగ్గించి, తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేయించు కొంటున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడంతో పాటుగా ఆర్థిక, సామాజిక భద్రత లేకుండా చేస్తూ బహిరంగంగా శ్రమ దోపిడికి దారితీసింది.రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులకు సంబంధించిన అంశాలను పరిశీలిద్దాం. పౌరుడికి చట్టం ముందు సమాన హక్కును రాజ్యం నిరాకరించకూడదని, ప్రతి ఒక్కరికీ చట్టాల నుంచి సమానమైన రక్షణ కల్పించాలని ఆర్టికల్ 14(ఎ) హామీ ఇస్తున్నది. కానీ ఒకే పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు-రెగ్యులర్ ఉద్యోగులకు మధ్య వేతన వ్యత్యాసాలు ఈ హక్కును కాలరాస్తున్నాయి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన రక్షణను ప్రభుత్వాలు కల్పించటం లేదు. రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను భక్షిస్తూ వారిని పేదరికంలోకి, నిరంతర అభద్రతలోకి నెడుతున్నాయి. ఆర్టికల్ 16 ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లోని ఉద్యోగ నియామకాలలో ఎటువంటి వివక్ష ఉండకూడదు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాల పేరుతో రిజర్వేషన్లను అమలు చేయకుండా రాజ్యాంగ విరుద్ధ నియామకాలు చేస్తూ సామాజిక న్యాయాన్ని గాలికి వదిలేశాయి. ఔట్ సోర్సింగ్ నియామకాల్లో రాజకీయ సిఫార్సులు, లంచాలు రాజ్యమేలుతూ నిరుపేద నిరుద్యోగులను నిస్సహాయ స్థితికి నెడుతున్నాయి. తెల్లవారి లేచింది మొదలు పేదరికం నిర్మూలన, సామాజిక న్యాయం గురించి మాట్లాడే పాలకులు అమానవీయమైన ఔట్ సోర్సింగ్ నియామకాలతో రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు. ఆర్టికల్ 21 ప్రకారం జీవన హక్కు అంటే గౌరవప్రదమైన జీవితం. కాని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఈ హక్కుకు నిరాకరిస్తున్నారు. ఆర్టికల్ 39(డి) సమాన పనికి సమాన వేతనం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేస్తుంది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు రెగ్యులర్ ఉద్యోగులు వేతనాల కంటే తక్కువగా ఇవ్వడంతో రాజ్యాంగం నిర్దేశించిన సమాన పనికి సమాన వేతనం గాలి మాటగా మారిపోతుంది. నిరుద్యోగులకు పని అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆర్టికల్ 41 నిర్దేశిస్తుంది. ప్రభుత్వ శాఖల్లో సంవత్సరాల తరబడి ఏర్పడిన ఖాళీలు నింపకుండా శాశ్వత స్వభావం కలిగిన ఉద్యోగాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాలు చేయడం రాజ్యాంగ విరుద్ధమైనది. భద్రత లేని ఉద్యోగాలు నింపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను అమలు చేయడంలేదు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నియామకాల వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అనిశ్చితిలో పడుతుంది. రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చితే కాంట్రాక్ట్ ఉద్యోగులది తక్కువ వేతనం. సామాజిక భద్రత లేమి, పింఛన్, ఎస్.ఇ.సి, గ్రాట్యూటీ, వీడ్కోలు ప్యాకేజీ వంటి ప్రయోజనాలు లేకపోవడం వల్ల ఉద్యోగులు నష్టపోతున్నారు. ఔట్ సోర్సింగ్ కంపెనీలు, మధ్యవర్తుల ద్వారా నియామకాలు జరగడం వల్ల మధ్యవర్తులకు లాభం, ఉద్యోగులకు నష్టం. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రోత్సాహకాలు, ప్రమోషన్లకు దూరంగా ఉంచడం వల్ల అభివృద్ధి అవకాశాలు లేకుండా పోతున్నాయి. మన రాజ్యాంగం ప్రకారం ఆదర్శ యజమానిగా ఉండవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో అసమానతను ప్రోత్సహించే విధానం అవలంబిస్తున్నాయి. కాంట్రాక్ట్ ఉద్యోగులు రిటైర్ అయినా, ఏ కారణం చేతనైనా ఉద్యోగాలు కోల్పోయినా ఆ తర్వాత పింఛన్, గ్రాట్యూటీ, ఆరోగ్య బీమా లేదా చికిత్స సదుపాయాలు అందడం లేదు. ప్రమాదాలు జరిగినప్పుడు పరిహారం, భరోసా కూడా వుండడం లేదు.

"సమాన పనికి సమాన వేతనం" పౌరుల హక్కు మాత్రమే కాకుండా రాజ్యాంగంలో ప్రాథమిక విధానమని రంధిర్ సింగ్ కేసు (1978) తీర్పు పేర్కొంది. దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు విధానాలను రూపొందించాలని ఉమాదేవి కేసు (2006)లో సుప్రీంకోర్టు సూచించింది. సమాన పనికి సమాన వేతనం అనే హక్కును జగ్జిత్ సింగ్ కేసు (2016)లో సుప్రీంకోర్టు మరింత బలపరిచింది. తాత్కాలిక ఉద్యోగులకు కూడా రెగ్యులర్ ఉద్యోగులు వేతనాలు ఇవ్వాల్సి ఉందని తీర్పు ఇచ్చింది. కార్మికులకు వారి ప్రయోజనాలు అందకుండా చేసేందుకు కృత్రిమ ప్రాతిపదికలు సృష్టించడం తప్పు. ఒకే విధమైన బాధ్యతలు నిర్వహిస్తూ, ఒకే రకమైన పనిచేస్తున్న వ్యక్తికి (కాంట్రాక్టు పేరిట)%ూ%మరొకరి (పర్మినెంట్ ఉద్యోగి) కంటే తక్కువ జీతం ఇవ్వడం కుదరదు. మరీ ముఖ్యంగా సంక్షేమ రాజ్యంలో అస్సలు కుదరదు" అని ధర్మాసనం పేర్కొంది. "తక్కువ వేతనం తీసుకుని పని చేయడానికి ఎవ్వరూ ఇష్టపడరు. తమ కుటుంబాన్ని పోషించుకునేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో తన ఆత్మగౌరవాన్ని, హుందాతనాన్ని, స్వీయ విలువను తగ్గించుకుని మరీ తక్కువ జీతానికి పనిచేస్తారు. అలా చేయకపోతే తమపై ఆధారపడిన వారికి ఇబ్బందులు తలెత్తుతాయని తెలుసు" అని తీర్పు రాసిన జస్టిస్ ఖేహర్ పేర్కొన్నారు.



"ఒకే రకమైన పరిస్థితుల్లో, ఒకే రకమైన పని చేసే వారి మధ్య వేతనాల్లో తేడా ఉండటమంటే శ్రమను దోచుకోవడమే. ఇది కచ్చితంగా అణచివేత చర్యే" అని స్పష్టం చేశారు. తాత్కాలిక ఉద్యోగులను పునరుద్ధరించడంలో ప్రభుత్వాల నిబంధనలలో స్పష్టత అవసరమని మోహనలాల్ కేసు(2021)లో సుప్రీం కోర్టు చెప్పింది.నిర్దిష్ట కాలం పనిచేసిన తర్వాత, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేలా విధానాలు రూపొందించాలి. సంస్థల పాత్రను పర్యవేక్షించడానికి ప్రత్యేక నియంత్రణా మండళ్లు ఏర్పాటు చేయాలి. కరువు భత్యం, ఇంటి అద్దె, పింఛన్, గ్రాట్యూటీ, ఆరోగ్య బీమా వంటి ప్రయోజనాలు అమలు చేయాలి. కనీస వేతనం, వర్క్ అవర్స్ నియంత్రణ పర్యవేక్షణలో కఠినమైన చర్యలు తీసుకోవాలి. కోర్టుల ద్వారా వచ్చిన తీర్పులు ముఖ్యంగా సమాన వేతనం తీర్పులు, త్వరగా అమలు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇవ్వడంలో, వారి అప్పులు మాఫీ చేయడంలో ఆసక్తి చూపుతున్నాయి కానీ %ూ%పేద కుటుంబాల నుండి వచ్చిన ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం పైన దృష్టి పెట్టడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్న పథకాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు, స్థానిక సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ ఆఫ్ టైం స్కేల్ వర్తించదని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెం.2 చెప్తోంది. ఈ జీవో రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కుకు విరుద్ధమైనది. కృత్రిమ నిబంధనలు సృష్టించి, శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా ఉండడమే దీని ఉద్దేశం. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం, సమానత్వం కోసం, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలి.

# శ్రామిక జనావళిపై ప్రపంచవ్యాప్తంగా దౌర్జన్యం

ప్రస్తుతం మలిదశలో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక ప్రజానీకం మీద జరుగుతున్న దౌర్జన్యాలు పెట్టుబడిదారీ వ్యవస్థ తొలిదశ నాటి దౌర్జన్యాలను తలపిస్తున్నాయి. ఈ దౌర్జన్యం కేవలం మూడవ ప్రపంచ దేశాల శ్రామికుల మీద మాత్రమే కాక, సంపన్న పశ్చిమ దేశాలలో సైతం సాగుతోంది. ఈ దౌర్జన్యం మూడు స్థాయిలలో-ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక స్థాయిలలో- ఉంది. ఆర్థికంగా సాగుతున్న దౌర్జన్యం గురించి ఎక్కువగానే చర్చిస్తున్నాం. ద్రవ్యోల్బణం వేగంగా పెరిగిపోవడం, నిరుద్యోగం చాలా ఎక్కువ స్థాయికి చేరుకోవడం ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థను బలంగా పీడిస్తున్నాయి. ప్రత్యేకించి అమెరికాలోని బడా పెట్టుబడిదారీ వర్గం ఎవరికి వారుగా తమ లాభాల వాటాలను పెంచుకోడానికి పూనుకోవడంతో మొదలై, తర్వాత యావత్ పెట్టుబడిదారీ ప్రపంచానికీ ఆ ధోరణి విస్తరించినందువలన దాని పర్యవసానంగా ద్రవ్యోల్బణం మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ఆవరించింది. ( ఈ క్రమాన్ని నేను మరో వ్యాసంలో తర్వాత వివరిస్తాను) ద్రవ్యోల్బణం కారణంగా నిరుద్యోగం పెరిగింది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ఉద్యోగాలమీద వేటు వేయడానికి పూనుకున్నాయి. దాని వలన కూడా నిరుద్యోగం మరింత పెరిగిపోతోంది. నిరుద్యోగం పెరిగితే, అప్పుడు పెరిగే ధరలకు అనుగుణంగా తమ వేతనాలను పెంచమని పోరాడేందుకు కార్మికులవద్ద శక్తి ఉండదని, వేతనాలపై చేయవలసిన ఖర్చు తగ్గిపోతే ద్రవ్యోల్బణం దానికదే అదుపులోకి వస్తుందన్నదే ప్రభుత్వాల ఆశ. బ్రిటన్ లో పారిశ్రామిక విప్లవంగా అభివర్ణించే తొలిదశలోని పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదరికం బాగా పెరిగిపోవడం ఒక ప్రధాన లక్షణంగా ఉందని ఎరిక్ హాబ్స్‌బామ్ వంటి ప్రముఖ చరిత్రకారులు వివరించారు. అదే మాదిరిగా మలిదశలో కూడా శ్రామిక ప్రజానీకపు పేదరికస్థాయి తీవ్రమౌతోంది. 1968 నాటి వేతనాల స్థాయితో పోల్చితే అంతకన్నా 2011లోని అమెరికన్ కార్మికుల వేతనాల స్థాయి తక్కువగా ఉందని జోసెఫ్ స్టిగ్‌లిట్జ్ బలంగా వాదించారు. 2011తో పోల్చితే ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగా పెరిగిపోయింది. కాబట్టి ప్రస్తుత నిజ వేతనాల స్థాయి 2011 నాటికన్నా ఇంకా దిగజారిపోయిందని చెప్పవచ్చు. 1968తో పోల్చితే ఇప్పుడు అమెరికాలో నిరుద్యోగం ఇంకా ఎక్కువగా ఉంది. అందుచేత అప్పటికన్నా ఇప్పుడు అమెరికన్ కార్మికవర్గం మరింత పేదరికంలోకి దిగజారారని స్పష్టమవుతోంది. ఐతే, అధికారిక గణాంకాలు ఈ వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవు. నిరుద్యోగం తీవ్రగా పెరుగుతున్న కారణంగా ఉత్పత్తి ప్రక్రియలో కార్మికుల భాగస్వామ్యం తగ్గుతోందన్న వాస్తవాన్ని వారు లెక్కలోకి తీసుకోరు. అమెరికాలో ఉన్న మాదిరిగానే తక్కిన సంపన్న దేశాలలో కూడా శ్రామికవర్గం పరిస్థితి ఉంది. భారతదేశం, ఇతర మూడవ ప్రపంచదేశాలలో ప్రజానీకం పొందుతున్న పౌష్టికాహారస్థాయి పడిపోయిందని స్పష్టమైన ఆధారాలు వెల్లడిస్తున్నాయి. తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోవడం చూస్తున్నాం. మాంసాహార వినియోగంలో మార్పులు వచ్చినందునే ఇలా కనిపిస్తోందని అధికార వర్గాలు సమర్ధించుకుంటున్నాయి. కాని, కోళ్ళు. పశువుల మేతకు వినియోగించే ఆహార ధాన్యాలను కూడా మానవ వినియోగం కిందనే లెక్క వేసి చూసినా, తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోయింది. అందుచేత నిస్సందేహంగా శ్రామిక ప్రజానీకపు పేదరిక స్థాయి మరింత దిగజారిపోయిందన్నది స్పష్టమవుతోంది. అంటే, శ్రామిక వర్గం మీద, ప్రత్యేకించి పేద శ్రామిక ప్రజానీకం మీద పెట్టుబడిదారీ వ్యవస్థ సాగించే దౌర్జన్యం మరింత పెరిగిందన్నది నిర్వివాదం. ఈ మాదిరిగా శ్రామిక వర్గం మీద ఆర్థికంగా దౌర్జన్యం నిరాటంకంగా కొనసాగాలంటే ఆ శ్రామిక ప్రజానీకపు రాజకీయ హక్కులను కట్టడి చేయడం తప్పనిసరి. అంటే ఆర్థిక దౌర్జన్యంతోబాటు శ్రామిక వర్గం మీద రాజకీయ దౌర్జన్యం కూడా కొనసాగాలి. ఈ రాజకీయ దౌర్జ్యం నేడు నయా ఫాసిజం రూపాన్ని తీసుకుంది. అందుకే పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా నయా ఫాసిజం ముందుకొచ్చింది. అనేక దేశాల్లో ప్రభుత్వాలు ఇప్పుడు నయా ఫాసిస్టు నాయకుల చేతుల్లో ఉన్నాయి. అర్జెంటీనాలో మిలెరు, ఇటలీలో మెలొని, అమెరికాలో ట్రంప్, భారతదేశంలో మోడీ, హంగెరీ లో ఆర్బన్, టర్కీలో ఎర్డొగాన్, ఇజ్రాయిల్ లో నెతన్యాహు %-% ఇటువంటి నేతలే. ఇంకా పలు దేశాల్లో నయా ఫాసిస్టు నేతలు అధికారం చేజిక్కించుకునేందుకు ఉవ్విళ్ళూరుతున్నారు. జర్మనీలోని ఎఫ్‌డి పార్టీ, ఫ్రాన్స్ లో లీ పెన్ ఇటువంటివారిలో ఉన్నారు. ఈ నయా ఫాసిస్టు శక్తులు తమ దాడిని నేరుగా కార్మికులమీద, కార్మిక సంఘాల మీద ఎక్కుపెడుతూ వారి ఉద్యమాలను అణగదొక్కడమే గాక, చట్టపరంగా కార్మికుల హక్కులను కూడా కుదించివేస్తున్నారు. మైనారిటీలుగా ఉండే కొంతమంది నిస్సహాయ సమూహాలపై 'వీళ్ళు మనవాళ్ళు కాదు' అన్న ముద్ర వేస్తూ వారి యెడల మెజారిటీ గా ఉండే కార్మికులలో శత్రుభావాన్ని రెచ్చగొడుతున్నారు. తద్వారా కార్మికుల నడుమ జరగవలసిన చర్చను పక్కదోవ పట్టిస్తున్నారు.

## ఎక్కువైతే ముప్పే!



ఎండ మండిపోతున్నది. ఇలాంటి వేడి వాతావరణంలో చల్లచల్లని పానీయాలు తాగాలనిపిస్తుంది. ముఖ్యంగా, చెరకు రసం.. అమృతంలా కనిపిస్తుంది. అందుకు తగ్గట్టు అనేక ప్రయోజనాలనూ అందిస్తుంది. అయితే, వేసవితాపం నుంచి ఉపశమనం ఇస్తుందని గ్లాసులకు గ్లాసులు తాగేయడం ఏమంత మంచిదికాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐసీఎంఆర్ కూడా ఇదే చెబుతున్నదని అంటున్నారు. నేషనల్ హెల్త్ సర్వీస్ (ఎన్‌హెచ్ఎస్, ఇంగ్లాండ్) సూచనల ప్రకారం.. పెద్దవాళ్లు రోజుకు 30 గ్రా. కంటే ఎక్కువ చక్కెరను తీసుకోవద్దు. 7 నుంచి 10 ఏళ్ల పిల్లలు 24 గ్రా. కంటే తక్కువగా, 4 నుంచి 6 ఏళ్ల పిల్లలు 19 గ్రా. కన్నా తక్కువగా చక్కెరను తీసుకోవాలి. ఆ పరిమితి దాటితే.. ఆరోగ్యానికి హానికరం. అయితే, 100 మి.లీ చెరకు రసంలో 13 నుంచి 15 గ్రా. చక్కెర ఉంటుందని పరిశోధనల్లో తేలింది. ఈక్రమంలో రోజుకు రెండుగ్లాసుల చెరకు రసం తీసుకున్నా.. 400 %-% 450 మి.లీ తాగినట్లే! ఈ లెక్కన శరీరంలోకి 45 %-% 50 గ్రా. చక్కెర చేరుతుంది. ఇది దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) కూడా ఇదే విషయం వెల్లడించింది. చెరకు రసం ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలుచేస్తుంది. అయితే, పరిమితి దాటితే.. అనారోగ్యం కలుగుతుంది. చెరకు రసంలో కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్, ఐరన్, పొటాషియం, భాస్వరం, కాల్షియం, మెగ్నీషియం, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి.. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలతోపాటు మలబద్ధకాన్నీ నివారిస్తాయి. దంతాలు, ఎముకలకు బలాన్ని ఇస్తాయి. చెరకు రసం.. అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గించి, గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది.

## ఆహారం విషతుల్యం

మనం తినే తిండి మన శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. మన బతుకు చక్రం ముందుకు కదిలేలా చేస్తుంది. అందుకే, పెద్దలు అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు మనం తినే ఆహారం పోషకాలకు బదులుగా ఓ ఆందోళన కలిగించే అంశంగా పరిణమించింది. భారతదేశపు ఆహార నమూనాల్లో 50 శాతానికిపైగా పదార్థాల్లో పరిమితికి మించి పురుగుమందుల అవశేషాలు ఉన్నట్టు అధ్యయనాల్లో తేలింది. ఈ నేపథ్యంలో మనం తినే ఆహారం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇటీవలి కాలంలో మనదేశంలో క్యాన్సర్ కేసులు కూడా పెరుగుతూ వస్తున్నాయి. దీంతో ఆరోగ్య నిపుణులు, పర్యావరణవేత్తల్లో ఆందోళన మొదలైంది. వ్యవసాయంలో పరిమితికి మించి పురుగుమందులు, కీటక నాశనులు వాడటం, వాటి హానికరమైన రసాయనాలు ఆహారంపై పేరుకుపోవడానికి కారణమవుతున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా ట్లగ్లైఫోసేట్ అనే పురుగుమందు క్యాన్సర్‌కు దారితీయవచ్చని హెచ్చరించింది.



# జిల్లావ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యా బోధన అమలు

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**- మాసాయిపేటలో కలెక్టర్ విస్తృత పర్యటన**



**వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్05 తెలంగాణ దినపత్రికజిల్లాలో** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం పక్కాగా అమలు చేయడం జరుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో బుధవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం గురించి కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు వివరించారు.తెలుగు చదవడం, ఇంగ్లీషులో చదవటం, మాట్లాడడం, గణితంలో ఆడిషన్స్, సబ్ట్రాక్షన్స్, మల్టిప్లికేషన్, డివిజన్స్ లలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి తప్పొఒప్పులను సరి చేసుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక పాఠశాలలో అమలు సత్ఫలితాల దిశగా ముందుకు పోతుందని, ఈ స్పందనను దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం మరిన్ని పాఠశాలల్లో అమలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు. ఫౌండేషన్ లెర్నింగ్ వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించి, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. అంగన్వాడీ చిన్నారుల స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలన్నారు. అంగన్వాడీ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలని, చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని చెప్పారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ



పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఎత్తు, బరువు వివరాలకు సంబంధించిన చిన్నారుల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన కోరుట్ల ఎస్సై

**తెలంగాణ పత్రిక, జగిత్యాల జిల్లా, మార్చ్05**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ పరిధిలో పేకాట ఆడుతూ పట్టుబడ్డ 8 మందిని పట్టుకుని కేసు నమోదు విషయంలో 5 వేల రూపాయలు లంచంగా తీసుకుంటుండగా ఏసిబి అధికారి డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా కోరుట్ల ఎస్ఐ ఎస్. శంకరయ్యను పట్టుకున్నారు.



## ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



**మల్లాపూర్ మార్చ్ 06 2025 (తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండలంలోని వెంుగిలిపేట గ్రామంలో ఆర్థిక సమస్యలతో మామిడి పురుషోత్తం వయసు దాదాపు 35న%శీ%. ఉన్న యువకుడు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆర్థిక సమస్యలు,మద్యానికి బానిస కావడంతో తన ఇంట్లో దూలానికి ఉరివేసుకొని చనిపోయినట్టుగా స్థానికులు తెలిపారు. ఇతనికి తండ్రి చిన్నయ్య, భార్య పేరు శరణ్య, ఇద్దరు అబ్బాయిలు వివేక్ 15 , ఆదిత్య 13 ఉన్నారు.

## ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారు-వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు తప్పకుండ అవుతుంది

**-ఎమ్మెల్యే రామరావ్ పటేల్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 5:- రాష్ట్రంలో ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారని, ఇక రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారనడానికి నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికలేనన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో రెండు స్థానాలు బిజెపి కైవసం చేసుకోవడం శుభసూచకమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్టంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి కి ఓటు వేసిన పట్టభద్రులకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం ముధోల్ నియోజకవర్గంభారీ మెజార్టీ రావడంతో ప్రజలంతా బీజేపీ వైపే ఉన్నారనడానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం

**- మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి/** ఖమ్మంఖమ్మం నగరంలోని బుధవారంకలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నలభై రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యను పంచే విద్యాలయాల ఏర్పాటును అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం

**-జిల్లా బీజేపీప్రజల నమ్మకలను వమ్ము చేస్తున్న నాయకులు కాబట్టే దిష్టిబొమ్మ దహన కార్యక్రమం జరపాల్సి వచ్చింది-జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 5 :-** జవహర్ నవోదయ విద్యాలయాన్ని అడ్డుకుంటున్న మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి దిష్టిబొమ్మ దాహనం చేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి మాట్లాడుతూ.. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలకు విద్యా పరంగా ప్రయోజనం కలిగేలా జవహర్ నవోదయ విద్యాలయాన్ని జక్రాన్‌పల్లి మండలం కలిగోట్ వద్ద భూకేటాయింపు జరగాలని జిల్లా కలెక్టర్ ని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ షుగర్ ఫ్యాక్టరీకి చెందిన కేవలం 8 ఎకరాల భూమిలో "జవహర్ నవోదయ విద్యాలయ" నిర్మాణం జరపాలని ప్రతిపాదనలు పంపించడం ఎంతవరకు సబబో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. నవోదయ విద్యాలయ స్థాపనకు కనీసం 30 ఎకరాల భూమి అవసరం ఉండగా, కేవలం 8 ఎకరాలు మాత్రమే ఇచ్చి, విద్యాలయ ఆమోదానికి అడ్డుతగిలేలా సుదర్శన్ రెడ్డి వ్యవహరించడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. సుదర్శన్ రెడ్డి ఈ జిల్లాలో శకుని పాత్ర పోషిస్తూ, శనిలా మారి అభివృద్ధికి నిరంతరం అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మీ నియోజకవర్గానికి మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాన్ని బోధన్‌కు తరలించేందుకు సుదర్శన్ రెడ్డి ప్రయత్నిస్తుంటే, మీరు ఎందుకు స్పందించలేదు..? మీ నియోజకవర్గ అభివృద్ధి మీకు అవసరం లేదా..? ప్రజలు విశ్వసించి ఓటు వేసి గెలిపిస్తే, మీ నిర్లక్ష్య వైఖరి ప్రజల నమ్మకానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. జిల్లా అభివృద్ధికి అడ్డుపడుతున్న సుదర్శన్ రెడ్డి మరియు భూపతి రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు, విద్యా సంస్థలు మంజూరు చేస్తోంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అసత్య ప్రచారాలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిని సంకుచిత ఆలోచనలతో అడ్డుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాలం రాజు, పొతన్ కార్ లక్ష్మీనారాయణ, బద్దం కిషన్, పద్మరెడ్డి, నాగారజు, గద్దం రాజు. ఇప్పాకాయల కిషోర్. ఆనంద్ రావు. తారక్ వేణు. మేట్టు విజయ్. సందీప్. ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యా బోధన అమలు

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**- మాసాయిపేటలో కలెక్టర్ విస్తృత పర్యటన**

**వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్05 తెలంగాణ దినపత్రికజిల్లాలో** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం పక్కాగా అమలు చేయడం జరుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలో బుధవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం గురించి కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు వివరించారు.తెలుగు చదవడం, ఇంగ్లీషులో చదవటం, మాట్లాడడం, గణితంలో ఆడిషన్స్, సబ్ట్రాక్షన్స్, మల్టిప్లికేషన్, డివిజన్స్ లలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి తప్పొఒప్పులను సరి చేసుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాథమిక పాఠశాలలో అమలు సత్ఫలితాల దిశగా ముందుకు పోతుందని, ఈ స్పందనను దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం మరిన్ని పాఠశాలల్లో అమలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు. ఫౌండేషన్ లెర్నింగ్ వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించి, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. చిన్నారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. చిన్నారులకు అధిక సంఖ్యలో ఆటవస్తువులు, బొమ్మలు అందుబాటులో ఉంచాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. అంగన్వాడీ చిన్నారుల స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలన్నారు. అంగన్వాడీ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలని, చిన్నారులకు ఆటపాటలతో కూడిన చదువును నేర్పించాలని చెప్పారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులతో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసి పిల్లల ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని సూచించారు. ఎత్తు, బరువు వివరాలకు సంబంధించిన చిన్నారుల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

**మాజీ మున్సిపల్ చైర్మన్. కాపు సీతాలక్ష్మి. మహిళలకు ఇచ్చిన ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి.కొత్తగూడెం ఆర్ సి**




**మార్చి 5( తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( )** కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేస్తానన్న సీఏం రేవంత్ రెడ్డి సర్వే పేర్లతో కాలయాపన చేస్తూ మహిళలను మోసం చేస్తున్నారని కొత్తగూడెం మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతు అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని, కోటిమంది మహిళలను కోటేశ్వరులను చేస్తానన్న సీఏం రేవంత్ రెడ్డి సర్వే పేర్లతో కాలయాపన చేస్తూ మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మహిళలకు రూ. 2,500, 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థికి స్కూటీ ఇస్తానని, కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తానని ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి మోసం చేశారని విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8 వ తేదీ లోపు హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి పోస్ట్ కార్డులు రాసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తోగరు రాజశేఖర్, వేముల ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ హుస్సేన్, రామిళ్ల మధు బాబు, లావుడ్య సత్యనారాయణ, మూడ్ జయరాం, జీ.శ్రీనివాస్, సురేందర్, మద్దెల సుధీర్, షమ్మి, ఖాజా, రాణి, భారతి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోరెం గ్రామంలో వేంకటేశ్వరాలయంలో ప్రతి మంగళవారం భగవద్గీత పారాయణం



బోయినిపల్లి, మార్చి 05,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో ప్రియ ఆత్మ బంధువులారా ,మనలో నిద్రానమై ఉన్న భక్తి భావాన్ని చైతన్యపరిచి మేల్కొలిపేందుకు సజ్జన సాంగత్యంలో భగవద్గీత పరాయణం చేయడానికి మన కోరెం గ్రామం విచ్చేసిన బోయినిపల్లివారు స్వర్గు శ్రీశైలం మరియు వారి సమూహమునకు ధన్యవాదములు తెలిపారు. ఇకనుండి కోరెం లోని మన వేంకటేశ్వరాలయంలో ప్రతి మంగళవారం భగవద్గీత పారాయణం ఉంటుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని భగవత్ కృప పొందగలరని కోరుతూ, గ్రామ ప్రజలను కోరారు.

# నిర్మల్ పోలీస్...!! మీ పోలీస్....!! ఇప్పుడు మరో అడుగు ముందుకేసి 18 కేజీబీవీ పాఠశాలల విద్యార్థుల కోసం "పోలీస్ అక్క"

## - నిర్మల్ పోలీస్ జిల్లా ప్రజల ధన, మాణ, ప్రాణలకి, భరోసాగా నిలిచేందుకు ఉంది

## -జిల్లా ప్రజల సహకారంతోనే ఇలాంటి కార్యక్రమాలు-ఎస్పీ డా. జానకీ షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 5: –** మహిళా దినోత్సవం సందర్భంగా సరికొత్త అడుగులతో ముందుకు సాగుతున్న నిర్మల్ జిల్లా పోలీసులు. మహిళలు, బాలికల భద్రత కోసం "పోలీస్ అక్క" పేరుతో మరో ముందడుగు వేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల. జిల్లాలో ప్రతి నెలలో ఒక్క రోజు ఉమెన్ పిసీ లతో ప్రభుత్వ బాలికల విద్యాసంస్థలు సందర్శన. హాస్టల్స్ లో రాత్రి బస. ఆరోజు అక్కడే భోజనం, విద్యార్థినుల స్థితిగతులు, సైబర్ క్రైమ్,బ్యాడ్ టచ్, గుడ్ టచ్ తో పాటు భద్రతపై సమీక్ష, విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. ఇందులో భాగంగా బుధవారం సాయత్రం 4 గంటలకు జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆ 18 మంది మహిళా అధికారులతో జూమ్ మీటింగ్ లను కండక్ట్ చేసి మహిళ అధికారులకు దిశా నిర్దేశాలు చేసారు. సైబర్ క్రైమ్, ఇతర వ్యవహారాల్లో ముఖ్యంగా విద్యార్థినులే ఎక్కువగా బాధితుల్యాగా ముందుంటున్నారని, పాఠశాలలోని విద్యార్తుల సమస్యలను నివారించగలిగే దిశగా నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం "పోలీస్ అక్క" అనే పేరుతో అడుగులు వేస్తున్నామని, ఒక సరికొత్త ఆలోచన ఒరవడితో,కేవలం అక్కడ ఒక మహిళ ఉంటే మాత్రమే ఆడపిల్లల సమస్య లను దగ్గరుండి అర్థం చేసుకుంటారనే ఉద్దేశం తో రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా జిల్లా లోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను సంధాన కర్తలుగా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ దత్తత తీసుకునే విధంగా చేసామని అంతే కాకుండా ఎస్పీ ఎప్పటికపుడు తన స్వీయ పర్యవేక్షణలో జూమ్ మాధ్యమం ద్వారా సమావేశాలను ఏర్పాటు చేసి మహిళ అధికారులకు శిక్షణ ఇచ్చి అక్కడున్న సమస్యలను ఎలా అధిగమించాలి అనే అధ్యయనం చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని 18 కేజీవీబీ పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ దత్తత తీసుకొని ప్రతీ వారం ఆ పాఠశాలను సందర్శించి, వారికి సైబర్ నేరాల గురించి, స్త్రీ లకు సంబంధించిన లీగల్ ప్రొవిజన్స్ గురించీ మరియు వారికి కల్పించిన హక్కుల గురించి ఒక అక్క లాగా చాలా కూలంకుషంగా వివరించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వారికి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ఎలా అధిగమించాలి అని కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్థారన్నారు.. తద్వారా వారిలో ఎంతో మనోధైర్యాన్ని నింపుతారు, ఇలా చేయడం ద్వారా వారికి సమాజం లో ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందుతుంది ముఖ్యంగా వారి భద్రతకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు అంతే కాకుండా నెలలో విద్యార్థుల తో పాటు కలసి భోజనం చేసి ఒకరాత్రి అక్కడే విద్యార్థులతో పాటే నిద్రించి అక్కడ ఉన్న సమస్యల్ని దగ్గరుండి తెలుసుకుని వారితో కలిసి మెలిసి ఉంటూ వారితో మమేకమై ఎప్పటి కప్పుడు వారి సాధక బాధకాలను తెలుసుకుంటూ వారి భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు ఏ చిన్న సమస్య ఎదురైన ఎస్పీ దృష్టికి తీసుకు రావడం జరుగుతుందని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించె దిశగా అడుగులు వేస్తామని అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ జానకి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఏఎస్పీలు అవినాష్ కుమార్ ఐపీఎస్, రాజేష్ మీనా ఐపీఎస్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.కేజీబీవీ యొక్క డబ్ల్యూ.పి.సి ఇంచార్జ్‌కు సంబంధించి సూచనలు.. 1. మిషన్: కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ) పాఠశాలల్లోని బాలికల భద్రత, భద్రత మరియు శ్రేయస్సును క్రమబద్ధమైన పరస్పర చర్యలు మరియు కేటాయించిన మహిళా కానిస్టేబుళ్ల పర్యవేక్షణ ద్వారా నిర్ధారించడం. 2. సందర్శనల ఫ్రీక్వెన్సీ: లేడీ కానిస్టేబుళ్లు తమకు కేటాయించిన కేజీబివి పాఠశాలకు నెలకు కనీసం ఒకసారైనా సందర్శిస్తారు. 3. సందర్శనల సమయంలో కార్యకలాపాలు: విద్యార్థులతో పరస్పర చర్య బాలికల ఆందోళనలు, మనోవేదనలు మరియు వేధింపులు లేదా భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలను అర్థం చేసుకోవడానికి వారితో ఓపెన్ ఫోరమ్ లేదా ఒకరితో ఒకరు పరస్పర చర్చలు నిర్వహించండి. ప్రత్యేకించి ప్రారంభ సందర్శనల సమయంలో విశ్వాసం మరియు బహిరంగ సంభాషణలు వంటి విశ్వాసాన్ని పెంపొందించే కార్యకలాపాలలో పాల్గొనండి. 4. డ్రైవింగ్ మరియు ఓవర్నైట్ బస: కమ్యూనిటీ యొక్క భావాన్ని పెంపొందించడానికి మరియు జీవన మరియు భోజన పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించడానికి లేడీ కానిస్టేబుల్స్ విద్యార్థులతో డిన్నర్ చేస్తారు. రాత్రిపూట భద్రతా చర్యలు మరియు మొత్తం పర్యావరణాన్ని అంచనా వేయడానికి పాఠశాల ప్రాంగణంలో రాత్రిపూట బస చేయాలి. 5. సంప్రదింపు సమాచార మార్పిడి: పాఠశాల వార్డెన్ మరియు హాస్టల్ ఇన్చార్జ్ యొక్క సంప్రదింపు వివరాలను పొందండి మరియు సాధారణ నవీకరణలు మరియు అత్యవసర పరిస్థితుల కోసం కమ్యూనికేషన్ లైను ఏర్పాటు చేయండి.అమ్మాయి విద్యార్థులకు వారి స్వంత సంప్రదింపు సంబర్లను అందించండి. వారు సంక్షోభ సమయాల్లో నేరుగా చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. 6. డాక్యుమెంటేషన్ మరియు రిపోర్డింగ్: పరస్పర చర్యల ఫోటోలు మరియు వీడియోలను క్యాప్చర్ చేయండి. భోజనం మరియు సందర్శన సమయంలో ఇతర ముఖ్యమైన కార్యకలాపాలు. ఈ విజువల్స్ ని వెంటనే నియమించబడిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేయండి. 7. వృత్తిపరమైన ప్రవర్తన పరస్పర చర్యల సమయంలో మరియు పాఠశాల ప్రాంగణంలో ఉన్నప్పుడు అత్యున్నత






స్థాయి వృత్తి నైపుణ్యాన్ని నిర్వహించండి. తగిన దుస్తులు ధరించండి మరియు పాఠశాల వాతావరణానికి గౌరవప్రదంగా మరియు విద్యార్థుల అవసరాలకు సున్నితంగా వ్యవహరించండి5. ఇష్యూ ఎస్కలేషన్: విద్యార్థులు లేవనెత్తిన ఏదైనా తీవ్రమైన సమస్యలు లేదా ఆందోళనలు లేదా కానిస్టేబుళ్లు గమనించినట్లయితే వెంటనే డాక్యుమెంట్ చేసి సీనియర్ అధికారులకు నివేదించాలి. 9. ఫాలో–అప్ చర్యలు: ప్రతి సందర్శన తర్వాత చేసిన పరిశీలనలు, సేకరించిన సమాచారం మరియు సిఫార్సు చేసిన ఏవైనా తదుపరి చర్యలను వివరించే సంక్షిప్త వివేదికను సిద్ధం చేయండి.గమనిక: ప్రారంభ సందర్శన కోసం ప్రత్యేక సూచనలుస్టేషన్ హౌస్ ఆఫీసర్ విద్యార్థులు మరియు హాస్టల్ ఇన్చార్జ్‌తో ప్రారంభ ఇంటరాక్షన్ నెషన్ పర్యవేక్షించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి సంబంధిత మహిళా కానిస్టేబుల్ తో పాటు ఉంటారు. పాఠశాల అధికారులు మరియు విద్యార్థులతో సత్సంబంధాన్ని ఏర్పరచుకోవడంపై దృష్టి పెట్టండి, భవిష్యత్ సందర్శనలకు ఒక ఉ దాహరణగా ఉండండి అని తెలియజేసారు.

# టీడబ్ల్యూజేఎఫ్ పాలకుల పక్షం కాదు పాత్రికేయుల పక్షమే

## -రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి

## -కుత్బుల్లాపూర్ లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**కుత్బుల్లాపూర్,మార్చి 05(తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్):**రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. బుధవారం మేడ్చల్–మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు ,ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల



సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, డప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, లక్ష్మణ్ ,సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, కావలి మోహన్, శివకుమార్ గౌడ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్సై రమేష్ బాబు



**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 5:** సైబర్ మోసాలు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చిర్ర రమేష్ బాబు ప్రజలకు సూచించారు. మండల కేంద్రం నెల్లికుదురులో బుధవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేస్తూ అపరిచిత ఫోన్ కాల్స్ ను లిఫ్ట్ చేయొద్దని, బహుమతుల పేరుతో వచ్చే లింక్ లను తాకవద్దని చెప్పారు. మీ ఖాతాలలోని డబ్బులను కాజేయాలని చూసినట్లయితే వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు సమాచారంఅందించాలన్నారు.కార్యక్రమంలో పోలీసులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**వరంగల్ జిల్లా మార్చి 05 (తెలంగాణ పత్రిక)**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్కోఫ్సర్స్ మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారి వివరాలు: 1. పిల్ల నాగవెంకట రంగారావు (41),కుషాయిగూడ,హైదరాబాద్, 2. ముద్దంగుల ఆదిత్య (32), లక్ష్మీకాపూల్, హైదరాబాద్, 3. కాట్రగౌడ భాస్కర్ రెడ్డి(34), కురుగోడు, బళ్లారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం. పిట్ల నవీన్ (30), హైదారాబాద్, దూదిమెట్ల శ్రీధర్ (30), ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనిఖీ చేయగా అకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైనకాట్రగౌడ భాస్కర్ రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల



ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా మంగళవారం రోజున నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్కోఫ్సర్స్ మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు ఇగడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లెబుల్స్ను స్వాధీనం చేసుకున్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్

# సుదర్శన్ రెడ్డి పై ఎంపీ అరవింద్ ఆరోపణలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:–5 బోధన్ ఎమ్మెల్యేసుదర్శన్ రెడ్డి పై ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర ఆరోపణలు చేశారు. జక్రాన్పల్లి మండలంలో పెట్టాలనుకున్న నవోదయ పాఠశాలను బోధన్ కు తరలించాలని చూశారని ఆరోపించారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏడు నవోదయ పాఠశాలలు మంజూరు చేసిందన్నారు. అందులో తన నియోజకవర్గం పరిధిలోని నిజామాబాద్, జగిత్యాలకు రెండు పాఠశాలలు వచ్చాయని చెప్పారు. అందరికి అందుబాటులో ఉండే విధంగా ఒకటి జగిత్యాలలో, మరొకటి జక్రాన్పల్లి మండలం కలిగోట్లో ఏర్పాటు చేయాలని తాను భావించినట్లు ఎంపీ తెలిపారు. దీని కోసం అందరు ఎమ్మెల్యేలతో చర్చించానని పేర్కొన్నారు. అధికారులు కూడా కలిగోట్ శివారులో 30 ఎకరాల స్థలం ఉన్నట్లు ప్రతిపాదన పంపారని అర్వింద్ వివరించారు.స్థలం మార్చిన సుదర్శన్ రెడ్డిబోధన్ ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి తాను సూచించిన కలిగోట్ లో కాకుండా బోధన్ లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించారని ఎంపీ ఆరోపించారు. దీని కోసం నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూమి చూపెట్టారన్నారు. అయితే 30 ఎకరాల భూమి అవసరం ఉంటే.. 8.5 ఎకరాలు మాత్రమే ప్రతిపాదనల్లో పంపారని, ఎస్టిమేషన్ వివరాలు



సరిగ్గా లేకపోవడంతో కేంద్రం రిజెక్ట్ చేసిందన్నారు. రూరల్ నియోజకవర్గంలో పెట్టాలనుకున్న నవోదయ పాఠశాలను అడ్డుకుంటే ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఏం చేస్తున్నారని ఎంపీ ప్రశ్నించారు.ఫ్యాక్టరీ తెరిపించరా..నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను పాఠశాల కోసం కేటాయించాలని ప్రతిపాదన పంపారని.. అయితే ఫ్యాక్టరీ ప్రారంభించరా అని ఎంపీ ప్రశ్నించారు. బోధన్లో గతంలో కేంద్రీయ విద్యాలయం ఉందని, మళ్లీ అక్కడే నవోదయ పెట్టాలనడం సరికాదన్నారు. జిల్లా ప్రజలకు మేలు చేయాలని తాను చూసే బోధన్ ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

# పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశనికి హాజరైన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 5 :–** గాంధీ భవన్ లో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్ష సమావేశం బుధవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుదిశగా వెళ్లేందుకు సమిష్టిగా ముందుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసు



కున్నారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క, ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథం, ఎమ్మెల్యే బొజ్జు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జనరల్ బాడీ నీ జయప్రదం చేయండి

**సుజాతనగర్ మండలం మార్చి 5( తెలంగాణ పత్రిక)**సుజాతనగర్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు బుధవారం సుజాతనగర్ మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే పంటలకు గిట్టుబాటు ధరల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు రైతుల తీసుకున్న పంట రుణాలను సంపూర్ణంగా రుణమాఫీ చేయాలని అన్నారు మిర్చి క్వింటాకు 25000 మద్దతు ధర కల్పించాలి అన్నారు దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక మూడు నల్ల చట్టాలు రద్దు కోసం 700 మంది పైగా రైతుల ప్రాణ త్యాగంతో చేసిన పోరాటం వెలకట్టలేనిది అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రైతులతో ఆందోళన తప్పదని హెచ్చరించారు ఈనెల 25 26 27 నిజామాబాద్ పట్టణంలో రాష్ట్ర సంఘం మహాసభల నేపథ్యంలో పాల్వంచలోని జగన్నాథపురం లో జరిగే జనరల్ బాడీ సమావేశాని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా



అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ రైతు సంఘం జిల్లా నాయకులు తాళ్లూరి పాపారావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు కుమారి కృష్ణ మేకల వెంకటేష్ గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు??

# కామారెడ్డి పట్టణంలో వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యుత్ పంపిణీ సామర్థ్య విస్తరణ



**కామారెడ్డి, మార్చ్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**కామారెడ్డి పట్టణంలో వేసవి కాలంలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఈ క్రమంలో అదనంగా 3 ఐ 100 %ఖవాూ% ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు, 1 ట్రాన్స్‌ఫార్మర్‌ను 100 %ఖవాూ% నుండి 160 %ఖవాూ%కి అభివృద్ధి చేయడం పూర్తయ్యింది.ఈ పనులను విజయవంతంగా పూర్తిచేసి బుధవారం నుండి విద్యుత్ సరఫరాకు అనుసంధానం (ఛార్జ్) చేయడం జరిగింది. ఈ అభివృద్ధితో పట్టణంలోని వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు వీలుక లుగుతుంది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి సూపరింటెంట్ ఇంజనీర్ శ్రీ శ్రవణ్ కుమార్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ కళ్యాణ చక్రవర్తి గారు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ కిరణ్ చైతన్య గారు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొని, విజయవంతంగా పనులను పూర్తి చేశారు.ఈ పనులు విజయవంతం కావడానికి కృషి చేసిన అధికారులు, సిబ్బంది, సంబంధిత సంస్థలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వినియోగదారుల సహకారాన్ని కోరుతున్నాం అన్నారు.

# ఆకాశవాణిలో పది పరీక్షల సబ్జెక్టుల విశ్లేషణ

**కొత్తగూడెం ఆర్ సి మార్చి 5 (తెలంగాణ పత్రిక )**కొత్తగూడెం ( ) ఆకాశవాణి, కొత్తగూడెం కేంద్రం 100.1 మెగా హెడ్జ్ పై టెన్త్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం సబ్జెక్ట్ నిపుణులతో సబ్జెక్ట్ వారీగా పేపర్ విశ్లేషణను ప్రసారం చేస్తుందని ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం స్టేషన్ ప్రోగ్రాం హెడ్ శ్రీ బైరి శ్రీనివాసన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రసారం చేస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా, ఎస్ఎస్సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం పరీక్షలలో మెలుకువలు తెలియజేస్తూ విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించడానికి, సబ్జెక్టుల వారీగా పేపర్ విశ్లేషణను ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. పరీక్షల తేదీల్లో ఉదయం 10 గంటల నుండి ఆరోజు సబ్జెక్టులకు సంబంధించి విశ్లేషకులతో పరిచయ కార్యక్రమాన్ని ప్రసారం చేయనున్నట్లు శ్రీ బైరి శ్రీనివాసన్ తెలిపారు. విద్యార్థులు, వారి తల్లి, దండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా సబ్జెక్టు, ప్రసార సమయ వివరాలు వెల్లడించారు. కింద తెలిపిన తేదీల్లో ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి ప్రసారం అవుతాయని, 6వతేదీ తెలుగు, 7వతేదీ హిందీ, 10వ తేదీ ఇంగ్లీష్, 11న గణితం శాస్త్రం, 12నాడు ఫిజికల్ సైన్స్, 13వ తేదీ బయోలాజికల్ సైన్స్, 15న సాంఘిక శాస్త్రం ప్రసారం అవుతుందని తెలిపారు.

# ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశానుసారం

## - నిషేధిత మాదకద్రవ్యాలు కాల్చివేత





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-5 డ్రగ్ డిస్పోజల్ కమిటీ, నిజామాబాద్ తేదీ :12.02.2025 నుండి తేదీ :14.02.2025 డి డి సి ఉత్తర్వుల ప్రకారం. 11 ఎన్ డి పి ఎస్ కేసులలో (08 కేసులలో 31.746 కిలోల ఎండు గంజాయి, 02 కేసులలో 25.2 కిలోల అల్ప్రాజోలం మరియు 01 కేసులో 0.096 కిలోల హాషీష్ ఆయిల్) శ్రీ మెడికేర్, పడకల్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, నిజామాబాద్. సమక్షంలో మిగిలిన గంజాయి అల్ఫోజలం కాల్చి వేయడం జరిగింది కాల్చివేయబడిన ఔషధాల మొత్తం విలువ రూ. 2,60,41,650/- విలువ రెండు కోట్ల అరవై లక్షల నలభై ఒక్క వేల యాభై ఆరు రూపాయలు ఉంటుందని ఆర్మూర్ ఎక్సైజ్ సీఐ కె. స్టీవెన్సన్ తెలిపారు

# సినిమా షూటింగులకు జగిత్యాల కేంద్రం కావడం అభినందనీయం

## - జగిత్యాల డిఎస్పి రఘుచందర్

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూర్ లచ్చక్కపేటకు చెందిన ధన్ రాజ్ లెక్కల దరకత్వంలో గరుడవేగ అంజి ఫోటోగ్రఫీలో అమరావతి మూవీ మేకర్స్ అధినేత అశోక్ నిర్మాణ సారధ్యంలో నిర్మిస్తున్న "హే చికితా" సినిమా సన్నివేశాలను బుధవారం డీఎస్పీ రఘుచందర్, టౌన్ సీఐ వేణుగోపాల్ లు తిలకించారు.జగిత్యాలలోని విరుపాక్షి గార్డెన్ లో పోలీస్ స్టేషన్ కు సంబంధించిన సన్నివేశాలను తెరకేక్కించారు.యూనిట్లో సినీ నటులు ఈటీవీ ప్రభాకర్ సీఐగా నటిస్తుండగా హీరో అభిరామ్, అతని స్నేహితులతో కలిసి పాల్గొన్న లొకేషన్ దర్శకులు ధన్ రాజ్, గరుడవేగా అంజి స్వీయ పర్యవేక్షణలో షూటింగ్ జరుగుతున్న తీరును తిలకించి చిత్ర యూన్నిని వారు అభినందించారు.గత కొన్ని రోజులుగా నాగునుర్, లచ్చక్కపేట, ఆలూరు తదితర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరుగగా సినిమా హీరోయిన్ దివిజా ప్రభాకర్, మిగితా తారాగనం పాల్గొన్నారని ధన్ రాజ్ తెలిపారు.సినిమా లొకేషన్ లో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, సార ఆయన్స్ రెడ్డిలు పాల్గొని ధన్ రాజ్, గరుడ వేగా అంజి, నటులు అభిరామ్, ప్రభాకర్, చిత్ర యూనిటుకు అభినందనలు తెలిపారు.

# ముత్యాలమ్మకు బోనమెత్తిన సీతారామపురం..

## చిన్ననాగారం దేవస్థానానికి తరలివచ్చిన భక్తజనం

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి/నెల్లికుదురు మార్చి 5: ఇనుగుర్తి మండలం చిన్ననాగారం మహిమాన్విత ముత్యాలమ్మ తల్లికి నెల్లికుదురు మండలం సీతారాంపురం గ్రామస్తులు బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాల జాతర నిర్వహించారు.ఏటా శివరాత్రి ముందు చిన్ననాగారం గ్రామస్తులు నిర్వహించిన బోనాల జాతర అనంతరం సీతారామపురం గ్రామస్తులు అమ్మవారికి బోనాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. డీజే డప్పు చప్పుళ్ల హోరు కల్లు కావళ్ళు, శివశక్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలను ఎత్తుకొని దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు చేసి లోకపావనికి బోనాలు సమర్పించుకున్నారు



.గ్రామాన్ని పాడి పంటలు ఆరోగ్యంతో చల్లగా ఉంచాలని వేడుకున్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన

## - టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్





**నర్సంపేట మార్చి 05 (తెలంగాణ పత్రిక)**నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్దగల ఫ్రెండ్స్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా వచ్చిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పెండం రామానంద్ మాట్లాడుతూ చలివేంద్రం అనేది ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇంతగానో ఉపయోగపడుతుందని .కొత్త కొండలలో మంచినీటిని నింపడం వలన ఈ నీరు చల్లగా ఉంటుంది. వివిధ పనులపై పట్టణానికి వచ్చే ఇతర గ్రామస్తులకు ముఖ్యంగా పేదవారికి చలివేంద్రాలు వేసవిలో దాహం తీర్చేందుకు ఎంతో ఉపయోగపడతాయని నీటిని దానం చేయడం వల్ల పుణ్యఫలం వస్తుందని. ఫ్రెండ్స్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినందుకు ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి, ఓర్సు వెంకన్న, బిట్ల మనోహర్, ఫ్రెండ్స్ ట్రావెల్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కోసం సెంటర్లను పరిశీలించిన కలెక్టర్

**సిద్దిపేట, మార్చి 05 (తెలంగాణ పత్రిక):** మే నెలలో జరిగే నీట్ పరీక్షను సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు అనువైన పరీక్ష కేంద్రాల కోసం బుధవారం ప్రభుత్వ బాలికల హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మల్టీపర్పస్) మరియు ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పరిశీలించారు. జాతీయస్థాయిలో నిర్వహించే ఈ నీట్ పరీక్ష కోసం నేషనల్ టెస్టింగ్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం పరీక్ష కేంద్రాలలో గల గదుల సంఖ్య, పార్కింగ్ సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్ లను పరిశీలించారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు తదితర కాలేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిలోంచి అన్ని సౌకర్యాలతో కూడిన మూడు సెంటర్లను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, ఈడిఎం ఆనంద్ తదితరులు ఉన్నారు.



# నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్స్ (ఎన్ క్యూ ఏ ఎస్) లో విజయం సాధించిన



**కొడిమ్యాల మార్చి 05.తెలంగాణ పత్రిక.** .కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్.జనవరి 24 2025 రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ స్టాండర్డ్స్ జాతీయ స్థాయి మహారాష్ట్ర మరియు తమిళనాడు బృందం వారు సందర్శించి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జాతీయ స్థాయి విలువలకు లోబడి అన్ని రకాల అర్హతలు ఉన్నాయని రిజిస్టర్స్ రికార్డులను పరిశీలించి సిబ్బంది అందరిని వారి అర్హతకు తగ్గట్టుగా ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానం తీసుకుని పూడూరు ఆరోగ్య కేంద్రాన్ని (ఎన్ క్యూ ఏ ఎస్) లో సెలెక్ట్ చేశారు.ఈ సమాచారాన్ని జాతీయ స్థాయి నుండి జగిత్యాల జిల్లా డిఎంహెచ్ఓ డా .ప్రమోద్ కుమార్ కి సమాచారం అందించారు.ఇట్టి సమాచారాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకి అందించారు.పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో ఎన్క్వాస్లో పనిచేసిన సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేశారు.అందరూ కలిసికట్టుగా పనిచేసే విజయం సాధించారని కొనియాడారు.ఇట్టి ఎంపికలో భాగస్వాములైన వారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్, ఎం సి ఎచ్. ప్రోగ్రామ్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ నరేష్, డా.సతీష్,డిపిఓ రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఈ రాజశేఖర్,ఎన్ క్యూ ఏ ఎస్. జిల్లా మేనేజర్ నాగరాజు, ఏ ఎం ఓ సత్యనారాయణ,హెచ్ ఈ ఓ అవారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సత్యప్రసాద్,సూపర్వైజర్లు శ్రీనివాస్, మురళి, అలివేలు, ఎం ఎల్ ఎచ్ పి. లు, హెల్త్ అసిస్టెంట్స్,ఏ ఎన్ ఎం.లు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# విద్యార్థుల పరీక్షలకు వాహనం ఏర్పాటు

## - ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

చేర్యాల, మార్చి 05 (తెలంగాణ పత్రిక ): ఇంటర్ పరీక్షలు ప్రారంభం సందర్భంగా గురువన్నపేట మరియు పోసానిపల్లి విద్యార్థులకు చేర్యాల, ముస్త్యాల మోడల్ స్కూల్ సెంటర్లకు వెళ్లి ఎగ్జామ్స్ రాసేందుకు బస్సు సౌకర్యం లేదని విద్యా ప్రదాత జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలు పూర్తి అయ్యేవరకు పరీక్ష సెంటర్ల వరకు తీసుకువెళ్లి తీసుకురావడానికి సొంత ఖర్చులతో వాహనాన్ని ఏర్పాటు చేసినారు. ఉచిత ప్రయాణాన్ని కల్పించడం వల్ల రెండు గ్రామాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.









# రికార్డులు ట్యాంపరింగ్ చేసినందుకు ఇద్దరు గిర్దవార్ లు సస్పెండ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 05(తెలంగాణ పత్రిక ):** మోతే తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను ట్యాంపరింగ్ చేసినందుకు గాను ఇద్దరు గిర్దవార్ లను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మోతే మండల గిర్దవార్ గా విధులు నిర్వహిస్తున్న జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీలు పాత పహాణి రికార్డులలో పేర్లు లేకపోయినా పేర్లు ఉన్నట్లు సృష్టించి ధరణి లో మిస్సింగ్ సర్వే నెంబర్లు కింద 11 దరఖాస్తులు చేపించి భూమి ఉన్నట్టు తప్పుడు ధ్రువీకరణ చేసి పంపించటం జరిగిందని అన్నారు. నిన్న రాత్రి ఇట్టి విషయమై కలేక్టర్ మోతే తహసీల్దార్ కార్యాలయానికి వేళ్ళి రికార్డులు పరిశీలించి ట్యాంపరింగ్ చేయటం జరిగిందని నిర్ధారించడమైనది. పలు రికార్డులను ట్యాంపరింగ్ చేసి ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టించిన మోతే మండల గిర్ధవార్లు జే నిర్మలదేవి, అదనపు గిర్ధవార్ షేక్ మన్సుర్ అలీ లను సస్పెండ్ చేస్తున్నట్లు అలాగే తదుపరి విచారణలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై




చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## - పరీక్ష కేంద్రాలలో వద్ద విద్యార్థుల సందడి













నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 5:- జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ ప్రభుత్వ బాల, బాలికల జూనియర్ కళాశాలలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరీక్షల తొలిరోజు అయిన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాపరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురాం, తదితరులు ఉన్నారు.